




# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com








సంపుటి : 21 | సంచిక : 366 వెల : 4 శుక్రవారం 13 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12




## సీఎం రేవంత్ రెడ్డి
# ఢిల్లీ పర్యటన

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
- రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం

/న్యూఢిల్లీ,డిసెంబర్ 12: సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు.ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్?ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై అధిష్ఠానంతో చర్చించే ఛాన్స్ ఉంది. రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ ఎంపీలతో రాత్రి రేవంత్ రెడ్డి భేటీ కానున్నారు. రాష్ట్రానికి సంబంధించి పార్లమెంట్‌లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సీఎం దిశానిర్దేశం చేసే అవకాశం ఉంది.

వివరాలు 2లో

# వన్ నేషన్ వన్ ఎలక్షన్





- జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12: జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవి పూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లు పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో

వివరాలు 2లో

# ఛతీస్‌ఘడ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి



మిగతా 2లో.

## రైతుకు బేడీలు వేయడం
# అమానవీయం



- రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనం
- లగచర్ల రైతులకు అండగా ఉంటాం
- గవర్నర్ కూడా అంశంపై విచారణకు ఆదేశించాలి

హైదరాబాద్,డిసెంబర్ 12 : గుండెపోటుకు గురయిన లగచర్ల గిరిజన రైతు హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. జైలులో ఉన్న రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు నిన్న గుండెల్లో నొప్పి వస్తే.. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కుటుంబ సభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. ఆస్పత్రికి తరలించకుండా.. చికిత్స అందించకుండా అమానవీయంగా వ్యవహరించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంగారెడ్డి జైలులో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్ గుండెపోటుకు గురవగా అతడిని బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఈ అంశాన్ని ఖండిస్తూ హైదరాబాద్‌లోని నంది నగర్‌లో ఉన్న తన నివాసంలో కేటీఆర్ విలేకరుల సమావేశం నిర్వహించారు. రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

## మంత్రివర్గ విస్తరణపై
# హైమాండ్‌దే నిర్ణయం

- మల్లు భట్టి విక్రమార్క



మిగతా 2లో.

## కోర్టులో మతపరమైన
# పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు



మిగతా 2లో.



## పొరపాట్లకు
# తావులేకుండా సర్వే

- ఈనెల 31లోగా దరఖాస్తుల పరిశీలన పూర్తి
- ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నాం
- సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం
- కలెక్టర్‌లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్
- మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రభుత్వం వేగంగా అడుగులు
- దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధింపు

హైదరాబాద్,డిసెంబర్ 12 : ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. కలెక్టర్‌ల వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తుల పరిశీలనకు డెడ్‌లైన్ విధించిన మంత్రి.. పొరపాట్లకు తావులేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని

వివరాలు 2లో

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక





మిగతా 2లో.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

- 12 మంది మావోయిస్టులు మృతి



**బస్తర్, డిసెంబర్ 12:** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయ ణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలిం పు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

## జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
- తెలంగాణ పోలీసులు మరో దారుణం
- ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్‌ఎస్ పార్టీ
- ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
- ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక

**హైదరాబాద్,డిసెంబర్ 12:** తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్‌ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్‌ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది.

## వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు నిరసన సెగ

**/హైదరాబాద్,డిసెంబర్ 12:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు మరోసారి నిరసన సెగ తగిలింది. తాండూర్ లోని గిరిజన బాలికల వసతి గృహంలో బాలికలకు వైద్య చికిత్స పరిశీలనకు జిల్లా కలెక్టర్ వచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతరేకంగా బీఆర్‌ఎస్ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. అనారోగ్యానికి గురైన బాలికలకు ఆసుపత్రిలో చికిత్స అందించాలని బీఆర్‌ఎస్ నేతలు కోరారు. మూడు రోజుల క్రితం వసతిగృహంలో 16 మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు.

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

(మొదటి పేజీ తరువాయి)

సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోద ముద్రవేయాలి. అంటే 543 స్థానాలున్న లోక్‌సభలో కనీసం 67 శాతం అంటే.. 362 ఎంపీలు ఈ బిల్లుకు అనుకూలంగా ఓటువేయాలి. దీంతోపాటు రాజ్యసభలో 245 సీట్లలో 67 శాతం అంటే 164 మంది సభ్యులు ఈ బిల్లును సమర్థించాలి. దీనికి తోడు కనీసం 14 రాష్ట్రాల అసెంబ్లీలు బిల్లును ఆమోదించాల్సిన అవసరం ఉన్నది. జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే లాజిస్టిక్స్ సమస్య అడ్డంకిగా మారుతున్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. ఈవీఎం యంత్రాలతో పాటు వందశాతం వీవీప్యాట్స్ అందుబాటులో ఉంచడం అనేది పెద్ద సమస్యని అంటున్నారు. ఎన్నికల సామగ్రిని భద్రపరుచడానికి తగినన్ని గోడౌన్ల కూడా సమస్యగా మారింది. 15 ఏండ్లకోసారి ఈవీఎంలను మార్చాల్సి ఉంది. ఈవీఎంలలో 40% వరకు డెడ్‌లైన్ దాటినవేనని నిపుణులు చెబుతున్నారు. 2009 లోక్‌సభ ఎన్నికలకు వెయ్యి 115 కోట్లు, 2014లో 3వేల 870 కోట్లు ఖర్చు అయితే.. 2019లో ఈ ఖర్చు పది వేల కోట్ల రూపాయలకు పెరిగినట్లు అంచనా. ఇక శాసనసభ ఎన్నికల నిర్వహణను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఒక్కొక్క రాష్ట్రానికి రూ. 250 కోట్లు ఖర్చవుతుందనుకుంటే, మొత్తం 28 రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్‌సభ ఎన్నికలకు, స్థానిక సంస్థల ఎన్నికలకు కలిపి అయ్యే ఖర్చు పెద్దమొత్తంలో ఉండబోతోంది. జమిలి వల్ల లాభాలు చూస్తే.. తరచూ వచ్చే ఎన్నికల కోడ్ వంటి అడ్డంకులు తప్పడం వల్ల అభివృద్ధి కార్యక్రమాలపై ప్రభుత్వాలు దృష్టిసారించవచ్చు. ఎన్నికల వ్యయం, సిబ్బంది వినియోగం, నిర్వహణ భారం తగ్గుతుంది. ఓటింగ్ శాతం పెరుగుతుంది. ఒకేసారి ఎన్నికల నిర్వహణతో ఓటు వేయడానికి ప్రజలు తరుచూ వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉత్పాదకత పెరుగుతుంది. నష్టాలు కూడా ఉన్నాయి. భారత్ వంటి అత్యధిక జనాభా కలిగిన దేశంలో ఒకేసారి ఎన్నికలు కష్టం. పారదర్శకతపై అనుమానాలు కలుగొచ్చు. జమిలిపై రాజ్యాంగంలో ప్రస్తావన లేదు కాబట్టి, ఇప్పటికైతే ఇది రాజ్యాంగ విరుద్ధం. గడువులోపే ప్రభుత్వాలు పడిపోతే జమిలి లక్ష్యమే దెబ్బతింటుంది. అవిశ్వాసం ఎదుర్కొనే ప్రభుత్వాల విషయంలోనూ ఇది జరుగొచ్చు. జమిలితో జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు. జాతీయ అంశాల ఆధారంగా అసెంబ్లీకి కూడా ప్రజలు ఓటేస్తే, ప్రాంతీయ పార్టీలు ఎన్నికల్లో దెబ్బతినే ప్రమాదం ఉంది. జమిలి నిర్వహణకు భారీగా సిబ్బంది, ఈవీఎంలు, వీవీప్యాట్లు అవసరం.

# రైతుకు బేడీలు వేయడం అమానవీయం

(మొదటి పేజీ తరువాయి)

అవమానించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా లగచర్ల రైతులకు తాము అండగా ఉంటామని ప్రకటించారు. 'హీర్యా నాయక్‌తోపాటు లగచర్ల రైతులు రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం బాగాలేదని.. మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డికి అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయి' అని కేటీఆర్ వివరించారు. రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా.. అమానవీయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆసుపత్రికి తీసుకువచ్చింది. స్ట్రెచర్‌పై.. అంబులెన్స్‌లో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు' అని మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. 'ఇలా చేయడం రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. కొత్త క్రిమినల్ చట్టం బీఎన్‌ఎస్‌ఎస్ ప్రకారం కూడా.. పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే' అని మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. 'హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలి. గవర్నర్ కూడా ఈ అంశంపై విచారణకు ఆదేశించాలి' అని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. 'రైతులను వేధిస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రం జైపూర్‌లో విందులు.. వినోదాలలో జల్సాలు చేసుకుంటూ చిందులు వేస్తున్నారు. కానీ తెలంగాణ గిరిజన రైతులు మాత్రం జైళ్లలో ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీకి హృదయం ఉంటే గిరిజనుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే కేసులు రద్దు చేయాలని రేవంత్ రెడ్డికి ఆదేశాలు ఇవ్వాలని కోరారు. 'మేము చెప్పిందే నడవాలని అహంకారంతో రేవంత్ రెడ్డి ఆయన సోదరులు గిరిజన రైతన్నల ప్రాణాలు తీస్తున్నారు' అని ఆరోపించారు. 'నా మాట వినలేదు అనే ఏకైక కారణంతోనే లగచర్ల రైతులపై రేవంత్ రెడ్డి దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారు' ని తెలిపారు. బేషజాలకు పోకుండా గిరిజన రైతులపై అక్రమ కేసులను వెనక్కి తీసుకొని జైలు నుంచి విడిపించాలని మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. 'రేవంత్ రెడ్డి మాత్రం కక్షపూరితంగా రైతులపై కేసులు పెట్టించారు. ఆయన అహంకారం దెబ్బతిన్నదని, ప్రతిష్టకు తీసుకొని అదే రోజు 17 మంది రైతన్నలను అరెస్ట్ చేయించారు' అని గుర్తుచేశారు. అదుపులోకి తీసుకున్న రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ టార్చర్ చేశారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు.

# మంత్రివర్గ విస్తరణపై హైమాండ్‌దే నిర్ణయం: మల్లు భట్టి విక్రమార్క

**ఢిల్లీ,డిసెంబర్ 12 :** మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క గురువారం ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు. తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు. తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని



తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# కోర్టులో మతపరమైన పిటిషన్ల నిరాకరణ

- మతపరమైన స్థలాలపై వ్యాజ్యాలను స్వీకరించకూడదు
- పెండింగ్ కేసులపైనా తీర్పులు ఇవ్వొద్దు!
- దిగువ న్యాయస్థానాలకు సుప్రీం కోర్టు ఆదేశాలు

**/ఢిల్లీ,డిసెంబర్ 12 :** దేశ వ్యాప్తంగా పలుచోట్ల వివిధ ప్రార్థనా స్థలాల్లో నిర్వహిస్తున్న సర్వేలు ఉద్రిక్త పరిస్థితులకు దారి తీస్తున్న తరుణంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం కొనసాగుతున్న సర్వేలను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఏ కోర్టులోనూ ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించిన పిటిషన్లు తీసుకోరాదని, అలాగే ఎలాంటి ఆదేశాలు జారీ చేయరాదని స్పష్టం చేసింది. ప్రార్థనా స్థలాల చట్టం-1991కి సంబంధించి అనుకూలంగా, ప్రతికూలంగా దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టానికి సంబంధించి బీజేపీ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు గురువారం విచారణ చేపట్టింది. ఆయనతోపాటు వివిధ పార్టీల నాయకులు జితేంద్ర అహ్వాద్, శరద్‌పవార్, మనోజ్ కుమార్ ఝా తదితరులు కూడా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని సుప్రీం కోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. కేంద్రం ప్రతిస్పందన తర్వాత ఇతర పార్టీలు రీజాయిండర్ దాఖలు చేయటానికి మరో 4 వారాల గడువు ఇచ్చింది. ఆ తర్వాతే ఈ విషయంపై విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతేకాకుండా ఈ అంశానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసుల్లోనూ ఎలాంటి తీర్పులు, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వరాదని అన్ని జిల్లా కోర్టులు, హైకోర్టులను దేశ అత్యున్నత న్యాయ స్థానం ఆదేశించింది. ఈ సందర్భంగా జ్ఞానవాపి, మధుర షాహీ ఈద్గా, సంభల్ మసీదు అంశాలను ప్రస్తావించింది. కేంద్రం తన స్పందనను తెలియజేసే వరకు ఈ అంశంపై నిర్ణయం తీసుకోలేమని సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. 1991 ప్రార్థనా స్థలాల చట్టం ఏదైనా ప్రార్థనా స్థలాన్ని మార్చటాన్ని నిషేధిస్తుంది. అయితే 1947 ఆగస్టు 15న ఉన్న ఏ ప్రార్థనా స్థలం ఏదైనా అలాగే కొనసాగేందుకు అనుమతిస్తుంది. ఈ నేపథ్యంలో ప్రార్థనా స్థలాల చట్టం 1991ని పరిశీలిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. అయితే విచారణ చేయకుండా ఆదేశాలు జారీ చేయరాదంటూ ఇచ్చిన సుప్రీంకోర్టు ఉత్తర్వులను హిందువుల తరఫున న్యాయవాదులు వ్యతిరేకించారు.



# పొరపాట్లకు తావులేకుండా సర్వే

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన, సామాజిక సర్వే తదితర అంశాలపై సచివాలయంలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు మంత్రి. ఈకార్యక్రమంలో సీఎం సలహాదారు, సీఎస్ పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈనెల 31 లోగా పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు. పరిశీలన చేసిన సర్వే వివరాలను మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి 500 మందికి ఒక సర్వేయర్‌ను నియమించుకోవాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను కూడా భాగస్వామ్యం చేయాలన్నారు. ఎక్కడైనా ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు కాక పోతే వెంటనే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ముందు రోజు రాత్రే ప్రజలకు సమచారం ఇవ్వాలని.. స్థానిక పరిస్థితులను బట్టి కలెక్టర్లు ప్రణాళికలు రూపొందించుకోవాలని ఆదేశించారు. దరఖాస్తూల విషయంలో పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా పకడ్బందీగా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే వివరాలపై ప్రతి రోజు కలెక్టర్‌లు సమీక్షించాలన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఫిర్యాదులు, సలహాలకోసం టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు మంత్రి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఓ నిరంతర ప్రక్రియని.. ఈఏడాది 4.5 లక్షల ఇండ్లను నిర్మించబోతున్నట్లు కలెక్టర్లకు మంత్రి పొంగులేని సూచించారు.

# కోర్టుకు హాజరు కాలేకపోతున్నా మరో తేదీ ఇవ్వండి

- నాగార్జున 'పరువు నష్టం కేసు'లో కోర్టుకు తెలిపిన కొండా సురేఖ



**హైదరాబాద్,డిసెంబర్ 12:** సినీ నటుడు నాగార్జున వేసిన పరువు నష్టం కేసులో తాను కోర్టుకు హాజరుకాలేకపోతున్నానని, మరో తేదీ ఇవ్వాలని తెలంగాణ మంత్రి కొండా సురేఖ కోర్టును కోరారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను వాయిదా వేసింది. తనపై చేసిన వ్యాఖ్యలకు గాను నాగార్జున మంత్రి కొండా సురేఖపై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో మంత్రికి ఇదివరకే కోర్టు సమన్లు జారీ చేసింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. అయితే మంత్రిగా వివిధ కార్యక్రమాల కారణంగా సురేఖ విచారణకు హాజరు కాలేకపోతున్నారని ఆమె తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. మరో తేదీ ఇస్తే హాజరవుతారని కోర్టుకు తెలిపారు. దీంతో నాంపల్లి కోర్టు విచారణను ఈ నెల 19వ తేదీకి వాయిదా వేసింది.

# దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

## ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు..



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -12, న్యూస్ 9 :** మంథని పట్టణంలోని, అయ్యప్ప దేవాలయం, శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దత్తాత్రేయ నవరాత్రోత్సవాల భాగంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ .తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఐ స్ట,ఐశ్వర్యాలతో, ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, హనుమంతరావు, వి కె రవి, శశి భూషణ్ కాచే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో మూడో బహుమతి సాధించిన సాయి సాన్విత ను సన్మానించిన సనాతన ధర్మ ప్రచారకులు

## - శ్రీనివాస్ గుప్తా.. - మేడగొని రాజమౌళి గౌడ్





**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -12, న్యూస్ 9 :**
మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల, శ్రీ భగవద్గీత కంఠస్థ పోటీలలో రాష్ట్రస్థాయిలో మూడో బహుమతి సాధించిన ఐదవ తరగతి విద్యార్థిని కందునూరి సాయి సాన్విత ను, తండ్రి సంతోష్ ను సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గీత జయంతి పురస్కరించుకొని మంతినిలో ఇంటింట భగవద్గీత 555వ రోజు పూర్తి చేసుకున్న సందర్భంలో ఘనంగా సన్మానించడం జరిగినది సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రముఖు కనుకుంట్ల స్వామి,సలహాదారు రామడుగు మారుతి రావు, సనాతన ధర్మ గీత ప్రచారకులు మేడగొని రాజమౌళి గౌడ్, తూర్పాటి రాము,గీతా కమిటీ ఉపాధ్యక్షురాలు గాదె లావణ్య టీచర్, కాకతీయ హై స్కూల్ హెచ్ఎం ప్రదీప్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజేతను అభినందించడం జరిగినది ఈ సందర్భంలో కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ... సనాతన ధర్మ గీతా ప్రచార సమితి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. తెలుగు బోదించే ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.సనాతన ధర్మ గీతా ప్రచార సమితి తమ కార్యకలాపాలలో సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్‌లికోయ శ్రీ హర్ష

## అదనపు కలెక్టర్లు: జే అరుణ డి వేణు...





**పెద్దపల్లి, డిసెంబర్-12 ( న్యూస్ 9):** డిసెంబర్ 31 లోపు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్లు జే .అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,.... ప్రజాపాలన కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల క్షేత్రస్థాయి స్థితిగతులపై ఇందిరమ్మ ఇండ్ల యాప్ వినియోగిస్తూ సర్వే ప్రక్రియ డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.
ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, తహసిల్దార్ లు, మండల ప్రత్యేక అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించుకుని సర్వే చేపట్టాలని, ప్రతి గ్రామానికి/ మున్సిపల్ వార్డుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి, ఆయన ద్వారా ఇందిరమ్మ యాప్ లో లాగిన్ అయ్యి వివరాలను పక్కగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వే పై ప్రజలకు అవగాహన కల్పించాలని, సర్వే జరిగే సమయంలో ప్రజలు అందుబాటులో ఉండే విధంగా షెడ్యూల్ గురించి ముందుగానే సమాచారం అందించాలని అన్నారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సర్వే పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే దంపతులు



**మంథని, చేరాల రవీందర్ డిసెంబర్-12 ( న్యూస్ 9):**
హన్మకొండ ఎస్. కే. క్రౌన్ కన్వెన్షన్ లో గొల్లపల్లి ఉమారాణి –వెంకటేశ్వరరావు దంపతుల పుత్రుడు షిరిడీ రావు – దీప్తిల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ – శైలజ దంపతులు

# యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

## – ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ –12( న్యూస్ 9):**
ఏసుక్రీస్తు జన్మ పవిత్రమైనదని ఐఎంఐ ప్రధాన కార్యదర్శి అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో మంథని ఫీల్డ్ పాస్టర్ల సహవాస కూడిక జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దాగినవన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎఫ్ఇసి కోశాధికారి వల్లూరి ప్రభాకర్ ఫీల్డ్ పెద్దలు మార్కు, ఆదాము, పాస్టర్లు మహేష్, శామ్యూల్, రాజేష్, కోటేష్, చందు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మరణాలపై సమీక్ష నిర్వహించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ –12( న్యూస్ 9):**
వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి, డా. అన్నా ప్రసన్న కుమారి అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష కమిటి సమావేశం జరిగినది. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ.... ఇండియాలో 1000 సజీవ జననాలకు 25, తెలంగాణలో 23 కాగా మన జిల్లాలో 7 మంది శిశు మరణాలు జరుగుతున్నాయి అని అన్నారు. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నవంబర్ 2024 వరకు జరిగిన శిశు మరణాలు 35 నమోదు కాగా వాటిలో 6 శిశు మరణాల కేసులను ఎంపిక చేసి వాటి పైన సమీక్ష నిర్వహించడమైనది. వీటిలో నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, బరువుతక్కువగా పుట్టిన పిల్లలు, జ్వరం వచ్చి ఫిట్స్ తో చనిపోయిన పిల్లలు, ఉమ్మ నీరు మింగడం వలన చనిపోయిన పిల్లలు, కొందరు పాలు పట్టిన తరువాత తల్లి సరిగా భుజం పైన వేసుకొని శిశువును చేతితో తట్టకపోవడం వల్లన పొలిమారి పాలు శ్వాస నాళంలోకి పోవడం వలన చనిపోయారు. తల్లికి బి.పి. పెరగడం వలన చనిపోయిన శిశువులు, కావున గర్భిణికి సరియైన పోషణ అందిస్తూ, మానసికంగా ఆనందంగా ఉంచి బి.పి పెరగకుండా చూసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించాలి అని, శిశువులలో ఏమైనా ప్రమాద చిహ్నాలను గుర్తించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్ళె విదంగా ప్రోత్సాహించాలని, భవిష్యత్తులో జిల్లాలో పిల్లల మరణాలు తగ్గాలని వైద్యాధికారులను, ఎ.ఎన్.ఎం.లను, ఆశాలను ఆదేశించారు.
ఈ సమావేశంలో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ ఆఫీసర్ (సిహెచ్ అండ్ ఐ), మాతా శిశు కేంద్రం నుండి డా. శ్రీధర్, డి.సి.హెచ్.ఎస్, డా. టి. రవిందర్, పిడియాట్రిషియన్, డా. స్రవంతి, గైనాకాలజిస్ట్, శ్రీమతి వి. పద్మ, నర్సింగ్ సూపరింటెండెంట్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలైన కోలనూర్, ఎలిగేడ్, రాఘవాపూర్, గద్దలపల్లి, గర్రెపల్లి ల వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న జాబ్ మేళా నిర్వహణ....

## జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్, డిసెంబర్ -12 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్ లోని మెడ్ ప్లస్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 17న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మెడ్ ప్లస్ సంస్థలో 20 ఫార్మసిస్ట్, 30 కష్టం సేల్స్ అసోసియేట్, 50 జూనియర్ అసిస్టెంట్, 15 ఆడిట్ అసిస్టెంట్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, సేల్స్ ఫార్మసిస్ట్ పోస్టులకు డిప్లొమా/ డిగ్రీ ఇన్ ఫార్మసీ, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోసియేట్, ఆడిట్ అసిస్టెంట్లకు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు ఫార్మసిస్టులకు , ఆడిట్ అసిస్టెంట్ (పెళ్ళి కాని వారు) 18 నుంచి 30 లోపు, జూనియర్ అసిస్టెంట్, కస్టమర్ సేల్స్ అసోసియేట్లకు 18 నుంచి 28 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు డిసెంబర్ 17నఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్ కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9392310323, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# నేలల “సంరక్షణ “తో మానవ మనుగడ

నేల మానవునికి ప్రకృతిసిద్ధంగా లభించిన సహజ సంపద. సహజవనరులలో నేల అతి ప్రధానమైనది. సమస్త జీవరాశుల మానవాళి మనుగడ నేలపై ఆధారపడి ఉంది .నేలనుబి భూమాతగా పిలుస్తారు వ్యవసాయ ప్రధాన దేశాలకు నేల తల్లి వంటిది. అందుకే భారతీయులు నేలను “భూమాత”అని పిలుస్తారు.

**నేలబి జాతి సౌభాగ్యం :** పంటలు పండించడానికి అవసరమయ్యే తేమ' పోషకాలు 'సూక్ష్మ జీవులు తమలో ఇముడ్చుకుని మొక్కలకు అవసరమైన మేరకు అందిస్తుంది. నేల ఆహారం కొరకే కాకుండా “జాతి సౌభాగ్యానికి “దేశ ఆర్థికాభివృద్ధికి” దోహదపడుతుంది. నేలల న(మట్టి) పరిరక్షించు కోవాల్సిన బాధ్యత అందరి మీద వుంది.

**భూమి కోతను అరికట్టడం :** ఆధునిక రోజుల్లో నేలల ( మట్టి) (భూమి)కోతను తగ్గించే దిశగా కృషి జరుగుతోంది. నేలల సారవంతాన్ని రక్షించడం వల్ల ఆహారభద్రతకలిపించవచ్చు .నేలలు వివిధ అనుపాతాల్లో ఖనిజ లవణాలు సేంద్రియ పదార్థాలు మరియు గాలిలో నిర్మితమై ఉంటాయి .మొక్క ఎదుగుదలకు ఎంతో ధొహదపడుతాయి.నేలల్లో ఉన్న బంక మన్ను' ఒండ్రు ' ఇసుక.రేణువులతో పాటు సేంద్రియ పదార్థం అలాగే గాలి' నీరు' సూక్ష్మజీవులు 'ఇతరక్రిమి కీటకాలు 'వానపాములు ఇతరత్రా పురుగులు ఉంటాయి. రసాయనికంగా ఉండే లవణాల పరిమాణం ఉదజని సూచిక పోషకాల లబ్యత 'సూక్ష్మజీవుల చర్య ఇవన్నీమొ క్కల పెరుగుదల దిగిబడులు తద్వారా ఉత్పాదక శక్తిపై ప్రభావం చూపిస్తాయి. ఈ లక్షణాలన్నీ భూసారాన్ని తెలిపే సూచికలు .ఇవి భూమిలో ఎంత శాతం ఉన్నాయి? పంటకి ఎంత అవసరం? ఏ విధంగా అందిస్తే మంచి ఫలితాలు ఉంటాయి? మొదలైన విషయాలు భూసార పరీక్షలు ద్వారా తెలుసుకోవాలి.
నేలలు జీవులకుబి ఆవాసాలు నేలలు అనేక కీటకాలకు జీవులకు ఆవాసంగా ఉంటాయి.
ఆహారం ,'దుస్తులు' ఆశ్రయం మరియు 'వైద్యంతో సహా నాలుగు ముఖ్యమైన సజీవ కారకాలకు నేలలే మూలం.కాల క్రమేణ నేలల సంరక్షణ ప్రాముఖ్యత సంతరించుకుంది.

**ప్రపంచ నేలల దినోత్సవం** ,,,”ప్రపంచ సాయిల్ డే”2002 లోప్రారంభమైంది .”అంతర్జాతీయ సాయిల్ సైన్స్ అసోసియేషన్” దీనిని జరుపుకోవడానికి డిసెంబర్ 5 వతేదీ ప్రపంచ నేలల దినోత్సవంగాప్రకటించింది.నాటి నుండి ప్రపంచ వ్యాప్తంగా నేలల సంరక్షణ దినోత్సవాన్ని జరుపుతారు. 2013 డిసెంబర్ లో68 వ సెషన్ లో “ఐక్యరాజ్య సమితి” సాధారణ సభ “డిసెంబర్5 ను మొదటి మట్టి(నేల) దినోత్సవంగా”ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా మట్టి నేలల మీద అవగాహన చైతన్యం కలిగించి ఆరోగ్య వంతమైన పర్యావరణ వ్యవస్థ మరియు మానవసంక్షేమం పెంపొందించే దిశగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**నేలలు ఆర్థిక ప్రగతి** నేలలు సారవంతంగాఉన్నప్పుడేపంటలుపుష్కలంగా పండుతాయి.పంటల తీరును నిర్ణయించడంలో నీలలతీరు' నేలల స్వభావం 'నీటి లభ్యత ప్రధాన పాత్ర వహిస్థాయి. వ్యవసాయం లాభసాటిగా మారుతుంది .అన్నదాతల ఆత్మహత్యలు తగ్గుతాయి.

**రైతే రాజు నినాదం సార్థకం:**
వ్యవసాయ రంగం ప్రగతి సాధిస్తే వ్యవసాయ అనుబంధ రంగాలలో పురోగతి సాధ్యమౌతుంది. “రైతే రాజు” అనే నినాదానికి సార్థకత చేకూరుతుంది. ఆర్థిక్యవస్థ లో మిగతా రంగాలు పురోగమిస్థాయి. ఇది జగమెరిగిన సత్యం. అయితే అవగాహన లోపంతో నేల' నీరు 'కలుషితం అవుతుంది. నేలను' నీటిని సంరక్షించే చర్యల పట్ల ప్రజలు' ప్రభుత్వం అంతగా శ్రద్ధ చూపడం లేదు. నేల స్వభావాన్ని సంరక్షించాలనే ఉద్దేశంతో 2013 నుండి డిసెంబర్ ప్రపంచవ్యాప్తంగా “నేలల(మట్టి) దినోత్సవం” “నిర్వహిస్తారు. ఈ క్రమంలో నేలలు ( మట్టి) రక్షణ 'నీటి సంరక్షణ అందుకు అవసరమైన పద్ధతులపై చర్చలు' సమావేశాలు సదస్సులు 'వర్క్ షాపులను నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలు నిర్వహిస్తాయి.

**నేలల' నీటి సంరక్షణ అభివృద్ధి:** ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచీకరణ 'కార్పొరేటీకరణ 'ప్రైవేటీకరణ” వాణిజ్య పరమైన ఆలోచనలు రాజ్యమేలటం వల్ల అధిక దిగుబడుల పేరుతో “అత్యాశతో” పంటలకు అవసరం ఉన్నా'. లేకున్నా విచక్షణారహితంగా రైతాంగం రసాయనిక ఎరువులను' పురుగు మందులను వాడటం వల్ల నేల కాలుష్యమైంది.


**పంటల కాలుష్యం:** రైతులు పండించే కూరగాయలు పండ్లు' పాలు' కలుషితమై ప్రజలు అనేక ఆరోగ్య సమస్య లు ఎదుర్కొంటున్నారని పలు వైద్య ఆరోగ్య సర్వేల్లో తేలింది.

**ప్రకృతి వైపరీత్యాలు– నేలలు :** ప్రకృతి వైపరీత్యాల వల్లనేలల భౌతిక లక్షణాలలో మార్పు రావడం. భూసారము క్రమంగాతగ్గిపోవడం.పోషకాలు లేని నిస్సారమైన(తాలు) పంటలు పండడం.

# పౌష్టికరమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి

## కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్‌లికోయ శ్రీ హర్ష




**పెద్దపల్లి, డిసెంబర్-12 (న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా : డిసెంబర్ 14న కామన్ డైట్ లాంచ్ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.
గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవి , మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,..... డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం లంచ్ ఉంటుందని, విద్యార్థులకు కామన్ డైట్ ప్లాన్ డిసెంబర్ 14 నుంచి అమలులోకి వస్తుందని అన్నారు. కామన్ డైట్ ప్లాన్ పై విస్తృతంగా ప్రచారం కల్పించాలని, పిల్లల తల్లిదండ్రులను ఆహ్వానించి లాంచ్ కార్యక్రమం చేయాలని కలెక్టర్ సూచించారు. హాస్టల్స్ లో కామన్ డైట్ వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి హాస్టల్ లో ఒకే రకమైన ఆహారం విద్యార్థులకు అందించడం జరుగుతుందని అన్నారు. కిచెన్ %డ% డైనింగ్ ఎరియా నిర్వహణ మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిసెంబర్ 14న ఉదయం 11 గంటలకు విఐపి రెసిడెన్షియల్ పాఠశాలలకు చేరుకుంటారని, 11 నుంచి 12 గంటల వరకు పాఠశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారని, 12 నుంచి 12.30 గంటల వరకు పిల్లలతో ఇంటరాక్షన్, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన బ్యానర్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు.శనివారం నాడు కామన్ డైట్ లాంచ్ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచినట్లు, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లంచ్ సందర్భంగా తేలియజేయాలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టికరమైన రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి కిచెన్ లో ఏ విధంగా భద్రపరచాలి, విద్యార్థులకు రుచికరమైన ఆహారం తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకు నేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే రంగారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తిరుచ్చి రంగనాథర్ ఆలయానికి వజ్రాల కిరీటాన్ని విరాళంగా ఇచ్చిన ముస్లిం కళాకారుడు



**హైదరాబాద్ :**'హిందూ– ముస్లిం భాయీ భాయీ'.. మనదే శంలో సుపరిచితమైన నాను డి. హిందూ– ము స్లిం సఖ్యతను చాటిచెప్పే నినాదం ఇది. దీన్ని నిజం చేస్తూ.. మతసా మరస్యానికి ప్రతీకగా ఓ ముస్లిం కళాకారుడు భక్తిని చాటుకున్నాడు. తమి ళనాడులోని తిరుచ్చిలో గల ప్రఖ్యాత శ్రీరంగం రంగనాథర్ ఆలయానికి 600 వజ్రాలతో ప్రత్యేకంగా తయారు చేసిన కిరీటాన్ని విరాళంగా ఇచ్చారు.ముస్లిం అయిన జహీర్ హుస్సేన్.. భరతనాట్య కళాకారుడు తన ప్రదర్శనల ద్వారా వచ్చిన మొత్తాన్ని కొద్దికొద్దిగా సేవ్ చేసి ఈ కిరీటాన్ని తయారు చేయించారు. బుధవారం ఆలయ ప్రధాన అర్చకుడు సుందర్ భట్టర్‌కు ఈ విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జహీర్ హుస్సేన్ మాటాడుతూ.. తనకు ముస్లిం, హిందూ, క్రిస్టియన్ అనే తేడా లేదని తెలిపారు. ఈ కిరీటాన్ని గోపాల్ దాస్ అనే కళాకారుడు రూపొందించినట్లు చెప్పారు. దీన్ని రూపొందించేందుకు దాదాపు ఎనిమిదేళ్లు పట్టినట్లు వెల్లడించారు. 3,169 క్యారెట్ల బరువున్న ఒకే రూబీ రాయితో ఈ కిరీటాన్ని తయారు చేసినట్లు చెప్పారు. ప్రపంచంలోనే ఈ రకమైన మొదటి కిరీటం ఇది అని తెలిపారు.

## సీటెట్ అడ్మిట్ కార్డులు విడుదల.. శని, ఆదివారల్లో పరీక్ష ఉపాధ్యాయ అర్హత పరీక్ష సీటెట్ అడ్మికార్డులను సీబీఎస్సీ




**హైదరాబాద్ :**ఉపాధ్యాయ అర్హత పరీక్ష సీటెట్ అడ్మికార్డులను సీబీఎస్సీ విడుదల చేసింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సీబీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సీటెట్ పరీక్షను సీబీఎస్సీ ఏడా రెండు సార్లు నిర్వహి స్తున్నది. ఈ ఏడాది డిసెంబర్ సెషన్‌కు సంబ ధించి.. 14, 15 తేదీల్లో పరీక్షలు జరు గనున్నాయి. పరీక్షను రెండు సెషన్లలో నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పేపర్–1, పేపర్–2 పరీక్షలు ఉంటాయి. పేపర్–1 ఒకటి నుంచి 5వ తగతి వరకు బోధించే ఉపాధ్యాయుల కోసం, పేపర్–2 ఆరు నుంచి 8వ తగతి వరకు బోధించే టీచర్ల కోసం పరీక్షను నిర్వహిస్తారు. పరీక్ష వెళ్లేటప్పుడు తప్పనిసరిగా హాల్‌టికెట్‌తోపాటు ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకెళ్లాల్సి ఉంటుంది. అదేవిధంగా పరీక్ష కేంద్రంలో ప్రవేశించేటప్పుడే బయోమెట్రిక్ తీసుకోనున్నారు. ఎవరైనా బయోమెట్రిక్ మర్చిపోయినా వారి పేపర్లను పరిగణనలోకి తీసుకునేది లేదని సీబీఎస్సీ స్పష్టం చేసింది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్.. 12 మంది మావోయిస్టులు మృతి ఛత్తీస్‌గఢ్‌లోని



**బస్తర్:** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక–ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.ములుగులో ఎన్‌కౌంటర్

## మొన్నటి వరకూ తీవ్ర కాలుష్యం.. ఇప్పుడు చలి.. ఢిల్లీలో పడిపోయిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్ :**దేశ రాజధాని ఢిల్లీలో ఉష్ణోగ్రతలు పడిపో యాయి గురువారం ఉదయం ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రలు 4.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోద య్యాయి. ఈ సీజన్‌లో ఇదే అత్యల్పం అని భారత వాతావరణ శాఖ తెలిపింది. గురువారం ఉదయం 8:30 గంటల సమయంలో సఫ్దర్‌జంగ్ వెదర్ స్టేషన్‌లో కనిష్ట ఉష్ణోగ్రతలు 4.5 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ వెల్లడించింది. ఇది సాధారణం కంటే నాలుగు పాయింట్లు తక్కువ అని పేర్కొంది. దాదాపు గడిచిన 14 సంవత్సరాల్లో 5 డిగ్రీల కంటే తక్కువకు ఉష్ణోగ్రతలు పడిపోవడం ఇదే మొదటిసారి అని ఐఎండీ తెలిపింది. 1987 డిసెంబర్ 6వ తేదీన ఢిల్లీలో అత్యల్పంగా 4.1 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించింది. ఇక ఇన్ని రోజులూ తీవ్ర వాయుకాలుష్యంతో ఉక్కిరిబిక్కిరైన ఢిల్లీ వాసులు.. ఇప్పుడు చలి తీవ్రతకు గజగజ వణికిపోతున్నారు. చలి మంటలతో ఉపశమనం పొందుతున్నారు. నిరాశ్రయులు నైట్ షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు.

## పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ బాగా డెవలప్ అయింది: ఏపీ మాజీ మంత్రి అవంతి



**హైదరాబాద్ :**రాష్ట్రం విడిపోతే హైదరాబాద్ నాశనం అవుతుందని ఆంధ్రప్రదేశ్ నాయకులన్నారు, కానీ అది ఉల్టా అయిందని ఏపీ మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్ బాగా అభివృద్ధి చెందిందని వెల్లడించారు. పెట్టుబ డులు రావాలంటే స్థిరమైన ప్రభుత్వం ఉం డా లని చెప్పారు. హైదరాబాద్ అంత డెవలప్ కావడానికి కారణం అక్కడ స్థిరమైన ప్రభుత్వం ఉన్నందుకేనని తెలిపారు. గురువారం ఉదయం వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ అభివృద్ధిపై కామెంట్ చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్,
పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు.ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.

# చైనా మార్కెట్లోకి రియల్‌మీ నియో 7

**హైదరాబాద్ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ నియో 7 ఫోన్‌ను చైనా మార్కెట్లో ఆవిష్కరించింది. మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ం చిప్ సెట్‌తో వస్తున్న రియల్‌మీ నియో 7 ఫోన్ 50–మెగా పిక్సెల్ మెయిన్ సెన్సర్ తో కూడిన డ్యుయల్ రేర్ కెమెరా ఉంటుంది. 80 వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 7,000 ఎంఎహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతోపాటు మూడు రంగుల్లో లభిస్తుంది. త్వరలో గ్లోబల్ మార్కెట్లతోపాటు భారత్ మార్కెట్లోనూ ఆవిష్కరిస్తారని తెలుస్తోంది.రియల్‌మీ నియో 7 ఫోన్ 12 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.24 వేలు (2099 చైనా యువాన్లు), 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.29 వేలు (2499 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.32 వేలు (2799 చైనా యువాన్లు), 16 జీబీ ర్యామ్ విత్ ఒక టిగా బైట్ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.38 వేలు (3299 చైనా యువాన్లు) పలుకుతుంది. 16 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్ దాదాపు రూ.26 వేలకు (2299 చైనా యువాన్లు) లభిస్తుంది. మీటరైట్ బ్లాక్, స్టార్ షిప్,



సబ్ మెర్సిబుల్ కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. రియల్‌మీ నియో 7 ఫోన్ ఆండ్రాయిడ్ 15 బేస్డ్ రియల్‌మీ యూఐ 6.0 వర్షన్ పై పని చేస్తుంది. 6,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, 6.78 అంగుళాల 1.5 కే (1264ఐ2780 పిక్సెల్స్) 8టీ ఎల్టీ పీఓ డిస్ ప్లే కలిగి ఉంటుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 2160 హెర్ట్జ్ హై ఫ్రీక్వెన్సీ డీడబ్ల్యూఎం డిమ్మింగ్ తోపాటు 100 శాతం డీసీఐ–పీ3 కలర్ గమట్, 2600 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9300 ం ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఈ ఫోన్ ర్యామ్ కెపాసిటీ వర్చువల్‌గా 16 జీబీ వరకూ, ఒక టిగా బైట్ స్టోరేజీ వరకూ పెంచుకో వచ్చు .రియల్‌మీ నియో 7ఫోన్ 50–మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్882 కెమెరా విత్ ఓఐఎస్ సపోర్ట్, 8–మెగా పిక్సెల్ సెకండరీ వైడ్ యాంగిల్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16–మెగా పిక్సెల్ కెమెరా ఉంటాయి. 7700 ఎంఎం స్క్వేర్ వీసీ హీట్ డిసిపేషన్ ఏరియాతోపాటు మెరుగైన నెట్‌వర్క్ కనెక్టివిటీ కోసం స్కై కమ్యూనికేషన్ సిస్టమ్ 2.0 ఫీచర్ ఉంటుంది. 5జీ, బైదూ, బ్లూటూత్ 5.4, జీపీఎస్, గెలీలియో, గ్లోనాస్, క్యూజడ్ఎస్ఎస్, నేవిల్ సీ, ఎన్ఎఫ్‌సీ, వై–ఫై802.11 ఏ/బీ/జీ/ఎన్/ఏసీ/బీఈ కనెక్టివిటీ కలిగి ఉంటుంది. యాక్సెలరో మీటర్, కలర్ టెంపరేచర్ మీటర్, డిస్టెన్స్ సెన్సర్, లైట్ సెన్సర్, జియో మ్యాగ్నటిక్ సెన్సర్, గైరోస్కోప్ సెన్సర్, ఇన్ ఫ్రా రెడ్ రిమోట్ కంట్రోల్, అండర్ స్క్రీన్ ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి. డ్యుయల్ స్పీకర్స్ విత్ ఓరియాల్టీ ఆడియో సపోర్ట్ ఉంటుంది. 80వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 7000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది. సింగిల్ చార్జింగ్ సాయంతో 21 గంటల వీడియో ప్లే బ్యాక్ టైం,కాలింగ్ టైం ఉంటుంది.

# చరిత్ర సృష్టించిన మస్క్.. ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా రికార్డు

**హైదరాబాద్ :** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం.. అమెరికన్ టైకూన్, టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ బాగా కలిసొచ్చింది. ట్రంప్ విజయంతో మస్క్ సంపద అమాంతం పెరిగింది. దీంతో ఆయన తాజాగా ఓ సరికొత్త రికార్డు సృష్టించాడు. వ్యక్తిగత సందప పరంగా మస్క్ ఏకంగా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరారు. తద్వారా ప్రపంచంలోనే తొలిసారి ఈ రికార్డు నెలకొల్పిన వ్యక్తిగా నిలిచారు.బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీ నివేదిక ప్రకారం.. స్పేస్‌ఎక్స్ అంతర్గత వాటా విక్రయంతో మస్క్ సంపద దాదాపు 50 బిలియన్ డాలర్లు పెరిగింది. దీంతో ఆయన మొత్తం నికర విలువ 439.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు ఎవరూ కూడా 400 బిలియన్ డాలర్ల క్లబ్‌లోకి చేరిన దాఖలాలు లేవు. ఇప్పుడు ఆ ఘనత సాధించిన ఏకైక వ్యక్తిగా మస్క్ చరిత్ర సృష్టించారు.2022లో మస్క్ సంపద 200 బిలియన్ డాలర్ల కంటే దిగవుకు పడిపోయింది. అయితే, ఇటీవలే జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలతో అంతా మారిపోయింది. ఈ ఎన్నికల్లో ట్రంప్ విజయం మస్క్‌కు బూస్ట్ ఇచ్చిందనే చెప్పాలి. ట్రంప్ విజయం సాధించినప్పటి నుంచి మస్క్ నికర విలువ పెరుగుతూ వస్తోంది. అధ్యక్ష ఎన్నికల ఫలితాల తర్వాత నుంచి ఇప్పటి వరకు టెస్లా షేర్లు ఏకంగా 65 శాతం పెరగడం విశేషం.ఇక మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ స్టార్టప్ ఎక్స్ఏఐ గత మే నుంచి నిధుల సేకరణ ప్రారంభించింది. దీంతో దాని విలువ రెండింతలై 50 బిలియన్ డాలర్లకు చేరింది. నిన్న స్పేస్‌ఎక్స్ దాని పెట్టుబడి దారులు ఒక ఒప్పందం కుదుర్చుకున్నారు. 1.25 బిలియన్ డాలర్ల విలువగల షేర్లను స్పేస్‌ఎక్స్ ఉద్యోగులు, కంపెనీ ఇన్‌సైడర్ నుంచి కొనుగోలు



చేసేందుకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో స్పేస్‌ఎక్స్ 350 బిలియన్ డాలర్ల విలువకు చేరింది. ఫలితంగా ప్రపంచంలోనే అత్యంత విలువైన ప్రైవేట్ స్టార్టప్‌గా స్పేస్‌ఎక్స్ రికార్డు నెలకొల్పింది.

# భారత్ మార్కెట్లోకి టయోటా కమ్రీ.. మైలేజీ ఇలా.. రూ.48 లక్షల నుంచి షురూ..!

**హైదరాబాద్ :**ప్రముఖ కార్ల తయారీ సంస్థ టయోటా కిర్లోస్కర్ తన సెడాన్ మోడల్ కారు కమ్రీ అప్ డేటెడ్ వర్షన్ ను భారత్ మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ధర రూ.48 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. సేఫ్టీతోపాటు అదనపు ఫీచర్లు, న్యూ ఇంటీరియర్ లే ఔట్, ఆల్ న్యూ డిజైన్లు ఉన్నాయి. గత మోడల్ కమ్రీ కారు కంటే మైలేజీ ఎక్కువ కావడంతోపాటు ధర కూడా 1.83 లక్షలు ఎక్కువ. ఆసక్తిగల కస్టమర్లు తమకు సమీప డీలర్ వద్ద గానీ, టయోటా ఆన్ లైన్ లోగా ప్రీ బుకింగ్స్ నమోదు చేసుకోవాలని సూచించింది. తక్షణం కార్ల డెలివరీ ప్రారంభం కానున్నట్లు టయోటా కిర్లోస్కర్ తెలిపింది.న్యూ టయోటా కమ్రీ 9–జనరేషన్ కారు టీఎన్జీఏ–కే ప్లాట్‌ఫామ్‌పై రూపుదిద్దుకున్నది. లెక్సస్, అల్ ఫార్డ్, స్లెన్నా, వెంజా, లెక్సస్ ఈఎస్, లెక్సస్ ఆర్ఎక్స్ తదితర మోడల్ కార్ల స్ఫూర్తితో డిజైన్ చేశారు టయోటా న్యూ కమ్రీ కారు. ఫిఫ్త్ జనరేషన్ హైబ్రీడ్ సిస్టమ్ (టీహెచ్ఎస్ –5)తోపాటు 2.5 లీటర్ల పెట్రోల్ ఇంజిన్



ఉంటుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 230 హెచ్పీ పవర్ వెలువరించడంతోపాటు లీటర్ పెట్రోల్ మీద 25 కి.మీ మైలేజీ ఇస్తుంది. ఈ–సీవీటీ గేర్ బాక్స్‌తోనూ వస్తుందీ కారు. న్యూ టయోటా కమ్రీ 9–జనరేషన్ కారు ఫ్రంట్‌లో న్యూ హెడ్ ల్యాంప్ డిజైన్ ఇంటిగ్రేటెడ్ విత్ బ్లాక్ ఎలిమెంట్, హనీ కాంబ్ ప్యాటర్న్ గ్రిల్లె, మోర్ స్లోప్డ్ రూఫ్ లైన్స్, రీడిజైన్డ్ టెయిల్ ల్యాంప్స్, రేర్ బంపర్ ఉంటాయి. ఇంటీరియర్‌గా 7.0 అంగుళాల డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, ఫ్లోటింగ్ 12.3 అంగుళాల టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్, నైన్ స్పీకర్ జేబీఎల్ ఆడియో సిస్టమ్, వెంటిలేటెడ్ సీట్స్, 360 డిగ్రీ కెమెరా, వైర్ లెస్ ఆపిల్ కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో, హెచ్‌యూడీ డిస్‌ప్లే, త్రీ జోన్ క్లైమేట్ కంట్రోల్, 10–వే పవర్డ్ ఫ్రంట్ సీట్స్ విత్ హీటెడ్ అండ్ వెంటిలేటెడ్ ఫంక్షన్, ఎలక్ట్రిక్ సన్ రూఫ్ తదితర ఫీచర్లు ఉన్నాయి.టయోటా కమ్రీ 9–జనరేషన్ కారులో సేఫ్టీ సెన్స్ 3.0 అడాస్ సూట్, ప్రీ కొల్లిషన్ అసిస్ట్ విత్ పెడెస్ట్రియన్ డిటెక్షన్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీప్ అసిస్ట్, రోడ్ సైన్ రికగ్నిషన్, ఆటోమేటిక్ హై బీమ్, 9–ఎయిర్ బ్యాగ్స్ తోపాటు ఫ్రంట్ అండ్ బ్యాక్ పార్కింగ్ సెన్సర్లు, 360–డిగ్రీ కెమెరా ఉంటాయి. కారు పోటీ పడుతుంది.

# లగచర్ల రైతుకు బేడీలు - అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్..!

**హైదరాబాద్ :**సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న లగచర్ల రైతుకు బేడీలు వేయటం చర్చనీయాంశంగా మారింది. హీర్యా నాయక్ అనే రైతును చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకొచ్చారు. సదరు రైతుకు గుండెపోటు రావటంతో జైలు నుంచి ఆస్పత్రికి తీసుకురాగా.. బేడీలు వేయటంపై పలువురు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.లగచర్ల దాడి ఘటనలో గత 30 రోజుల నుంచి 45 మంది రైతులు సంగారెడ్డి జైల్లో ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఈర్యా నాయక్ అనే రైతుకు గుండెపోటు వచ్చింది. అస్వస్థతు గురికావటంతో జైలు అధికారులు ఆస్పత్రికి తరలించారు.కేటీఆర్ ఆగ్రహం గిరిజన రైతులకు బేడీలు వేయటాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. గుండె నొప్పి వచ్చిన గిరిజన రైతు బిడ్డ హీర్యా నాయక్‌కు బేడీలు వేయడం అమానవీయం, రేవంత్ క్రూర మనసత్వానికి నిదర్శనమని దుయ్యబట్టారు. వైద్య సహాయం అందించడంలో ప్రభుత్వం అలసత్వం చూపిందన్నారు. ఈ వ్యవహారాన్ని



కుటుంబ సభ్యులకు చెప్పకుండా, బయటకు చెప్పకుండా దాచిపెట్టే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. రాఘవేంద్ర, బసప్ప ఆరోగ్యం కూడా తీవ్రమైన ఇబ్బందుల్లో ఉందని పట్నం నరేందర్ రెడ్డికి కూడా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పుకొచ్చారు."గుండెపోటు వచ్చిన రైతుబిడ్డకు బేడీలు వేసి అన్యాయంగా, అమానవీయంగా ఆసుపత్రికి తీసుకువచ్చింది ప్రభుత్వం. స్ట్రెచర్ మీదనో, అంబులెన్స్ మీదనో తీసుకురావాల్సిన మనిషిని బేడీలు వేసి తీసుకువచ్చారు. ఇంతటి దుర్మార్గమైన అమానవీయమైన ప్రవర్తన క్షమార్హం కాదు రాజ్యాంగంలోని 14, 16, 19 ఆర్టికల్స్ ప్రకారం వారి హక్కులను హరించడమే. నూతన క్రిమినల్ చట్టం బీఎన్ఎస్ఎస్ ప్రకారం కూడా, పోలీస్ మాన్యువల్స్, జైల్ మాన్యువల్స్ ప్రకారం అండర్ ట్రావెల్స్ ఖైదీల హక్కులను హరించడమే. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర గవర్నర్ ఈ అంశంలోని తగిన విచారణకు ఆదేశించాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని కేటీఆర్ కోరారు.ఇప్పటికైనా ప్రభుత్వం బేషజాలకు పోకుండా గిరిజనులను రైతన్నలపై నమోదైన కేసులను వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు." తన పైన ఎలాంటి దాడి జరగలేదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చెప్పడం జరిగింది. కానీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం తన వ్యక్తిగత ప్రతిష్టగా తీసుకొని వారిపై కేసులు పెట్టించారు.

# రోజూ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో అవకాడోలను తింటే ఏం జరుగుతుందంటే..?

**హైదరాబాద్ :** మార్కెట్‌లో మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. వాటిల్లో అవకాడోలు కూడా ఒకటి. ఇవి ఎక్కువగా మనకు సూపర్ మార్కెట్‌లలో లభిస్తాయి. ఇవి ధర కాస్త ఎక్కువే ఉంటాయి. కానీ ఈ పండ్లు అందించే ప్రయోజనాలు బోలెడు అనే చెప్పాలి. అవకాడోలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలను పొందవచ్చు. అవకాడోలు మనకు పోషణను అందిస్తాయి. రోగాలను నయం చేస్తాయి. ఇంకా ఎన్నో లాభాలను అందిస్తాయి. అవకాడోలను నేరుగా తినవచ్చు. లేదా స్మూతీలు, సలాడ్స్ రూపంలోనూ తీసుకోవచ్చు. దీంతో అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.కొలెస్ట్రాల్ స్థాయిలు..అవకాడోలను ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో భాగంగా తినాల్సి ఉంటుంది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. ఎంత పనిచేసినా అలసిపోరు. అలాగే ఈ పండ్లలో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ముఖ్యంగా ఓలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది మన శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్)ను పెంచుతుంది. దీంతో ఆరోగ్యంగా ఉంటారు. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్



రాకుండా చూసుకోవచ్చు.అధిక బరువు తగ్గుతారు. .అవకాడోలలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 7 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం తగ్గుతుంది. షుగర్ లెవల్స్ సైతం కంట్రోల్ అవుతాయి. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా ఉంటుంది. దీంతో అధిక బరువు తగ్గుతారు. బరువు నియంత్రణలో ఉంటుంది. అవకాడోలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకాడోలను తింటే సుమారుగా 485 మిల్లీగ్రాముల మేర పొటాషియం లభిస్తుంది. ఇది బీపీని నియంత్రిస్తుంది. కండ రాల నొప్పులను తగ్గిస్తుంది. నాడులు సక్రమంగా పనిచేసేలా చేస్తుంది. దీంతో కాలి పిక్కలు పట్టుకుపోకుండా చూడవచ్చు. నొప్పులు కూడా తగ్గుతాయి.రోగ నిరోధక శక్తికి..ఒక మీడియం సైజు అవకాడోను తినడం వల్ల విటమిన్ కె సమృద్ధిగా లభి స్తుంది. ఇది మనకు రోజుకు కావల్సిన విటమిన్ కె లో 20 శాతంతో సమానం. విటమిన్ కె గాయాలు అయినప్పుడు తీవ్ర రక్త స్రావం అవకుండా రక్తం గడ్డ కట్టేందుకు ఎంతగానో సహా య పడుతుంది. తరచూ అవకాడోలను తినడం వల్ల ఎముకలు సైతం ఆరోగ్యంగా ఉం టాయి. దీంతో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. అవకాడోలలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. 100 గ్రాముల అవకా డోలతో సుమారుగా 10 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభి స్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను మెరుగ్గా పనిచేసేలా చేస్తు ంది. దీంతోపాటు చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కనుక అవకాడోలను రోజూ తింటుంటే అనేక విధాలుగా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# అదో దండుపాళ్యం తరహా ముఠా..

## ఖమ్మంలో వృద్ధ దంపతుల హత్య మిస్టరీని చేధించిన పోలీసులు

**హైదరాబాద్ :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో జరిగిన వృద్ధ జంట హత్య మిస్టరీని పోలీసులు చేధించారు. ఓ నిందితుడి ఫోన్‌కాల్ ఆధారంగా పక్షం రోజుల వ్యవధిలోనే పోలీసులు ఈకేసులో పురోగతి సాధించారు. వృద్ధ దంపతులను బంగారం, డబ్బు కోసమే హత్య చేసినట్లు ప్రాథమికంగా గుర్తించారు. జగ్గయ్యపేటకు చెందిన నేర ప్రవృత్తి కలిగిన ఓ నిందితుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.నమ్మించి.. చంపేసి.కొత్త కొత్తూరులో 15 రోజుల కిందట వృద్ధ దంపతులు యర్ర వెంకటరమణ, కృష్ణకుమారి తమ సొంతింట్లో దారుణహత్యకు గురయ్యారు. హత్యకు సంబంధించి ఆనవాళ్లు లభించకుండా నిందితులు పక్కా పథకం ప్రకారం వ్యవహరించటంతో పోలీసులకు ఈ కేసు సవాల్‌గా మారింది.మూడు నెలల క్రితం వృద్ధ దంపతులు అనారోగ్యం బారిన పడి ఖమ్మంలోని ఓ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆ సమయంలో వారిని దొంగల ముఠా సభ్యులు పరిచయం చేసుకున్నారు. ఫోన్ నంబర్



తీసుకున్నారు. కొత్త కొత్తూరులోని ఆ దంపతుల భవన సముదాయంలో అద్దెకు ఇళ్లు ఉన్నాయని తెలుసుకుని ఇద్దరు మహిళలు తరచూ అక్కడికి వెళ్లేవారు.మహిళలకు దంపతులు పలుమార్లు తమ ఇంట్లోనే భోజనం పెట్టడంతో వీరంతా కలిసిపోయారు. అతి త్వరలోనే ఇంట్లో అద్దెకు దిగుతామని వృద్ధులను నమ్మించారు. ఇందులో భాగంగానే నవంబర్ 27న రాత్రి నలుగురు వచ్చి దంపతులను మట్టుబెట్టారు.సవాల్‌గా మారిన కేసు దర్యాప్తు.ఈ కేసును ఛేదించేందుకు సీపీ సునీల్‌దత్ ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. కాల్ డేటా, సీసీ కెమెరాల పరిశీలనకు ప్రత్యేక బృందాలను నియమించారు. సుమారు పది రోజుల పాటు ఎలాంటి ఆధారాలు లభించలేదు. నలుగురిలో ఓ నిందితుడు చివరగా వెంకట రమణకు ఫోన్ చేసిన నంబర్ ఆధారంగా కేసు దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు.నిందితుడు తన ఫోన్‌తో పాటు మిగిలిన ముగ్గురి ఫోన్లను ఒక్కొక్కటి ఒక్కోచోట పడేయటంతో కాల్ డేటా, జీపీఆర్ఎస్‌తో మరికొన్ని ఆధారాలు సేకరించారు. మూడు ఫోన్లలో ఓ ఫోన్ నంబర్ జగ్గయ్యపేట వాసి పేరిట నమోదవటంతో పూర్తి వివరాలు రాబట్టారు. పోలీసు శాఖలో అతడిపై కేసుల వివరాలు సేకరించారు. సదరు వ్యక్తిపై 2012లో హత్య కేసు నమోదైందని తెలుసుకోవటంతో తమదైన శైలిలో దర్యాప్తు సాగించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులు ఉన్నట్లు తెలిసింది.

# వరంగల్ అభివృద్ధిపై రేవంత్ సర్కారు స్పెషల్ ఫోకస్ ఎందుకు?



**హైదరాబాద్ :**తెలంగాణలో రాజధాని హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరం వరంగల్. అందుకే వరంగల్ అభివృద్ధిపై రేవంత్ ప్రభుత్వం దృష్టిపెట్టింది. తెలంగాణలో హైదరాబాద్ స్థాయిలో వేరే ఏ నగరం లేదు. ఆ స్థాయిలో అభివృద్ధి చెందే అవకాశం వరంగల్‌కే ఉండటంతో.. ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి.. డెవలప్ చేస్తోంది. వరంగల్ నగరం అభివృద్ధి అయితే.. హైదరాబాద్‌పై ఒత్తడి తగ్గే అవకాశం ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యే ఒకరు అభిప్రాయపడ్డారు.అన్నివిధాలా అవకాశం..తెలంగాణలోని ఇతర జిల్లాలతో పోలిస్తే.. వరంగల్‌కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. హైదరాబాద్‌తో పోటీపడే అవకాశం కేవలం వరంగల్‌కే ఉంది. ఇక్కడ ట్రైన్ కనెక్టివిటి కీలకంగా మారింది. సౌత్, నార్త్ ఇండియాను కలిపే మార్గం వరంగల్ నుంచే వెళ్తుంది. కాజీపేట జంక్షన్ మీదుగా ఢిల్లీ, ముంబయి వంటి నగరాలకు రైళ్ల రాకపోకలు సాగుతున్నాయి.రోడ్లు..వరంగల్ నుంచి ఎక్కడికైనా వెళ్లేలా రోడ్ల కనెక్టివిటీ ఉంది. ముఖ్యంగా వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ఇప్పుడు కేవలం 2 గంటల్లో చేరుకోవచ్చు. అటు ఏపీలోని విజయవాడ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాలకు వరంగల్ నుంచి రోడ్డు మార్గాల ద్వారా త్వరగా చేరుకోవచ్చు. గత పదేళ్లలో ఊహించని స్థాయిలో రోడ్ల అభివృద్ధి జరిగింది. ఇది వరంగల్ నగర అభివృద్ధికి బాటలు వేస్తోంది.నీరు, వనరులు..చెరువులకు పెట్టింది పేరు వరంగల్ జిల్లా. ఇక్కడ కీలక ఇరిగేషన్ ప్రాజెక్టులు ఉన్నాయి. కాబట్టి నీటి కొరత అనే మాట లేదు. ఇక భూములు కూడా భారీగా ఉందుబాటులో ఉన్నాయి. ఏదైనా కంపెనీలు పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చినా.. కీలకమైన భూమి, నీరు, కరెంట్ అందుబాటులో ఉన్నాయి. వరంగల్ నగరంలో ఏ స్థాయి వారైనా నివాసం ఉండటానికి అనుకూలంగా ఉంటుంది.ఎయిర్‌పోర్ట్..వరంగల్ నగరానికి రైలు, రోడ్డు మార్గాలు బలం అయితే.. ఎయిర్‌పోర్ట్ లేకపోవడం బలహీనంగా మారింది. అందుకే రేవంత్ సర్కారు మామునూరు విమానాశ్రయంపై ఫోకస్ పెట్టింది. దీన్ని మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టింది. ఇటీవల మంత్రి పొంగులేటి.. ఎయిర్‌పోర్ట్ భూసేకరణపై ఆరా తీశారు. భూసేకరణ పూర్తయితే పనులు ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. ఎయిర్ పోర్ట్ అందుబాటులోకి వస్తే.. రైలు, రోడ్డు, విమాన మార్గాలు అందుబాటులో ఉంటాయి.ఏపీలో మాదిరిగా..పొరుగున ఉన్న ఏపీలో రాజధాని విషయంలో గందరగోళ పరిస్థితులు ఉన్నా తెలంగాణలో అటువంటి సమస్య లేదు. కానీ.. ఏపీలో పెద్ద నగరాలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు వంటి నగరాలు ఉన్నాయి. వాటిల్లో గుంటూరు మినహా.. అన్నిచోట్ల ఎయిర్‌పోర్ట్‌లు ఉన్నాయి. కానీ.. తెలంగాణలో పెద్ద నగరం అంటే కేవలం హైదరాబాద్ మాత్రమే ఉంది. వేరేచోట్ల ఎయిర్‌పోర్టులు కూడా లేవు. దీంతో సెకెండ్ క్యాపిటల్‌గా వరంగల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది.పొంగులేటి సమీక్ష..రేవంత్ రెడ్డి ఆకాంక్షలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై తాజాగా ఆయన సమీక్ష నిర్వహించారు. ఇన్నర్, ఔటర్ రింగు రోడ్లు, భద్రకాళి చెరువు అభివృద్ధి, విమానాశ్రయ చర్చించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై కీలక అప్‌డేట్.. తెలంగాణ ప్రజలకు కొత్త సంవత్సరం కానుక!

**హైదరాబాద్ :**ఇందిరమ్మ ఇళ్ల పథకంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఎలాంటి ఆరోపణలు రాకుండా.. తప్పులు జరగకుండా లబ్ధిదారులను ఎంపిక చేయడానికి చర్యలు తీసుకుంటోంది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. క్షేత్రస్థాయిలో సర్వే చేసి.. లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. తాజాగా ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. కలెక్టర్లకు కీలక ఆదేశాలు ఇచ్చారు.'ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తుల సర్వేను పూర్తిచేసి యాప్‌లో నమోదుచేయాలి. అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించే సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులను భాగస్వామ్యం చేయాలి. ఒక్క దరఖాస్తును కూడా వదలొద్దు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా సర్వే చేపట్టాలి. గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును కలెక్టర్లు రోజూ సమీక్షించాలి. ప్రతి జిల్లా కేంద్రంలో





ఫిర్యాదులు, సలహాల కోసం టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలి' అని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ప్రక్రియ వేగవంతం..ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దాదాపు 80 లక్షల వరకు దరఖాస్తులు వచ్చాయి. దీంతో లబ్ధిదారులను గుర్తించేందుకు తెలంగాణ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవలే ప్రత్యేక మొబైల్ యాప్‌ను తీసుకొచ్చింది. దరఖాస్తుదారుల వివరాలను ఎంట్రీ చేసి.. లబ్ధిదారులను గుర్తిస్తారు. యాప్ అందుబాటులోకి రావటంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు ప్రక్రియ వేగవంతం అయ్యింది.సర్వేలో ఏం చేస్తారు..క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారులు.. దరఖాస్తుదారుడి అన్ని వివరాలను సేకరిస్తారు. గతంలో ఏదైనా ఇంటి స్కీమ్‌లో లబ్ధి పొందారా..? ఎలాంటి వాహనాలు ఉన్నాయి..? స్థలం ఎవరి పేరుపై ఉంది..? కుటుంబంలో ఉద్యోగస్తులు ఎవరైనా ఉన్నారా..? ఇన్ కమ్ ట్యాక్స్ చెల్లింపుతో పాటు ఇతర వివరాలను సేకరిస్తారు. దరఖాస్తుదారుడు ఇచ్చే సమాచాన్ని యాప్‌లో నమోదు చేసిన తర్వాత అన్ని కోణాల్లో ఎంక్వైరీ చేస్తారు. ఇందులో ఏఐ టెక్నాలజీ కీలకంగా పని చేయనుంది. అన్నింటిని పరిశీలించిన తర్వాతే అసలైన అర్హులకు ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేస్తారు.

# తిరుపతిలో భారీ వర్షంతో భక్తులకు ఇబ్బందులు..!



**హైదరాబాద్ :**తిరుమల, తిరుపతిలో గురువారం భారీ వర్షం కురిసింది. వర్షం కురవడంతో భక్తులు ఇబ్బం దులు పడుతున్నారు. చలి తీవ్రత కూడా పెరిగింది. తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్లపై వాహనదారులు జాగ్రత్తగా ప్రయా ణించాలని అధికారులు హితవు చెప్పా రు. కొండ చరియలు విరిగిపడే ప్రమాదం ఉండటంతో సిబ్బంది అప్రమత్తం అయ్యారు. పాప వినాశనం, శ్రీవారి పదాలకు వెళ్లే మార్గాలను తాత్కాలికంగా మూసివేశారు. గోగర్భం, పాప వినాశం పూర్తిగా నిండిపోయి బయటకు నీరు ఔట్ ఫ్లో అవుతున్నది.భారీగా కురిసిన వర్షం వల్ల తిరుపతి వీధులు జలమయం అయ్యాయి. గొల్లవానిగుంట, లక్ష్మీపురం కూడలి తదితర లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు ప్రవహిస్తున్నది. వెస్ట్ చర్చి చౌరస్తాలోని రైల్వే అండర్ బ్రిడ్జి ప్రాంతం వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు వాహనాలను దారి మళ్లించారు.

# 'లేడీ కిల్లర్' జ్యోతిరాధిత్య సింధియా.. క్షమాపణలు చెప్పిన ఎంపీ కళ్యాణ్ బెనర్జీ



**న్యూఢిల్లీ:** టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ. డిజాస్టర్ మేనేజ్మెంట్ బిల్లుపై బుధవారం చర్చ జరిగిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఓ బిల్లుపై చర్చ సమయంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఆ సమయంలో కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. జ్యోతిరాధిత్య అందాన్ని వర్ణించారు. ఆ ఆవేశంలోనే ఆయన లేడీ కిల్లర్ అంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి తప్పుపట్టారు.%ఎంపీ కళ్యాణ్ బెనర్జీ క్షమాపణలు చెప్పాలని సింధియా డిమాండ్ చేశారు. అయితే టీఎంసీ ఎంపీ కళ్యాన్ బెనర్జీ.. లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పినట్లు ఇవాళ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. బుధవారం జరిగిన ఘటన దురదృష్టకరమని, ఎవరు కూడా వ్యక్తిగత ఆరోపనలు చేయరాదు అన్నారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని, అది వారి హుందాతనాన్ని భంగపరుస్తుందని తెలిపారు.

# తిరుమలలో సర్వదర్శనానికి 6 గంటల సమయం



**తిరుమల :** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 15 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని వారికి 6 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 65,887 మంది భక్తులు దర్శించుకోగా 25,725 మంది తలనీలాలు సమర్పిం చుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.88 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు.13న శ్రీ తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర తిరుపతిలోని శ్రీ గోవిం దరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13 తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరుగనుంది. ఈ ఆలయంలో డిసెంబరు 4 నుంచి తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది. సాత్తుమొర సంద ర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిం దరాజస్వామివారు, తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# వైసీపీకి మరో షాక్.. అవంతి రాజీనామా చేసిన గంటల్లోనే మరో మాజీ ఎమ్మెల్యే రాజీనామా



**అమరావతి :** ఏపీలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి షాక్‌ల మీద షాక్‌లు తగులుతున్నాయి. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ పార్టీకి రాజీనామా చేసిన గంటల వ్యవధిలోనే మరో మాజీ ఎమ్మెల్యే కూడా వైసీపీకి ఝలక్ ఇచ్చారు.భీమవరం మాజీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ఇక పార్టీలో ఉండడం లేదని స్పష్టం చేశారు. వైసీపీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. రాజీనామా పత్రాన్ని పార్టీ అధిష్టానానికి పంపుతున్నట్లు వెల్లడించారు. కాగా ఆయన టీడీపీలో చేరేందుకు అవకాశాలున్నట్లు అనుచరులు తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా ఆక్వా పరిశ్రమను నడుపుతున్న గ్రంధి శ్రీనివాస్ ఇళ్లపై ఇటీవల ఇన్‌కంటాక్స్ అధికారులు వరుస దాడులు నిర్వహించారు.పార్టీలో బ్రిటీష్ విధానాలు నచ్చకే రాజీనామామాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో బ్రిటీష్ విధానాలు నచ్చకే పార్టీకి రాజీనామా చేసినట్లు పేర్కొన్నారు.ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మాజీ మంత్రి అవంతి గుడ్‌బై..పార్టీలో ప్రజాస్వామ్యం లేదంటూ వ్యాఖ్యలు..!

**హైదరాబాద్ :**ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఆ క్రమంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు మీడియా సమావేశంలో



వెల్లడించారు. తన రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్, పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త విజయసాయిరెడ్డికి పంపానన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని వైఎస్ జగన్‌కు అవంతి శ్రీనివాస్ సూచించారు. ఐదేండ్లు పాలించాలని కూటమికి రాష్ట్ర ప్రజలు తీర్పు చెబితే కనీసం ఐదు నెలలు కూడా టైం ఇవ్వకుండా ధర్నాలు అంటే ఎలా అని ప్రశ్నించారు. పార్టీ అంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. గత ఐదేండ్లు పార్టీ కార్యకర్తలు నలిగిపోయారన్నారు. తాడేపల్లిలో కూర్చుని ఆయన (జగన్) ఆదేశాలిస్తే.. క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఇబ్బంది పడ్డారని పేర్కొన్నారు.

## చెన్నైలో కుండపోత.. 11 జిల్లాల్లో పాఠశాలలకు సెలవు.. అలర్ట్ ప్రకటించిన ఐఎండీ



**హైదరాబాద్ :** తమిళనాడు రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఆగ్నేయ బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కల్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక తమిళనాడు రాజధాని చెన్నై కుం డపోత వర్షం పడుతోంది. భారీ వర్షం నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని పాఠశాలలకు అధికారులు సెలవు ప్రకటించారుచెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, విళ్లుపురం, కళ్లకురిచ్చి, రామనాథపురం, అరియలూరు, కడలూరు, కరైక్కల్, తిరుచ్చి, నాగపట్టణం, కోయంబత్తూర్ సహా తదితర జిల్లాల్లో భారీ వర్షం కురుస్తోంది. భారీ వర్షం నేప థ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ముందు జాగ్రత్త చర్యగా పలు జిల్లాల్లోని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. చెన్నై, విల్లుపురం, తంజావూరు, మైలాదుతురై, పుదుకోట్టై, కడలూరు, దిండిగల్, రామనాథపురం, తిరువావూర్, రాణిపేట్, తిరువళ్లూరు జిల్లా ల్లోని అన్ని పాఠశాలలకు సెలవు ఇచ్చారు.ఇక ఇవాళ ఉదయం తూత్తుకుడిలోని కొన్ని ప్రాం తాల్లో వర్షం కురిసింది. మరోవైపు పలు జిల్లాలకు భారత వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వేలూరు, పెరంబూర్, సేలం, నమక్కల్, శివగంగ, మదురై, దిండిగల్‌లో ఉరుములు, మెరు పులతో కూడిన మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఈ మేరకు అలర్ట్ ప్రక టిం చింది. అదేవిధంగా తూత్తుకుడి, తెన్కాసి, తెని జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## సాంకేతిక లోపంతో చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం.. ఇబ్బందుల్లో యూజర్లు..!




**హైదరాబాద్ :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బేస్డ్ చాట్‌బోట్ చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా లక్షలాది మంది యూజర్లు చాట్ జీపీటీ సేవలు లభించక పోవడంతో ఇబ్బందుల పాలవుతున్నారు. దీనిపై యూజర్లకు 'ఎక్స్ (మాజీ ట్విటర్)' వేదికగా క్షమాపణ చెప్పిన ఓపెన్ ఏఐ.. సమస్య గుర్తించామని, దాని పరిషా ్కరానికి ప్రయత్నిస్తున్నామని తెలిపింది. త్వరలోనే చాట్‌జీపీటీ గ్లోబల్ ఔటేజ్‌పై అప్‌డేట్ ఇస్తామని పేర్కొంది. స్థానిక కాలమానం ప్రకారం గురువారం తెల్లవారు జాము నుంచి చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం ఏర్పడింది. చాట్‌జీపీటీతోపాటు సంస్థకు చెందిన ఏపీఐ, సోరా సేవల్లో ఈ సమస్య తలెత్తిందని ఓపెన్ ఏఐ తెలిపింది. అయితే, ఎప్పటిలోగా సమస్య పరిష్కారం అవుతుందో వెల్లడించలేదు. దీనివల్ల ఓపెన్ ఏఐ చాట్‌జీపీటీపై ఆధార పడిన సంస్థల కార్యకలాపాలపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు. కాగా, బుధవారం రాత్రి మెసేజింగ్ యాప్ వాట్సాప్‌తోపాటు ఇన్ స్టాగ్రామ్, ఫేస్ బుక్ సేవల్లో అంతరాయం నెలకొంది. సాంకేతిక లోపం వల్ల యూజర్లు తమ యాప్స్ సేవలు ఉపయోగించుకోలేదని మెటా పేర్కొంది. సాధ్యమైనంత త్వరగా సేవలు పునరుద్ధరించడానికి ప్రయత్నిస్తున్నామని వివరించింది.

## డ్యుయల్ స్క్రీన్‌తో త్వరలో లావా బ్లేజ్ డ్యూ.. ఇవీ డిటెయిల్స్..!





**హైదరాబాద్ :** ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ లావా ఇంటర్నేషనల్ భారత్ మార్కెట్లో త్వరలో తన లావా బ్లేజ్ డ్యూ ఫోన్ ఆవిష్కరి ంచనున్నది. ఆర్కిటిక్ వైట్, సెలెస్టియల్ బ్లూ కలర్ ఆప్ష న్లలో లభిం చనున్న లావా బ్లేజ్ డ్యూ ఫోన్ ఈ-కామర్స్ ప్లాట్ ఫామ్ అమెజాన్ ద్వారా విక్రయిస్తారు.ఈ నెల 16వ తేదీ మధ్యా హ్నం 12 గంటలకు భారత్ మార్కెట్లో లావా బ్లేజ్ డ్యూ ఆవిష్కరిస్తారని అమెజాన్ మైక్రో సైట్ వెల్లడించింది. లావా బ్లేజ్ డ్యూ ఫోన్ డ్యు యల్ డిస్ ప్లేలు కలిగి ఉంటుంది. రేర్ ప్యానెల్ పై చిన్న రెక్టాంగులర్ సెకండరీ స్క్రీన్ ఉంటుంది. లావా బ్లేజ్ డ్యూ ఫోన్ 6.67 అంగుళాల 3డీ కర్వ్డ్ అమోలెడ్ మెయిన్ డిస్ ప్లే విత్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 1.58 అంగుళాల సెకండరీ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటాయి. ఈ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 7025 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 64-మెగా పిక్సెల్ రేర్ కెమెరా సెన్సర్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కో సం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, 33 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎం ఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, సెక్యూరిటీ కోసం ఇన్ డిస్‌ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటాయి.

## మళ్లీ అధికారంలోకి వస్తే.. ప్రతి మహిళకు రూ.2,100 : కేజ్రీవాల్



**హైదరాబాద్ :** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడు పెంచింది. ఓటర్లను ఆకట్టు కునేందుకు అనేక హామీలు ప్రక టిస్తోంది. ఇప్పటికే ఆటో డ్రైవర్లకు ఐదు కీలక హామీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తాజాగా మహి ళలకు ఆమ్ ఆద్మీ పార్టీ గుడ్ న్యూస్ చెప్పింది. వచ్చే ఎన్నికల్లో ఆప్‌ను గెలిపిస్తే 18 ఏళ్లు పైబడిన ప్రతి మహిళకూ నెలకు రూ.2,100 అందజేస్తామని ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ప్రకటించారు.గురువారం సీఎం అతిశీతో కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న కేజ్రీవాల్ మాట్లా డుతూ.. 'ప్రతి మహిళకు రూ.1, 000 ఇస్తామని గతంలో హామీ ఇచ్చాము. అయితే, కొంత మంది మహిళలు నా వద్దకు వచ్చి ద్రవ్యోల్బణం కారణంగా రూ.1,000 సరిపోవడం లేదని చెప్పారు. అందుకే వారి అభ్యర్థన మేరకు 18 ఏళ్లు పైబడిన మహిళలందరికీ నెలకు రూ.2,100 ఇస్తాం' అని కేజ్రీవాల్ హామీ ఇచ్చారు. నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలోకే ఈ మొత్తా జమ చేయనున్నట్లు వెల్లడించారు.

## జమ్ముకశ్మీర్‌పై మంచు వర్షం.. శ్వేత వర్ణంతో పర్యాటకులను ఆహ్వానిస్తున్న రహదారులు



**హైదరాబాద్ :** జమ్ము కశ్మీర్ మంచు వర్షం కురుస్తోంది. బారాముల్లా, సోనమార్గ్, బందిపోర సహా అనేక ప్రాంతాల్లో విపరీ తంగా మంచు పడు తోంది. దీంతో ఆయా ప్రాంతాలు కను చూపు మేర శ్వేత వర్ణాన్ని సంతరి ంచు కున్నాయి. జమ్ముకశ్మీర్‌లోని ఎత్తైన ప్రాం తాల్లో నిరంతరంగా మంచు కురుస్తున్నది. రహదారులు, ఇళ్లు, భవన ాలు, చెట్లు, వాహనాలు, ఎత్తైన కొండలపై పడుతున్న మంచు దృశ్యాలు ఆకట్టుకుంటున్నాయి. స్థానిక ప్రజలు, సందర్శకులు మంచు వర్షాన్ని ఆస్వాదిస్తున్నారు.మరోవైపు భారీగా మంచు పడుతుండటంతో శ్రీనగర్ సహా ప్రధాన ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠానికి చేరాయి.

# మంచిర్యాలలో విషాదం, కొడుకు అప్పులకు బలైన కుటుంబం.. నలుగురు ఆత్మహత్య



**హైదరాబాద్ :** కొడుకు చేసిన అప్పులకు కుటుంబం మొత్తం ప్రాణాలు బలితీ సుకోవాల్సి వచ్చింది. స్టాక్ మార్కెట్‌లో లాభాల కోసం అప్పులు చేసి మరీ పెట్టుబడులు పెట్టడంతో నిండా మునిగిపోయిన యువకుడు అప్పులు తీర్చే మార్గం లేకపోవ డంతో తనతో పాటు తల్లిదండ్రుల ప్రాణాలను కూడా బలితీ ుకున్నాడు. షేర్ మార్కెట్ మాయలో పడిన యువకుడు అందులో పెట్టుబడుల కోసం ఎడా ఎడా అప్పులు చేసిన యువకుడు తల్లిదండ్రులు, సోదరితో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. మంచిర్యాల జిల్లా తాండూరు మండలం కాసిపేట గ్రామానికి చెందిన శివప్రసాద్ బుధవారం తల్లిదండ్రులు సోదరితో కలిసి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాసిపేట గ్రామానికి చెందిన సముద్రాల మొండయ్య(60), శ్రీదేవి(50) దంపతులకు కుమార్తె చైతన్య(30), కుమారుడు శివప్రసాద్(26) ఉన్నారు. మొండయ్య తన ఇంట్లోనే కిరాణా దుకాణం నడప డంతో పాటు తోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో ఇంటింటికీ పాల ప్యాకెట్లు సరఫరా చేసేవాడు. వచ్చిన డబ్బుతో వారి జీవనం సజా వుగా సాగిపోతోంది. మొండయ్య కుమారుడు శివప్ర సాద్ గత ంలో బెల్లంపల్లిలోని ఓ ల్యాబ్లో టెక్నీషియన్‌గా పని చేసి మానేశాడు. ఉద్యోగం చేసే సమయంలో షేర్ మార్కెట్‌లో పెట్టు బడులు అలవాటైంది. ఉద్యోగం మానేసిన తర్వాత ఇంటి దగ్గరే ఓ గదిలో స్టాక్ బ్రోకింగ్ కోసం ఏర్పాట్లు చేసుకొని షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడం ప్రారంభించాడు. వ్యాపారంలో పెట్టుబ డుల కోసం గ్రామంలో తెలిసిన వారి నుంచి అధిక వడ్డీలకు సుమారు రూ.60 లక్షలు వరకు అప్పులు చేశాడు. మార్కెట్‌లో నష్టాలు వస్తూ డబ్బులు పోగొట్టుకుంటున్నా ప్రతిసారి మళ్లీ రాకపోతాయా అనే నమ్మకంతో పెట్టుబడులు పెడుతూ పోయాడు. ఈ క్రమంలో ఆదాయం లేకపోగా వరుస నష్టాలు రావడంతో అప్పులు తీర్చలేకపోయాడు. అప్పులు తీర్చాలని గ్రామంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీలు జరిగాయి. అప్పులిచ్చిన వారి ఒత్తిళ్లు తాళలేక మంగళవారం దివ్యాంగురాలైన అక్క చైతన్య, తల్లిదండ్రులతో కలిసి కూల్ డ్రింక్‌లో గడ్డి మందు కలుపుకొని తాగాడు. వీరిని గమనించిన స్థానికులు బెల్లంపల్లి ఆసుప త్రికి తరలించారు. వారి పరిస్థితి విషమించడంతో మంచిర్యాలకు తర్వాత వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగానే బుధవారం తెల్లవారుజామున మొండయ్య, శ్రీదేవి, చైతన్య, మధ్యాహ్నం శివప్రసాద్ ప్రాణాలు కోల్పోయారు. శివప్రసాద్ మేనమామ కోలేటి రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అప్పులిచ్చిన వారి నుంచి ఎదురవుతున్న ఒత్తిడి తట్టుకోలేక శివప్రసాద్ ఏడాది క్రితం ఇంటి నుంచి పారి పోయాడు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఆత్మహ త్యా యత్నం చేయడంతో తాడేపల్లి పోలీసులు రక్షించి ఆ తర్వాత కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# ఏపీలో కొత్త సమస్య.. ఆ కులాల్లో ఆడపిల్లల కొరత, కులాంతరమైనా ఫర్లేదంటున్న అబ్బాయిలు

**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లోని కొన్ని సామాజిక వర్గాల్లో మగపిల్లలకు పెళ్లిళ్లుకావడమే కష్టమైపోతోంది. మ్యాట్రిమోనీ వెబ్‌సైట్లు, పెళ్లిళ్ల బ్రోకర్లు అడిగినంత చెల్లిస్తున్నా సరైన సంబంధాలు కుదరడం లేదు.అయా కులాల్లో ఆడపిల్లలకు తీవ్రమైన డిమాండ్ నెలకొంది. సామాజిక హోదా, కుటుంబ నేపథ్యం, ఆర్థిక స్థితిగతులు, గుణగణాలను పరిగణలోకి తీసుకుని గతంలో పెళ్లి సంబంధాలు కుదిరేవి.ఇప్పుడు ఏ కులమైన ఫర్లేదు అందమైన ఆడపిల్ల దొరికితే చాలనే పరిస్థితి వచ్చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య ఉంది. ప్రధానంగా రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన యువకులు ఈ ముప్పును ఎక్కువగా ఎదుర్కొంటున్నారు. తమ సామాజిక వర్గం వారు ఎంత దూరంలో ఉన్నా పెళ్లి చేసుకోడానికి సిద్ధం అవుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన సామాజిక వర్గాల్లో కమ్మ, రెడ్డి, కాపు, బ్రహ్మణ, క్షత్రియ, వైశ్య కులాలు ముందుంటాయి. వీరిలో ఆర్థికంగా, సామాజికంగా మిగిలిన వారికంటే కమ్మ, రెడ్డి కులాలు బలమైన వర్గాలుగా ముద్రపడ్డాయి. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రెండు కులాల్లో ఒకరిద్దరు సంతానానికి చాలామంది పరిమితం అయ్యారు.ప్రస్తుతం 30-35ఏళ్ల వయసు దాటిన పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. చదువుకుని, మంచి ఉద్యోగాలు చేస్తున్నవారు, ఐటీ సెక్టార్‌లో భారీ జీతాలు అందుకుంటున్న వారిలో కూడా 30కు చేరువ అవుతున్నా పెళ్లిళు కావడం లేదు. చదువు లేని వారు, ఉద్యోగాల్లో స్థిరపడకుండా సొంతంగా సంపాదించుకుంటున్న వారికైతే మరీ కష్టమైపోతోంది.ఆస్తిపాస్తులున్నా పెళ్లి కావట్లేదు..
గ్రామాల్లో ఇళ్లు, పొలాలు, ఆస్తులు, మంచి కుటుంబ నేపథ్యం ఉన్నా సొంత సామాజిక వర్గంలో పెళ్లి సంబంధాలు దొరకడం గగనమైపోతోంది. సొంత వ్యాపారాలు చేసుకుంటున్న వారు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు చేస్తున్న వారికి కూడా ఈ రకమైన



సమస్యను ఎదుర్కొంటున్నారు. పిల్ల దొరికితే చాలు, పెళ్లైతే మన కులమే వస్తుంది కదా అనుకుంటున్నారు. కులాంతర వివాహమైనా ఫర్లేదు, కట్న కానుకలు అక్కర్లేదు, కాస్త చదువుకుని, అందంగా ఉంటే చాలని దిగి వస్తున్నారు. ఇతర కులాల వారైనా సంబంధం కలుపుకోడానికి సై అంటున్నారు.ఈ తరహా పెళ్లి సంబంధాల కోసం పెద్ద సంఖ్యలో డిమాండ్ ఉందని గుంటూరు జిల్లాలో పెళ్లిళ్ల బ్రోకర్‌గా పనిచేసే మార్కండేయులు చెప్పారు. అగ్రకులాల యువకులు ఇతర కులాల సంబంధాలు, బీసీ కులాల వారితో సంబంధం కలుపుకోడానికి ఏ మాత్రం వెనకాడటం లేదని చెప్పారు. దీనికి ప్రధాన కారణం అయా కులాల్లో ఆడపిల్లల సంఖ్య తక్కువగా ఉండడంతో పాటు ఇతర కారణాలు కూడా ఉన్నాయని చెబుతున్నారు.భవిష్యత్తులో ఎదురు కట్నం ఇవ్వాల్సి ఉంటుందేమో.ఆడపిల్లల కొరత ఎదుర్కొంటున్న సామాజిక వర్గాల్లో ఆడపిల్లలు ఉన్న ఇళ్లకు బాగా డిమాండ్ ఏర్పడింది. పెళ్లి కుదరాలంటే అమ్మాయి తరపు వారు పెట్టే కండిషన్లకు తలొగ్గుతున్నారు. ఆస్తిపాస్తులు లేకపోయినా ఆడపిల్లను ఇవ్వడమే ఆస్తిగా భావిస్తున్నారు. అమ్మాయి అందంగా ఉండి, ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ అయితే ఎదురుకట్నం ఇచ్చి పెళ్లి చేసుకునే పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఆడపిల్లల తరపు వారు అన్ని రకాల కండిషన్లకు తలొగ్గుతున్నారు. కట్నం ప్రస్తావనే తీసుకురావడం లేదు.అమ్మాయి తల్లిదండ్రులు మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి వారైతే కట్నం లేకపోవడంతో పాటు, పెళ్లికి అయ్యే ఖర్చు మొత్తం భరించడానికి కూడా అదే సామాజిక వర్గానికి చెందిన పెళ్లి కొడుకు కుటుంబం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో ఆడపిల్లల తల్లిదండ్రులు ఆస్తిపాస్తులు ఉన్న వారికే ప్రాధాన్యమిస్తున్నారు. ఒకే కులానికి చెందినా వారైనా తమ కుమార్తె భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెద్దింటికి పంపడానికి ప్రాధాన్యమిస్తున్నారు. దీంతో మధ్యతరగతి, దిగువ మధ్య తరగతి కుటుంబాలు ఇతర కులాల సంబంధాలను చూడాల్సి వస్తోంది.ఏపీలో కులాంతర వివాహాల ట్రెండ్ ఎప్పటి నుంచో ఉన్నా విధిలేని పరిస్థితుల్లో ఇతర సామాజిక వర్గాల అమ్మాయిలతో సంబంధం కలుపుకోడానికి అగ్రకులాలు సంకోచించడం లేదు. కమ్మ-రెడ్డి, కమ్మ-కాపు, కాపు-రెడ్డి సంబంధాలు సాధారణంగా మారిపోయాయి. బీసీకులాల మధ్య కులాంతర పెళ్లిళ్లు కూడా గణనీయంగా పెరిగాయి. యువతీయువకులు ఉద్యోగాల్లో స్థిరపడిన వారైతే కులానికి ఏ మాత్రం ప్రాధాన్యత ఇవ్వడం లేదు. ప్రేమ వివాహాలకు కూడా యువతీ యువకుల తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పడం లేదు.కులాల హద్దులు చెరిపేసి సామాజికంగా అగ్రకులాలుగా భావించే రెండు మూడు ప్రధాన కులాల్లో ఇటీవల మరో ధోరణి కనిపిస్తోంది. తమ కులంలో అమ్మాయిల కొరత నేపథ్యంలో బీసీ కులాలకు చెందిన వారైనా ఫర్లేదని పెళ్లిళ్ల బ్రోకర్లను ఆశ్రయించే వారి సంఖ్య పెరిగింది. గ్రామాల్లో సామాజిక హోదా ఉన్నా ఉద్యోగాలు చేయకుండా సొంత వ్యాపారాలు చేసేవారు, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన యువకులు 30-35 ఏళ్ల వయసు సమీపిస్తున్న వారు పెళ్లైతే చాలనే పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. సమీప భవిష్యత్తులో అసలు ఏ కండిషన్ లేకుండా పెళ్లైతే సమీపంలో ఉన్నాయి.


# టెస్లా మోడల్ వైకి పోటీగా షియోమీ వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ.. సింగిల్ ఛార్జ్‌తో 800 కిలోమీటర్లు



**హైదరాబాద్ :** టెక్ కంపెనీ షియోమీ నుంచి ఎలక్ట్రిక్ కారు షియోమీ వైయూ7 ఎస్‌యూవీ వస్తోంది. వచ్చే ఏడాది నుంచి మార్కెట్‌లో ఈ కారు సందడి చేయనుంది. చైనాలో మొదట లాంచ్ అవుతుంది. ఈ ఎలక్ట్రిక్ కారు చైనా మార్కెట్లో విక్రయించే టెస్లా మోడల్ వైతో నేరుగా పోటీ పడనుంది. షియోమీ ఈ ఎలక్ట్రిక్ కారును ఇప్పట్లో భారత మార్కెట్లో లాంచ్ చేసే ఆలోచన లేదు. ఇప్పుడు ఈ కారును ఇక్కడకు తీసుకొచ్చే ఆలోచన లేదని షియోమీ ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ తెలిపారు. మొదట చైనా మార్కెట్ పై దృష్టి సారించి ఆ తర్వాత ప్రపంచవ్యాప్తంగా లాంచ్ చేయను ంది.షియోమీ వైయూ7 ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ డిజైన్ గురించి చూస్తే.. ఇది గొప్ప డిజైన్‌తో వీల్స్ కలిగి ఉంటుంది. ఇది మరి ంత స్టైలిష్ గా కనిపిస్తుంది. వెనుక భాగంలో వైయూ7తో ఎల్ఈడీ టెయిల్ ల్యాంప్స్‌ను అమర్చారు. షియోమీ వైయూ7 సు మారు 5 మీటర్ల పొడవు ఉంటుంది. ఇది ప్రీమియం సెడాన్ కాగా, టాప్ ఎండ్ వేరియంట్ డ్యూయల్ మోటార్ సెటప్ ను కలిగి ఉంది. ఇందులో 101 కిలోవాట్ల పెద్ద క్విలిన్ బ్యాటరీ ప్యా క్ లభిస్తుంది.చైనాలోని రెగ్యులేటరీ ఫైలింగ్స్ ఇచ్చిన సమాచారం ప్రకారం, వైయూ 7 ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ సెటప్‌తో వస్తుంది. 299 బిహెచ్‌పీ (ముందు), 392 హెచ్‌పీ(వెనుక) ఉండి.. ఇది 691 హెచ్‌పీ కంబైన్డ్ అవుట్‌పుట్‌ను ఉత్పత్తి చేస్తుంది. ఈ సెటప్ 2,405 కిలోల (కెర్బ్ వెయిట్) ఎస్‌యూవీని గరిష్టంగా గంటకు 253 కిలోమీటర్ల వేగంతో నడిపించగలదు. గరిష్టంగా గంటకు 265 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని చెబుతున్నారు. ఈ కారు ఒక్కసారి ఫుల్ ఛార్జ్ చేస్తే సుమారు 800 కిలోమీటర్ల రేంజ్ అందిస్తుంది. డ్యూయల్ మోటార్ సెటప్‌తో ఉన్న ఈ కారు గరిష్టంగా 600 బిహెచ్‌పీ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. వైయూ7 ఎంట్రీ లెవల్ ఆర్ డబ్ల్యూడీ వేరియంట్ ఎల్ఎఫ్‌పీ-కెమిస్ట్రీ బ్యాటరీని ఉపయోగిస్తుంది. టూ వీల్ డ్రైవ్ వెర్షన్ అందుబాటులోకి వస్తే అదే యూనిట్ను షియోమీ యూ7లో వాడుకోవచ్చు. భారత్ విషయానికి వస్తే బీవైడీతో ఇది పోటీ పడగలదు. షియోమీ నుండి వచ్చిన ఈ ఎలక్ట్రిక్ కారు రేంజ్, పవర్‌తో అద్భుతమైన డిజైన్ ను కలిగి ఉంది.

# కాస్త పక్కకు జరగాలమ్మా.. 2025లో దూసుకొస్తున్న స్టైలిష్ ఎలక్ట్రిక్ కార్లు, రేంజ్‌లో సూపర్

**హైదరాబాద్ :** ఎలక్ట్రిక్ కార్లు వాడితే ఇంధనం ఖర్చు ఉండదు. కాలుష్యం సమస్య లేదు. దీంతో చాలా మంది వీటివైపే మొగ్గుచూపుతున్నారు. కొన్ని నెలలుగా చూసుకుంటే.. భారతీయా మార్కెట్‌లో ఎలక్ట్రిక్ కార్లు, ఎస్‌యూవీలకు డిమాండ్ పెరుగుతోంది. కంపెనీల సేల్స్ రిపోర్ట్ చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. ఈ కారణంగా కంపెనీలు సైతం.. మార్కెట్‌లోకి కొత్త మోడళ్లను తీసుకొస్తున్నాయి. పాత ఇంధన కార్లను ఈవీలుగా మార్చి వదులుతున్నాయి. 2025 కొత్త ఏడాదిలో సైతం కొత్త ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలు మార్కెట్‌లోకి వస్తున్నాయి.
హ్యుందాయ్ క్రెటా ఈవీహ్యుందాయ్ దగ్గర సరసమైన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ లేదు. భారతీయ మార్కెట్లో కంపెనీ త్వరలో క్రెటా



ఈవీని పరిచయం చేసేందుకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఉన్న ఐసీ ఇంజిన్ క్రెటా, అల్కాజార్ నుండి డిజైన్ స్ఫూర్తిని తీసుకోనుంది. దీని అంచనా రేంజ్ దాదాపు 450 కి.మీ ఉండను ంది.టాటా హారియర్ ఈవీహారియర్ ఈవీ చాలా కాలంగా లైనప్‌లో ఉంది. త్వరలో భారతీయ రోడ్లపైకి రానుంది. టాటా మోటార్స్ 2024 25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి హారియర్ ఈవీని విడుదల చేసేందుకు ప్రణాళికలు వేస్తోంది. ఇది 4 డ్రైవ్‌ట్రెయిన్‌తో దాదాపు 500 కిలోమీటర్ల రేంజ్‌తో వస్తుంది .మహీంద్రా ఎక్స్‌యూవీ700 ఈవీమహీంద్రా లగ్జరీ ఎస్‌యూవీ ఆధారంగా ఎలక్ట్రిక్ కారును కూడా పరిచయం చేయడానికి రెడీ అవుతోంది. దీనిపై ఇప్పటివరకు అవుతుందని అంచనా.

## ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ త్రీ నిర్మాణాలు విద్యానగర్ కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డ

**అక్రమ బహులాంతస్తుల నిర్మాణాలు పట్టించుకోని పంచాయతీ అధికారులు**
**మామూళ్ల మత్తులో పడి అన్ని మర్చిపోతున్నారు అంటూ గుసగుసలు**
**పంచాయతీ అధికారులను అడుగుతే అవునా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు**
**చుంచుపల్లి మండలం లో యదేచ్చగా అక్రమ నిర్మాణాలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా )12 :** చుంచుపల్లి విద్యానగర్ గ్రామపంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం అడ్డ అదుపు లేకుండా నిర్మిస్తున్న సంబంధిత అధికారులు నోరు మెదపని వైనం. జి ప్లస్ త్రీ కట్టేవరకు అధికారులు నోరు మెదపరు ..చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. 1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగానే అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని స్థానికులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఆ ఏరియాలో తిరిగే పంచాయతీ బిల్ కలెక్టర్ పంచాయతీ సిబ్బందికి అవేమీ కంటపడకపోవడం ఆశ్చర్యకరం. అధికారులకు మామ్మూళ్లు సమర్పిస్తే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరన్న ఆరోపణలు ఉన్నాయి. అలా చూసి చూడనట్లుగా వదిలేయడం వలన అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది అని ప్రజలు అనుకుంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సీఎం కప్ ఎంపిక లో భాగంగా భద్రాచలంలో 16 వ తేదీన జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్**




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరగనున్న సీఎం కప్ 2024 లో భాగంగా జిల్లాస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సెంటర్ నందు నిర్వహిస్తున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,పవర్ లిఫ్టింగ్ లో పాల్గొనే క్రీడాకారులు,
తమ ఆధార్ కార్డ్ తీసుకొని 16-12-2024 ఉదయం 8:30 గంటలకు సిటీ స్టైల్ జిమ్ అంబేద్కర్ సెంటర్, భద్రాచలం లో రిపోర్ట్ చేయాలని సూచించారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, జూనియర్ బాయ్స్ అండ్ జూనియర్ గర్ల్స్ వయస్సు ఇరవై మూడు సంవత్సరాల లోపు మాత్రమే కలిగి ఉండాలని సూచించారు. ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులను ఈనెల 27 నుంచి జనవరి 2 వరకు జరిగే స్టేట్ కాంపిటీషన్ కు అర్హత సాధించగలరు. ఈ పోటీలలో పాల్గొనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయం కలదు. అర్హత కలిగిన ప్రతి క్రీడాకారుడికి ప్రవేశం ఉచితం అని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా పులుగు లత రెడ్డి



**హుజూరాబాద్ డిసెంబర్ 12:** పేద ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా లీగల్ ప్రొసీజర్ తో బలమైన ప్రోటోకాల్ సిస్టంతో ఏర్పాటైన జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా కమిటీ ఉపాధ్యక్షురాలుగా హుజూరాబాద్ కి చెందిన పులుగు లత రెడ్డి ని నియమిస్తూ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ బుధవారం రోజున ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్ర కమిటి సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్, ఎం.డి హబీబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియామకమైన పులుగు లత రెడ్డి మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలుపుతూ తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, కందుగుల మాజీ వార్డ్ మెంబర్ కాట్కూరి నాగరాజు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మిత్రుడి కుమారుల వివాహంలో పాల్గొన్న ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 :** పాల్వంచ జగన్నాధపురం పెద్దమ్మ తల్లి దేవాలయం సన్నిధిలో సాయి కనకదుర్గ ఫంక్షన్ హాల్ లో మా మిత్రుడు రేపల్లి రాము సమ్మక్క-రాజమ్మ దంపతుల కుమారులు రేపల్లి గురుమూర్తి రాధిక మరియు రేపల్లె సంపత్ రజిని వివాహ రిసెప్షన్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేసిన ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్, శ్రీరామ ఫైనాన్స్ ప్రొప్రైటర్ బుస బిక్షపతి, లక్ష్మీదే విపల్లి బిఆర్ఎస్ యస్సి సెల్ మండల అధ్యక్షుడు తుంపిరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు ఐకి సత్యనారాయణ, తాండ్ర కృష్ణార్జునరావు, రామారావు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# సివిల్ డిపార్ట్మెంట్ కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి

**సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో హెడ్ ఆఫీస్ వద్ద ధర్నా జనరల్ మేనేజర్ ( పర్సనల్) కి వినతి పత్రం ఇచ్చిన నేతలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 :** సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సంఘం ఎస్సీకేఎస్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. భూక్యా రమేష్ అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో సింగరేణి కాలనీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు మాట్లాడుతూ



సింగరేణి కాంట్రాక్టు కార్మికులుగా గత 20 సంవత్సరాల పైచిలుకు నుండి సివిల్ డిపార్ట్మెంట్లో వాటర్ సప్లై డిపార్ట్మెంట్లో పని చేస్తున్న కార్మికులకు అన్ స్కిల్ వేతనాలు, కొన్ని ప్రాంతాల్లో (కొత్తగూడెం , రుద్రాంపూర్) సెమీస్కిల్లుడు వేతనాలు ఇస్తున్నారనీ. కార్పెంటర్ వర్క్ ,మేషన్ వర్క్ ,ప్లంబింగ్ వర్క్ ,వెల్డింగ్ వర్క్ పనులలో నైపుణ్యం గల వారిగా స్కిల్డ్ వేతనాలు ఇవ్వకుండా అన్ స్కిల్డ వేతనాలు ఇస్తున్నారనీ తెలిపారు. కోల్ ఇండియా వ్యాప్తంగా నైపుణ్యం పని కలిగిన పనులు ప్రాంతాల్లో కార్మికులకు స్కిల్ వేతనాలు అమలు చేస్తున్నారని, ఆ విధంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మన సింగరేణిలో నైపుణ్యం గల స్కిల్డ్ పనులు చేస్తున్న కార్మికులకు అన్ స్కిల్డ్ వేతనాలు ఇస్తూ వారి శ్రమను దోచుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి వీరన్న మాట్లాడుతూ..నైపుణ్యం గల పని చేస్తున్న కార్మికులకు కోలిండియాలో ఇస్తున్న మాదిరిగానే స్కిల్ వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. శ్రమను బట్టి వేతనాలు అమలు చేసే పద్ధతి రోజుకి సింగరేణి సంస్థలు తగ్గిపోతుందని కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తీరుపై కార్మిక వర్గం ముక్తకంఠంతో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు ఇప్పటికైనా కాంటాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించి స్కిల్లుడు హైస్కిలు వేతనాలు ఇచ్చే విధంగా కోల్ ఇండియా మాదిరిగా చట్టబద్ధమైన డిమాండ్ లోని అమలు చేయాలని వారు కోరారు. అనంతరం సింగరేణి జిఎం పర్సనల్ గారికి సిఐటియు నేతలు



సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంటాక్ట్ సంఘం కోశాధికారి సౌర ఐలయ్య బ్రాంచ్ నాయకులు భూక్య రమేష్ భాస్కర్ మాలత్ వీరయ్య బి కృష్ణ రమేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కోరుట్ల జర్నలిస్ట్ సంఘాల, అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో ధర్నా

**కోరుట్ల టౌన్, డిసెంబర్ 12:** గౌరవప్రదమైన వృత్తిలో కొనసాగి రాజకీయంగా పేరు ప్రఖ్యాతులు గాంచిన సిని నటుడు మాజీ రాజ్యసభ సభ్యులు మంచు మోహన్ బాబు పాత్రికేయుని పై చేసిన దాడిని ఖండిస్తూ కోరుట్ల జర్నలిస్ట్ సంఘాలు అఖిలపక్ష నాయకుల ఆధ్వర్యంలో గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘాలకు మద్దతుగా అఖిలపక్ష నాయకులు హాజరవగా బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం నుండి ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోహన్ బాబును తక్షణమే అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్షించాలని ఆయన కుటుంబంలో జరిగే విషయాలను ఇంట్లో పరిష్కరించుకోవాలి లేదా న్యాయస్థానంలో పరిష్కరించుకోవాలి కానీ రోడ్డుపై ఇంటి విషయాల ను ఇంట్లో పరిష్కరించుకోకుండా రోడ్డుకెక్కి మీడియా ప్రతినిధి అయిన అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న రంజిత్ అనే పాత్రికేయునిపై విచక్షణ రహితంగా దాడి చేయడం, పాత్రికేయులను అగౌరవపరుస్తూ భౌతిక దాడులకు పాల్పడుతూ



విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు సభ్య సమాజంలో జరగడం శోచనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు ముక్కెర చంద్రశేఖర్, చౌల నవీన్, గోడికే రాజు, ఆకుల మల్లికార్జున్ దొమ్మాటి అంజు గౌడ్, ఉరుమడ్ల శ్రీనివాస్ కతి రాజ్ శంకర్, సాజిద్, విజయ్ పాటిల్ సాయి కృష్ణ, దయా




మదన్, కట్టెకోల సురేష్, శ్రీనివాస్, అఖిలపక్ష నాయకులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఇందూరి సత్యం, పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ బారాస నాయకులు దారిశెట్టి రాజేష్, వన తడుపుల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నం అనిల్, నయీమ్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ జస్టిస్ షేమిం అక్తర్ కు వినతి పత్రం అందజేసిన మాదిగ సంక్షేమ సంఘం, రామవరం అంబేద్కర్ భవన్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 :** కొత్తగూడెం ఉమ్మడి ఖమ్మం జిల్లా కలెక్టరేట్ నందు ఈరోజు తేదీ డిసెంబర్ 12, 2024న ఎస్సీ వర్గీకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ షేమిం అక్తర్ కు సుప్రీంకోర్టు ఆగస్టు 01,2024 న సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ ఇచ్చిన తీర్పుకు అనుకూలంగా ఎస్సీ జనాభా నిష్పత్తి ప్రాతిపదికన ఎస్సీ లోని 59 కులాలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలలో రిజర్వేషన్లు కల్పించుటకు ఎస్సీ వర్గీకరణ కు అనుకూలంగా ఇచ్చిన తీర్పునే ఏకీభవిస్తూ వినతి పత్రం అందజేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం రామవరం మాదిగ సంక్షేమ సంఘం అంబేద్కర్ భవన్ జిల్లా అధ్య క్షుడు కోయడ వెంకన్న, చాట్ల హనుమంతరావు, కొత్తూరి మదనయ్య,సావిటి స్వామి, చెనిగారపు కుమారస్వామి, ఇండిగపల్లి శంకర్, సందీప్, బి.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వెటర్నరీ కళాశాలలో క్యాంపస్ రిక్రూట్మెంట్ ఈఏంఆర్ఐ ఆధ్వర్యంలో ఎంపిక



**కోరుట్ల టౌన్, డిసెంబర్ 12:** ఈ నెల 11,న కోరుట్ల వెటర్నరీ కళాశా లలో హైదారాబాద్ జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ 1962 మొబైల్ ఆంబులెన్స్ క్లినిక్ లలో వెటర్నరీ డాక్టర్లుగా విధులు నిర్వహించడానికి క్యాంపస్ రిక్రూట్మెంట్ చేపట్టింది. ఈ రిక్రూట్మెంట్ కు ఈఎంఆర్ఐ సంస్థ తరపున ప్రతినిధులుగా సంస్థకు చెందిన తెలంగాణా ప్రాజెక్టు హెడ్ డా.బా గీశ్ మిశ్రా, జగిత్యాల జిల్లా 108 సర్వీసుల మేనేజర్ వి.రాము పాల్గొన్నారు. కళాశాల తరపున ప్రతినిధులుగా ప్రొఫెసర్లు డా.నాగరాజు, ప్లేస్మెంట్ ఆఫీసర్ డా.రాధాక్రిష్ణ బృందం అభ్యర్థులకు ఇంటర్వ్యూలను నిర్వహించింది. ఈ క్యాంపస్ రిక్రూట్మెంట్ కు హాజరయిన కోరుట్ల,వరంగల్ వెటర్నరీ కళాశాలల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మొత్తం 49 మంది ఉద్యోగాలకు ఎంపికయినట్లు కళాశాల అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ డా.దాసరి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎంపికయిన విద్యార్థులను కళాశాల ప్రొఫెసర్లు మరియు భోదనేతర సిబ్బంది అభినందించారు.

## మహాలక్ష్మి పథకం కింద రూ 2500 పథకాన్ని అమలు పరచాలి

**10వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మునిగడప పద్మ.**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 12 :** కొత్తగూడెం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 500 రూ లకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మహిళలని సంతోషపరిచాయిప్రజా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఉన్నటువంటి ప్రతి ,పేద మధ్యతరగతి మహిళల అకౌంట్లోకి 2500 రూపాయలు వేస్తామన్న హామీని అమలు పరుస్తారని మహిళలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని 10వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రభుత్వాన్ని అన్నారు. గురువారం పదో వార్డులోని అంబేద్కర్ చమన్ లో జరిగిన భగత్ సింగ్, మదర్ తెరిసా మెప్మా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో అమలు చేస్తున్నటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత కరెంటు వల్ల మిగిలే మొత్తాన్ని మనమందరం పొదుపు చేసుకొని పొదుపు సంఘాల ద్వారా వారి ఒక మహిళగా మన కుటుంబ అభివృద్ధి కోసం మనమే పాటుపడాలని ఆమె సూచించారు. పిల్లల పై చదువులకు మెప్మా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అలాగే గత ఐదు సంవత్సరాల నుండి వితంతువులైన మహిళలకు, 58 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ,వికలాంగులకు కొత్త పెన్షన్లు మంజూరు కాక అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం ఎప్పుడు అంది స్తుందో అని ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజల యొక్క కోరికల కనుగుణంగా ప్రభుత్వం తక్షణమే పెన్షన్లు మంజూరు చేసి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మెప్మా సమావేశంలో మెప్మా సీ వో శాంత కుమార్, చంద్రశేఖర్, మదర్ తెరిసా ఆర్పి ఎం కవిత, క్లస్టర్ ఆర్పి షబానా, బానోతు సునీత, ఆసిఫా అన్ని గ్రూపుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళా జాత బృందం చే పెంచికల్ పెట్ కస్తూరిబా గాంధీ విద్యాలయంలో అవగాహన సదస్సు

**ఎస్సై కొమరయ్య ఆధ్వర్యంలో**





**పెంచికల్ పేట్ :డిసెంబర్ 12,**:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మరియు అడిషనల్ ఎస్పీ ప్రభాకర్ రావు పర్యవేక్షణలో పెంచికల్ పెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో కస్తూరిబా గాంధి పాఠశాలలో జిల్లా పోలీసు కళాబృందం వారు నూతన చట్టాలు,రోడ్డు ప్రమాదాలు మరియు ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలు, గంజాయి నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా ఎస్సై కొమురయ్య మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే వెంటనే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని, అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని, దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని కోరారు. పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం , పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు విద్యార్థులకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు,తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

ఈ కార్యక్రమంలో కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు ,ఎస్సై కొమురయ్య మరియు పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు రాంచందర్, , చంద్రశేఖర్,రజిత, సంఘవి, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది విధులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**జోగులాంబ గద్వాల, అల్లంపూర్ : డిసెంబర్ 12,**

:గద్వాల్ పట్టణ నైట్ పెట్రోలింగ్ , బ్లూ కోల్ట్స్, గస్తీ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు స్వయంగా వెళ్లి బుధవారం అర్ధ రాత్రి అకస్మిక తనిఖీలు చేశారు. అందులో భాగంగా గద్వాల్ పట్టణం లోని రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, కృష్ణ వేణి చౌక్, బీరెల్లి రోడ్డు, రైల్వే స్టేషన్, న్యూ హౌసింగ్ బోర్డు ప్రాంతాలలో తిరుగుతూ అక్కడి సిబ్బంది నిర్వహిస్తున్న గస్తీ, బ్లూ కోల్ట్స్ ,పెట్రోల్లింగ్, ఫుట్ పెట్రోలింగ్ విధులను అకస్మిక తనిఖి చేసి, వారు ఏ విధంగా విధులు నిర్వహిస్తున్నారు, రాత్రి సమయాలలో తిరిగే వారిని, వాహనాలను ఏలాంటి తనిఖీలు చేపడుతున్నారు, లాడ్జి లలో ఏలాంటి తనిఖీలు చేపడుతున్నారు,అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పాపిలాన్ డివైస్ ను ఉపయోగించి ఫ్రింగర్ ప్రింట్ తీసుకునే విధానాలను, పాయింట్ బుక్స్ విజిటింగ్ ను, ఫూట్ పెట్రోలింగ్ జరిగే తీరును పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ రాత్రి సమయాల్లో రోడ్ల




పై గాని, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పరిసరాలలో,కాలనీలలో తిరిగే వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని, అనుమానాస్పద%శీ% గా కనిపిస్తే తప్పనిసరిగా పాపిలాన్ డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్స్ తీసుకొని యాప్ లో చెక్ చెయ్యాలని సూచించారు. అలాగే రాత్రి సమయంలో ఇసుక, మోరం అక్రమ రవాణా పై దృష్టి పెట్టాలని, అనుమతి లేని వాటిని నైట్ డ్యూటీ అధికారులకు అప్పగించాలని ఆదేశించారు. రైల్వే స్టేషన్ ను సందర్శించి గస్తీ, ఫూట్ పెట్రోలింగ్ సిబ్బందిని ఆకస్మిక తనిఖీ చేశారు. రాత్రి 11 గంటల నుండి 3 గంటల సమయాల్లో ఎన్ని ట్రైన్స్ వస్తాయి, ఎంత మంది ప్రయాణికులు దిగడం, ఎక్కడం జరుగుతుంది, ట్రాక్ వెంబడి గస్తీ విధులు ఎలా నిర్వహిస్తున్నారు వంటి వివరాలు పరిశీలించి ప్రాపర్టీ నేరాల పకడ్బందీ నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తల పై నైటీ డ్యూటీ ఇంచార్జి అధికారి ధరూర్ ఎస్సై షుకూర్ కు పలు సూచనలు చేశారు. అనంతరం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేసి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని గస్తీ, బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ డ్యూటీలు నిర్వహించబడుతున్నాయి,ఎంత మంది డ్యూటీలలో అన్నారు, నైట్ వాచ్ డ్యూటీ అధికారులను తనిఖీ చేసి ఎస్సై కళ్యాణ్ కుమార్ కు పలు సూచనలు చేశారు.

## 16న చలో బిచ్కుంద మున్నూరు కాపు మహాసభ పోస్టర్ల ఆవిష్కరణ



**మద్నూర్: డిసెంబర్ 12,** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలో ఈ నెల 16న బండయ్యప్ప ఫంక్షన్ హాల్ లో జుక్కల్ నియోజకవర్గం మున్నూరు కాపు మహాసభ పోస్టర్లను మద్నూర్ మండల కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనంలో బిచ్కుంద మద్నూర్ మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ :- మున్నూరు కాపు నియోజకవర్గం స్థాయి మహాసభ విజయవంతానికి మద్నూర్ మండలం నుండి పెద్ద సంఖ్యలో మున్నూరు కాపులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్లను ఆవిష్కరణ కార్యక్రమంలో బిచ్కుంద మండల నాయకులు నాల్చార్ రాజు, శ్రీనివాస్,సోపన్ రావు, అశోక్ స్వామి, జుక్కల్ మండల పెద్ద ఏడ్గీ అస్పతి వార్ వినోద్, మద్నూర్ మండల మున్నూరు కాపు సంఘం నాయకులు డాక్టర్ బండి వార్ విజయ్, పాకల్ వార్ విజయ్, కర్ల సాయిలు, సందర్ వార్ హన్మండ్లు, తైదల్ వార్ రామ్ చందర్, తూమ్ వార్ గంగాధర్, తూమ్ వార్ రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాలూరు లో లికైన కుళాయి పైపు మురికి నీరుతో అనారోగ్యం



**పార్వతీపురం మన్యం జిల్లా,సాలూరు,డిసెంబరు 12,** :మున్సిపల్ అధికారులకు గమనిక.... మన సాలూరు పరిస్థితి ఈ మురికి కాలువలో కలుస్తున్న నీరు సాలూరు ప్రజలు తాగుతున్నారు ఈ ప్రాంతము మరి ఎక్కడో లేదు మున్సిపల్ ఆఫీస్ పక్కనే ఉంది. గత రెండు నెలలుగా ఈ వాటర్ లీక్ అవుతుంది పైపుల్లో మురికి నీరు కొళాయి నీరు కలిసిపోవడం జరుగుతుంది. అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించి సాలూరు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతారని ప్రజలు కోరుకుంటున్నారు.

## చాయ్ తాగినంత టైం కూడా దొరకలేదా.. సీఎం రేవంత్ రెడ్డిపై జోగు రామన్న ధ్వజం



**హైదరాబాద్ :** ఏడాది పాలన పూర్తయినా సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు, ఆశా వర్కర్ల సమస్య లను సీఎం రేవంత్‌రెడ్డి పట్టించుకున్న పాపాన పోవడంలేదని మాజీ మంత్రి జోగు రామన్న ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరా బాద్‌లోని తెలంగాణ భవన్‌లో జోగు రామన్న మాట్లాడుతూ.. సర్వశిక్షా అభి యాన్ ఉద్యోగుల సమస్యలను చాయ్ తాగినంత సేపట్లో పరిష్కరిస్తామని ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 365 రోజులు దాటినా చాయ్ తాగినంత సమయం ముఖ్యమంత్రికి దొరకలేదా? అని నిలదీశారు.సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు అన్ని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు చేస్తున్నారని జోగు రామన్న తెలిపారు. తమ డిమాండ్ల కోసం రోడ్డెకితే ఆశావర్కర్లను పోలీసులతో కొట్టించారని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లాలో మూసేసిన సిమెంట్ ఫ్యాక్టరీ తెరిపిస్తామని, ఆర్మూర్ నుంచి ఆదిలాబాద్‌కు రైల్వే లైన్ వేయిస్తామని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిందని గుర్తుచేశారు.

సిమెంట్ ఫ్యాక్టరీ ఎప్పుడు తెరిపిస్తారని ప్రశ్నించారు. బూటకపు హామీలెన్నో ఇచ్చి గద్దెనెకిన కాంగ్రెస్ పార్టీ వాటి అమలు దిశగా ప్రయ త్నాలే చేయడం లేదని మండిపడ్డారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో సీనియర్ నాయకులు పార్టీని విడిచివెళ్లినప్పటికీ బీఆర్‌ఎస్ బలం ఏమాత్రం చెక్కు చెదరలేదని జోగు రామన్న స్పష్టంచేశారు. ఆదిలాబాద్‌లో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించినట్టుగానే నిర్మల్, ఆసిఫాబాద్, మంచి ర్యాల జిల్లా కార్యకర్తల మీటింగ్‌లు త్వరలోనే నిర్వహిస్తామని చెప్పారు. ఆ సమావేశాలకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహ్వానించామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగియగానే జిల్లాలవారీగా కార్యకర్తల మీటింగ్‌లకు తాను హాజరవుతానని హామీ ఇచ్చిన కేటీఆర్‌కు కృతజ్ఞతలు చెప్పారు.

## పెద్ద స్పీడ్ బ్రేకర్ పైనుంచి వెళ్లిన స్కూటర్.. తర్వాత ఏం జరిగిందంటే?



**డెహ్రాడూన్:** వాహనాల వేగం నియంత్రణ కోసం రోడ్డుపై ఏర్పాటు చేసిన పెద్ద స్పీడ్ బ్రేకర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఆ స్పీడ్ బ్రేకర్‌పై నుంచి వెళ్లిన వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి. స్పీడ్‌గా వెళ్లిన ఒక స్కూటర్ ఎగిరిపడింది. దీంతో దానిని నడిపిన వ్యక్తి గాయపడ్డాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడి యాలో వైరల్ అయ్యింది. ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో ఈ సంఘటన జరిగింది. క్లాక్ టవర్ సమీపంలోని రోడ్డుపై భారీ సైజులో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేశారు. వాహన చోదకులను అప్రమత్తం చేసే సూచనలు కూడా లేవు. దీంతో వేగంగా వెళ్లే వాహనాలు గాల్లో ఎగురుతున్నాయి.కాగా, కొంచెం స్పీడ్‌తో వెళ్లిన ఒక స్కూటర్ ఊహించని విధంగా గాలిలోకి ఎగిరి పడింది. దీంతో స్కూటర్ నడిపిన వ్యక్తి గాయపడ్డాడు.

## నేరాల అదుపుకు నిఘా నేత్రాల దోహదం: ఎస్పీ యోగేష్ గౌతమ్ భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ



**నారాయణపేట: డిసెంబర్ 12 :**

నేరాల అదుపుకు నిఘా నేత్రాలు ఎంత గానో దోహదపడతాయని నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. భీష్మరాజ్ ఫౌం డేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రూ.6 లక్షల వ్యయంతో నారాయణపేట పట్ట ణంలో ఏర్పాటుచేసిన 20 సీసీ కెమెరాలను గురువారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను అదుపు చేసేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అడిగిన వెంటనే సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందించారు. అంతకుముందు ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డిని ఎస్పీ యోగేష్ గౌతమ్ శాలువతో సన్మానించారు.

అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి శాలువ, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా డీఎస్పీ ఎన్.లింగయ్య, నారాయణపేట సీఐ బి.శివశంకర్, ఎస్ఐ ఎ.వెంకటేశ్వర్లు తదితరులను ఫౌండేషన్ చైర్మన్, నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. పేదలను ఆదుకునేందుకు భీష్మరాజ్ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పీఈటీ సురేష్ కుమార్, అధ్యాపకులు మణిమాల, ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, బాలాజీ, గోపాల్, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, ఉమేష్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, సంతోష్, అభిషేక్ రెడ్డి, రమణ, అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధులపై దాడి చేసిన మోహన్ బాబు ను అరెస్టు చేయాలి

**ఏబిజెఎఫ్ కొమురంభీం జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ కుమార్ డిమాండ్**



**ఆసిఫాబాద్ డిసెంబర్ 12,**

కొమురంభీం, ఆసిఫాబాద్ జిల్లా అఖిల భారత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు జాడి దిలీప్ కుమార్మాట్లాడుతూ,మీడియా ప్రతినిధుల పై దాడి చేసిన సినీ నటుడు,మాజీ రాజ్యసభ సభ్యుడు మంచు మోహన్ బాబు ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలబ్రెటీ కుటుంబంలో సమస్యలు ఉన్నాయని వాటిని కవర్ చేయడానికి రావాలని మంచు మనోజ్ ఆహ్వానం మేరకు మీడియా ప్రతినిధుల మోహన్ బాబు ఇంటి పరిసరాలకు వెళ్లారు. దీంతో ఆగ్రహంతో టివి లోగో తో విలేకరి పై దాడి చేసి గాయపరిచాడు. మోహన్ బాబు నిర్వాహకం వల్ల టివి 9 విలేకరి రంజిత్ మొహం లో 3 ఎముకలు విరిగాయి. దీంతో రంజిత్ కు సర్జరీ జరిగింది. సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు తెలిపేందుకు మీడియా ప్రతినిధుల,ఆరాటపడతారు. అలాంటి వారి పై బహిరంగంగా దాడి చేయడం సిగ్గు చేటు. ఇటువంటి సంఘటనలు జరగకుండా తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నల్ల బ్యాడ్జీలతో అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



**చెన్నారావుపేట:12 డిసెంబర్**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,అమీనాబాద్ మోడల్ స్కూల్లో జీరో వన్ జీరో పద్దు ద్వారా ఉపాధ్యా యులకు జీతాలు వెంటనే చెల్లించాలని గురువారం పాఠశాల ఆవరణంలో నిరసన కార్యక్ర మాన్ని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ ద్వారా హెల్త్ కార్డులను అందించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ: హెల్త్ కార్డులు మరియు కారుణ్య నియామకాలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమీనాబాద్ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జి.సురేష్, ఎస్.మహేందర్, నల్లతీగల యాకయ్య, యాకూబ్, పి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందానిలో భగవద్గీతను మరాఠిలో అనువదించిన సందర్బంగా వేడుకలు



**బీజేపీ జిల్లా మోర్చారాష్ట్ర ప్రధాన కార్యదర్శి.కొట్నాక్ విజయకుమార్**

**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 12, :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకడి మండలం ఇందానీ గ్రామంలో భగవద్గీతను మరాఠీలో అనువదించిన రోజు సందర్భంగా సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహి ంచారు. భక్తి శ్రద్ధాలతో ఘనంగా జరుపు కున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఆసిఫాబాద్ నియో జకవర్గం ఇన్చార్జి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట్నాక విజయ్ కుమార్ హాజరయ్యారు ,గ్రామ పంచాయతీలోని గ్రామ పెద్దలు మహిళలు యువకులు చిన్నారులు అధికంగా హాజరై పండుగగా జరుపుకున్నారు.

## బెజ్జూర్ ఎంపీడీఓ కార్యాలయంలో అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం



**బెజ్జూర్ :డిసెంబర్ 12,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికలపై ఎంపీడీవో అధ్యక్షతన అఖిలపక్ష రాజకీయ పార్టీల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎంపీడీవో గౌరీ శంకర్ మండలంలోని గ్రామపంచాయతీలలో వార్డుల వారీగా బూతుల వివరాలను పోలింగ్ కేంద్రాలను వివరించారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాబితాను ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రచురించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి ,కాంగ్రెస్ వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం పై అవగాహన కార్యక్రమం

**సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్**



**ఆదిలాబాద్, బీంపూర్ : డిసెంబర్ 12,** :ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మం డలం బెల్సరి రాంపూర్ గ్రామంలో సమా చార హక్కు రక్షణ చట్టం – 2005 సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ ఆక్టివిస్టు, సమాచార హక్కు రక్షణ చట్టం – 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ 3 ప్రకారం దేశ పౌరులందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె (1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తుదారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారికలు సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, జిల్లా కమిటీ సభ్యులు సత్యనారాయణ, ఆర్టిఐ కార్యకర్త భూమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పి ఎంపీల వైద్యం వల్ల విద్యార్థిని మరణించింది అనడం కరెక్ట్కాదు



**కొమరం భీమ్ : డిసెంబర్ 12, :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆర్ఎంపి ,పి.ఎం .పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్ఎంపీ, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లానాయ కులు మాట్లాడుతు!గత కొద్ది రోజుల క్రితం అస్వ స్థతతో ఒక విద్యార్థిని మరణించిన కూడా ఇంతటి నిర్లక్ష్య ధోరణితో ఉండటం విడ్డూరం. ఆశ్రమ పాఠశాల విద్యార్థినిల ప్రాణాలపై లెక్కలేదు,పాఠశాలలో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు అస్వస్థతకు గురి అవుతున్నారు.విద్యార్థుల పరిస్థితి విషమంగా మారింది. ఈ విషయంలో వాంకిడి ఆశ్రమ పాఠశాల సిబ్బంది ఆర్ ఏం పి, పి ఏం పి లను తప్పు బట్టడం విడ్డురం.ఆర్ ఏం పి లు వైద్యం చేయడంతో విద్యా ర్థిని మరణించినదని పాఠ శాల సిబ్బంది అనడం ఎంతవరకు సమాజం అని మండిపడ్డారు.పాఠశాలలో ఏ ఒక్క విద్యార్థినికి ఏమై నా జరిగినా తర్వాత పరిణామాలు వేరే విధంగా ఉంటాయని ప్రభుత్వానికి హెచ్చరించారు.మరియు మొన్నటి రోజున ఆ పాఠ శాల యొక్క ఐదుగురు విద్యార్థినిలు అస్వస్థతకు గురయ్యారు.ఇక్కడే కాదు రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరి స్థితి దాపురించిందని అన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం చొరవ తీసుకుని రాష్ట్రములోని హాస్టల్ లను, పాఠశాలలను సందర్శించి తగు చర్యలు చేపట్టాలని ప్రభత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పదేళ్లుగా కుంట బడిన అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న నాగార్జునసాగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

**గుర్రంపోడు : డిసెంబర్:10 :** నాగార్జు నసాగర్ నియోజకవర్గంలో పదేళు ్లగా బి ఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కుంటు బడిన అభివృద్ధిని ఏడాది కాలంలోనే పరు గులు పెట్టిస్తున్నాడని గుర్రంపోడు మండల సీనియర్ నాయకులు తగుళ్ల యాద య్య,అన్నారు. బుధవారం గుర్రంపోడు మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా బి ఆర్ఎస్ నాయకులు బాగు పడ్డారు తప్ప నియోజకవర్గానికి ఏ మాత్రం బాగు చేయలేదని ఆయన అన్నారు. ఎమ్మెల్యే



గెలిచిన ఏడాది కాలంలోనే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినారు. విద్య- వైద్య వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యం ఇస్తు ముందుకు పోతున్నారు. పాత రోడ్లను మరమ్మత్తులు చేస్తూ, నూతన రోడ్ల నిర్మాణం చేపడుతూ రాష్ట్రంలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి నడిపిస్తున్నారని ఆయన అన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు రాబోయే స్థానిక సంస్థల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.

# సదరం క్యాంపులో సమయపాలన పాటించని ఈఎన్టీ వైద్యుడు మెమో జారీ చేసినా మారని తీరు

**కామారెడ్డి:డిసెంబర్ 12,** :ప్రభుత్వం అందించే ఆసరా పథకానికి సదరం క్యాంపులో ధృవ పత్రం ఉండాలి. దీనికి సంబంధించిన సదరం క్యాంపు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులు ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగానే పలు సంక్షేమ పథకాల అర్హత పొందడానికై అర్హతలు కలిగి ఉన్న వారు సదరం క్యాంపులో పాల్గొని సంబంధిత వైద్యులతో ధృవీకరణ పత్రం పొందుతారు. దీనికై బుధవారం సదరం క్యాంపులో కొందరు వయోవృద్ధులు పిల్లలు ఈఎన్టీ వైద్యుడు డాక్టర్ సంతోష్ కోసం దాదాపు రెండున్నర గంటల పాటు నిరీక్షిస్తూ అసహనానికి గురయ్యారు. వాస్తవానికి సదరం క్యాంపు ధృవీకరణ పత్రం కోసం ఆన్లైన్లో స్లాట్ బుకింగ్ లో ఉదయం 9 గంటలకే సమయం ఇచ్చారు. దానికనుగుణంగా సంబంధించిన రోగులు ఉదయం 9 కంటే అరగంట ముందు నుంచే ఈఎన్టీ వైద్యుడి కోసం వేచి చూస్తున్నారు. కానీ ఉదయం 10 గంటల 45 నిమిషాలు కావస్తున్నా సదరు ఆ వైద్యుడు రాకపోవడం గమనార్హం. ఈ



విషయమై సుపరిండెంట్ కు వివరణ కోరగా వెంటనే ఆమె తన ఛాంబర్లో ఆ వైద్యుడిని పిలిపించి అడుగగా నాకు ఈ వృత్తి కంటే నా వ్యక్తిగత పనులే ముఖ్యమని ఎమ్మెల్యే కు కానీ విలేకరులకు సమాధానం ఇచ్చేది లేదని ఏం చేసుకుంటారో చేసుకోండి అని చివరికి సుపరిండెంట్ కే సస్పెండ్ చేస్తారా చేస్కోండి అని చిటికె కొట్టుకుంటూ పోవడం సినిమా సీన్ లాగానే తలపించింది. ఆస్పత్రి ఉన్నత అధికారులకు వివరణ కోరగా గతంలో కూడా ఇట్టి డాక్టర్ పై సమయపాలన చేయకపోవడం వలన ఫిర్యాదులు రావడంతో మెమో జారీ చేయడం జరిగిందని గత నెల జీతం కూడా ఆపివేయబడిందని అయినా కూడా అతని ప్రవర్తనలో మార్పు లేదని తెలిపారు. కావున సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధి అయినటువంటి స్థానిక శాసన సభ్యుడు కాటేపల్లి వెంకట రమణారెడ్డి వెంటనే స్పందించి తక్షణమే ఇట్టి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బాధ్యతారహితమైన దురుసు స్వభావం కలిగినటువంటి సదరు ఈఎన్టీ వైద్యుడు సంతోష్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకొని భవిష్యత్తులో సుదూర ప్రాంతాల నుండి సదరం క్యాంపుకు వస్తున్నటువంటి వికలాంగులు వయోవృద్ధులు పిల్లలకు ఇబ్బంది కలగకుండా సకాలంలో వైద్యులు విధులకు హాజర య్యేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విన్నవిస్తున్నారు.

## గుర్రంపోడు మోడల్ స్కూల్ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం



**గుర్రంపోడు : డిసెంబర్:11** :గుర్రంపోడు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను గురువారం నిర్వహిం చా రు. మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు ఈనెల జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి 16 వ సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొంటారని ఎంపీడీవో మంజుల తెలిపారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ.. గ్రామస్థాయి యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసి వారిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం ఈ పోటీలు నిర్వ హి స్తుందని తెలిపారు. కార్యక్రమంలో , ఎస్సై మధు , ఎంఈవో యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల యాడ్స్ నిర్లక్ష్యం

**విలేకరుల కృషిని అవమానపరుస్తున్న తీరు మీడియా లేకపోతే మీరు ఉన్నది,ప్రజలకు ఏలా తెలుస్తుంది**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :డిసెంబర్ 12** :డిసెంబర్ రాగానే ప్రతి విలేకరి తన సంస్థకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో, రాజకీయ నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటాడు. సంస్థకు ఆర్థిక స్థిరత్వం తెచ్చేందుకు వారు చేసే ఈ కృషిని, రాజకీయ నాయకులు తమ నిర్లక్ష్య ధోరణితో అవమానపరుస్తున్నారు.తమ ప్రచారానికి ఫ్రీ సేవలు:సంవత్సరమంతా, జర్నలిస్టులు రాజకీయ నాయకుల కార్యక్రమాలను పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. అభివృద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలు, ప్రభుత్వ ప్రాజెక్టులువీటన్నింటినీ మీడియా ఎత్తిపొడుస్తుంది. కానీ డిసెంబర్ నెలలో యాడ్స్ కోసం అడిగితే, నాయకులు తమ స్వార్థమే ముందు పెట్టుకుని జర్నలిస్టుల్ని 'రేపు రా, మాపురా' అంటూ తిప్పడం మాత్రమే చేస్తారు.నిర్లక్ష్యపు ధోరణి:రాజకీయ నాయకులు పత్రికా స్వేచ్ఛను ఉపయోగించుకోవడంలో మాత్రం ముందుంటారు. కానీ, విలేకరుల నిస్వార్థ కృషికి గౌరవం ఇవ్వడం, సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో సహకరించడం పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చూపిస్తున్నారు. మేం సపోర్ట్ చేస్తాం అంటూ మాటలు చెబుతూ, ఆచరణలో మాత్రం తీరుతెన్నులు చూపడం లేదు.యాడ్స్ కోసం విలేకరుల ఆరాటం:ప్రతి విలేకరి డిసెంబర్ రాగానే యాడ్స్ కోసం తన ఆత్మగౌరవాన్ని పణంగా పెట్టి నాయకుల కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న వైనం చూస్తుంటే, రాజకీయ నాయకుల తీరుపై కోపం కట్టలు తెంచుతుంది. సంస్థలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో నడుస్తున్న జర్నలిస్టులపై ఈ విధమైన వ్యవహారం సరైనదా?నాయకులు తీరును మార్చుకోవాలి:రాజకీయ నాయకులు జర్నలిస్టుల కృషిని గౌరవించకపోతే, అది మరింత నిరాశ కలిగించే అంశంగా మారుతుంది. మీరెందుకు ఉన్నారు? మీ ప్రచారానికి మీరు బతిమాలే మీడియాను చివరికి తిరస్కరిస్తారా? అనే ప్రశ్నలు వారిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. జర్నలిస్టుల హక్కులకు గౌరవం ఇవ్వడం, వారి కృషికి సరైన ప్రతిఫలం ఇవ్వడం రాజకీయ నాయకుల బాధ్యత.""మీడియా లేకపోతే, మీరు ఉన్న మాటే ప్రజలకు ఎలా తెలుస్తుంది""?మీ నిర్ణయాలను గౌరవించే ముందు,మీ వైఖరిని మార్చుకోవడం రాజకీయ నాయకుల బాధ్యతగా ఉండాలి.

## మీడియ మిత్రునిపై దాడి చేసిన మంచు మోహన్ బాబును కఠినంగా శిక్షించాలి కంగ్టి జర్నలిస్టుల డిమాండ్

**కంగ్టి మండల కేంద్రంలో పత్రిక విలేకరులు నల బ్యాడ్జి తో నిరసన ర్యాలీ, డిప్యూటీ తాసిల్దార్ జుబేర్ కు వినతి పత్రం అందించిన పాత్రికేయులు**



**సంగారెడ్డి,కంగ్టి,డిసెంబర్ 12** : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో సీనియర్ పాత్రికేయుల ఆధ్వర్యంలో గురువారం నల్ల బ్యాడ్జి ధరించి నిరసన ర్యాలీ, నిర్వహించి డిప్యూటీ తాసిల్దార్ జుబేర్ ను వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా పాత్రికే యలు మాట్లాడుతూ సినీ నటుడు అయినా మంచు మోహన్ బాబు న్యూస్ కవర్ చేయడానికి వెళ్లినా టీవీ 9 మీడియ మిత్రునిపై దాడి చేయడం సరి కాదని అన్నారు. సర్వసభ్య సమాజంలో సెలబ్రిటీగా కొనసాగుతున్న మంచు కుటుంబం న్యూస్ కవర్ చేయడానికి వచ్చిన మీడియా మిత్రునిపై దాడికి తల పడడం హేయనీయమైన చర్య అని అన్నారు.ఇకపై జర్నలిస్టు మిత్రులపై దాడి కి పాల్పడిన వారిపై కఠిన తరమైన కేసులు నమోదు చేసి కఠినంగా ఇక్షించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.పాత్రికేయ మిత్రులకు,పోలీస్ అధికారులకు కల్పించిన చుట్టాలను పత్రికా విలేకరులకు కల్పించాలని సీనియర్ జర్నలిస్ట్ మిత్రులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి,ప్రవీణ్,సుదర్శన్ రావు,రమేష్,సంతోష్, విజయ్,సంగ్రామ్, సల్మాన్,మారుతి,రుస్తుం జలీల్,సాయిలు,షేక్ జలీల్,ఉదయ్ కుమార్, పాల్గొన్నారు.

## ఆర్బిఐ సహకారంతో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ



**వరంగల్ జిల్లా:12 డిసెంబర్** వరంగల్ జిల్లా,అలంఖానిపేట గ్రామపంచాయతీ ఆవరణంలో గురువారం శ్రీధరణి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా వారి సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, రైతులకు, వ్యాపా రులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూని యన్ బ్యాంక్ లీడ్ బ్యాంక్ ఎఫ్.ఎల్.సి వరంగల్ జిల్లా కౌన్సిలర్ భాస్కర చారి మాట్లాడుతూ: అందరు ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన మరియు ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన పథకాల పైన పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.అనంతరం ఐ.ఓ.బి. బ్యాంక్ ఆర్.డి.ఓ. రమేష్, చైర్మన్ శోభారాణి మాట్లాడుతు: సైబర్ మోసాల పట్ల ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గుర్తుపెట్టుకోవాలని మరియు డబ్బు సంపాదించుకోవడం ఎంత ముఖ్యమో, దాచుకోవడం ఎంత ముఖ్యమో, కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యమని బ్యాంకు సంబంధిత ఓటీపీ, పిన్ మరియు వ్యక్తిగత అకౌంట్ వివరాలు ఎవరితోనూ పంచుకోవద్దని, లింకులను నొక్కడం ఫార్వర్డ్ చేయడము చెయ్యకూడదని, సోషల్ మీడియాలో వ్యక్తిగత పోస్టులు పెట్టేముందు చాలా వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులు గోల్డెన్ అవర్ ని గుర్తుకు చేసుకొని వెంటనే 1930 నెంబర్ కి ఉచితంగానె కాల్ చేసి న్యాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మధు, మాజీ వైస్ ఎం.పి.పి. శ్రీనివాస్ మరియు సంస్థ ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈదునూరి రమేష్, ప్రాజెక్ట్ కోర్డినేటర్.ముబీన్ ఖాన్, అనిత, సావిత్రి, రవీందర్, రంజిత్, సంస్థ ఫీల్డ్ అఫీసర్స్ సౌజన్య, కీర్తన, కళాకారులు సాంబరాజు, రాజేందర్, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, యువకులు, వ్యాపారులు మరియు బ్యాంక్ ఖాతా దారులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం -2005 బోర్డు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలి - దబ్బటి శేఖర్



**చౌటుప్పల్ : డిసెంబర్ 12,** సమాచార హక్కు చట్టం-2005 బోర్డు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ముఖంగా అధికారులకు విజ్ఞప్తి తెలిపారు. గ్రామం , మండలం ,డివిజన్ , జిల్లా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఏర్పాటు చేయాలని, సమాచార హక్కు చట్టం -2005 బోర్డు ఏర్పాటు చేయని కార్యాలయలలో అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**జోగులాంబ గద్వాల, అల్లంపూర్: డిసెంబర్ 12,** మానవపాడు మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలను అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు గురువారం ఉపాధ్యాయులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు క్రీడలపై శిక్షణ పొంది జిల్లా రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకునే అవకాశం ఉన్నది. కావున విద్యార్థులు క్రీడల పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని విద్యార్థులకు ఎమ్మెల్యే సూచించారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వివిధ పాఠశాలల క్రీడా విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయుడు ను ఉపాధ్యాయులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు. విద్యార్థులు .పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయం ప్రత్యేకత

లోకంలో దీపాలకాంతులు వెలగడానికి దుష్టసంహారం రూపంలో చీకట్లు పారదోలే గొప్ప ప్రయత్నం జరిగింది. ఆ ప్రయత్నంలో ప్రధాన భూమిక సత్యభామదే. అందుకే... దీపావళి పండుగలో ప్రధాన పాత్ర సత్యభామదే. ఈ కథనంలో కృష్ణుది సపోర్టింగ్ పాత్ర మాత్రమే. నరకాసుర వధ జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని దీపకాంతులతో ఆనందంగా నిర్వహించుకునే ఈ వేడుక అందరికీ తెలిసిందే. అయితే అంత గొప్ప మహిళకు ఆలయం ఎక్కడైనా ఉందా?... ఉంది.


కార్వేటి నగరం ఆలయ ముఖద్వారం

అనంతపురం జిల్లా మడకశిర సమీపాన కృష్ణుని విగ్రహంతోపాటు సత్యభామ విగ్రహం కూడా ఉంది. ఇక్కడ కృష్ణాష్టమి వేడుకల కంటే మిన్నగా దీపావళి వేడుకలు జరుగుతాయి. అలాగే చిత్తూరు జిల్లా కార్వేటి నగరంలో కృష్ణుడితోపాటు సత్యభామ పూజలందుకుంటోంది. ధీర వనిత సత్యభామను పూజలందుకునే పౌరాణిక పాత్రగా గౌరవించింది మన సంస్కృతి. ఈ పండుగలో సత్యభామది నాయిక పాత్ర అయితే ప్రతినాయక పాత్ర నరకాసురుడిది. నరకాసురుడికి ఆలయం లేదు కానీ, అస్సాంలో నరకాసురుడు కట్టించిన ఆలయం ఉంది. అది గువాహటిలోని కామాఖ్య ఆలయం. చిత్తూరు జిల్లా, కార్వేటి నగరంలో సత్యభామసమేత వేణుగోపాల స్వామి ఆలయానికి ఓ విశిష్టత ఉంది. తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారితో పూజ లందుకొంటున్న రుక్మిణి, సత్యభామ, వేణుగోపాలస్వామి మూర్తులను కార్వేటి నగరానికి తెప్పించి వైఖానసులచే ప్రతిష్ఠించినట్లు పురాణ కథనం. ఆకాశరాజు వంశానికి చెందిన నారాయణరాజుకు సంతానం లేకపోవడంతో తపస్సు చేసినట్లు, అదే వంశానికి చెందిన వెంకట పెరుమాళ రాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం. ఈ ఆలయంలో శిల్పనైపుణ్యం అద్భుతంగా ఉంటుంది. ఆలయంలో


రాణి మహల్

మకరతోరణం, రుక్మిణి, సత్యభామ సమేత వేణుగో పాలస్వామి విగ్రహాలను ఏకశిలతో రూపొందించడం విశేషం. గాలి గోపురానికి ఎదురుగా ఉన్న 105 అడుగుల ధ్వజస్తంభం ఏకశిల నిర్మితం.

### 14 ఎకరాల పుష్కరిణి

ఈ ప్రాంతాన్ని 19వ శతాబ్దంలో తీవ్రమైన కరువుపీడించింది. అప్పుడు ప్రజలను కాపాడేందుకు కార్వేటినగరం సంస్థానధీశుడు వెంకట పెరుమాళ్ రాజు 14 ఎకరాల విస్తీర్ణంలో స్కంధపుష్కరిణిని నిర్మించాడు. ఏ దిక్కు నుంచి చూసినా నీటి మట్టం సమాంతరంగా కనిపించడం దీని


స్కంద పుష్కరిణి

నిర్మాణ విశిష్టత. పుష్కరిణి మెట్ల మీద దేవతామూర్తులు, సర్పాలు, శృంగార శిల్పాలు నాటి శిల్పకళకు ప్రతిబింబిస్తున్నాయి. పుష్కరిణి కోసం పని చేసిన వారికి వెంకట పెరుమాళ్ రాజు స్వయంగా దోసిళ్లతో నాణేలను ఇచ్చారని స్థానిక కథనం. ఇక్కడి చెరువుకు ఓ ప్రత్యేకత ఉంది. ఈ చెరువు నుంచి ఏడు బావులకు నీరు సరఫరా అవుతుంది. ఏడు బావుల నుంచి స్కంద పుష్కరిణికి చేరుతుంది. కార్వేటి నగరంలో చూసి తీరాల్సిన మరో నిర్మాణం రాణి మహల్ (అద్దాల మహల్). ఈ మహల్ నిర్మాణంలో కోడిగుడ్డు సొన ఉపయోగించిన కారణంగా


రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల ఆలయం

ఇప్పటికీ పటిష్టంగా ఉండడంతోపాటు నీటితో తుడిస్తే గోడలు అద్దంలా మెరుస్తుంటాయి. అందుకే దీనికి అద్దాల మహల్ అనే పేరు వచ్చింది. ఏపీ టూరిజం నిర్వహించే ప్యాకేజ్ టూర్‌లో తిరుమలతోపాటు చంద్రగిరి, నారాయణవనం, నాగులాపురం, కార్వేటి నగరం ఉంటాయి.


ఏకశిల ధ్వజస్తంభం

## బరువు తగ్గాలని బ్రేక్‌ఫాస్ట్ మానేస్తున్నారా.. అయితే..

ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడంతోపాటు, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల తీవ్రమైన అనారోగ్య పరిస్థితులు తలెత్తే ప్రమాదం తగ్గుతుంది. అధిక బరువు... టైప్ 2 డయాబెటిస్, కొన్ని క్యాన్సర్లు, గుండె జబ్బులు వంటి అనారోగ్య పరిస్థితులకు దారితీస్తుంది.



అలాగే, తక్కువ బరువు ఉండటం కూడా ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఆరోగ్యకరమైన, సమతుల్య ఆహారం తీసుకోవడం తగినంత బరువుతో ఆరోగ్యకరంగా జీవించడానికి సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను ఎంత చిన్న వయసులో ఆరంభిస్తే అంత మంచిది. అయితే, అలా ఆరంభించలేకపోయినందుకు విచారించవద్దు. మీరు ఇప్పుడు నలభైలలో ఉన్నారనుకోండి, ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లను, జీవన శైలిని ఇప్పటినుంచి ఆరంభించినా, కనీసం అయిదారేళ్లకుపైగా జీవితకాలాన్ని పొడిగించుకోవచ్చు. అదే అరవైలలో అయితే నాలుగయిదేళ్లు అదనంగా ఆరోగ్యకరంగా జీవించవచ్చు. అన్నిటికన్నా ముఖ్యంగా గుర్తుంచుకోవలసిన విషయం ఆరోగ్యకరమైన ఆహారంతోపాటు ఆరోగ్యకరమైన ఆలోచనలు కూడా అలవరచుకోవాలి. సానుకూలమైన ఆలోచనలు, స్వచ్ఛమైన గాలి, నీరు, వాతావరణం కూడా అవసరం. కనీసం ఇప్పుడైనా, ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకుంటే జీవిత కాలాన్ని పొడిగించుకుని ఆరోగ్యంగా... ఆనందంగా జీవించవచ్చు.

అల్పాహారం మానద్దు కొంతమంది అల్పాహారం తినడం తగ్గిస్తే బరువు తగ్గుతామని భావిస్తారు. కానీ ఫైబర్ అధికంగా ఉండే ఆరోగ్యకరమైన అల్పాహారం సమతుల్య ఆహారంలో భాగం అవుతుంది. మంచి ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను పొందడానికి సహాయపడుతుంది కాబట్టి బ్రేక్‌ఫాస్ట్‌కు బ్రేక్ వేయకూడదు.

తక్కువ ఉప్పు... తక్కువ ముప్పు! ఎక్కువ ఉప్పు తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె వ్యాధులకు దారితీస్తుంది కాబట్టి రుచి కోసం అదనపు ఉప్పును తీసుకోవడం తగ్గించాలి.

## ఈ నౌకకు ఇంధనం అక్కరలేదట! కేవలం గాలితోనే...

చిన్న చిన్న పడవలైతే గాలివాలుకు అలా ముందుకు సాగిపోతాయి గాని, భారీ నౌకలు సముద్రంలో ముందుకు సాగాలంటే ఇంధనం కావాలి కదా! కేవలం గాలితో ఇంత పెద్ద నౌక సముద్రంలో ఎలా ప్రయాణం సాగించగలుగుతుందనేగా మీ అనుమానం? ఇందులో అణుమాత్రమైనా అనుమానానికి ఆస్కారం లేదు. ఫొటోలో కనిపిస్తున్న ఈ నౌక పూర్తిగా గాలి ఆధారంగానే నడుస్తుంది. కెనడాకు చెందిన 'కేఫ్ విలియమ్' తన అంతర్జాతీయ కాఫీ రవాణా కోసం ప్రత్యేకంగా తయారు చేయించుకున్న ఈ నౌక పూర్తిగా పవనశక్తినే ఇంధనంగా మార్చుకుని, సముద్రంలో ప్రయాణిస్తుంది. 'కేఫ్ విలియమ్' కోసం 'సెయిల్ కార్గో' సంస్థ ఈ నౌకను ప్రత్యేకంగా రూపొందించింది. ఈ నౌక 2023లో తొలి సముద్రయానం చేయనుంది.




## ప్రకృతే నేస్తం.. ప్రకృతే పరమాత్మ..!

చిన్న..చిన్న మొక్కలే ఓ పెద్ద వనం అవుతుంది. మనం నాటిన మొక్కే మనకు నీడను ఇస్తుంది, ప్రాణ వాయువు ఇస్తుంది. మానవ జీవితంలో మనం చేయాల్సిన ముఖ్య విధానం ప్రకృతి పరిరక్షణ. ప్రకృతి అనేది భగవంతుడే ఏర్పరచిన ఓ అద్భుత సంపద. దాన్ని వినాశనానికి గురి చేయకుండా ప్రకృతి పట్ల అర్థవంతంగా నడచుకో అనే సందేశాన్ని ప్రతి వారు గ్రహించాలి. అప్పుడే ప్రకృతికి పరమార్థం ఇచ్చినట్లు అవుతుంది.




ఈ ప్రకృతి ఏర్పడటమే ఓ విచిత్రం. చెట్లు, చేమలు, వివిధ జంతువులు, విహంగాలు, నదులు, పర్వతాలు... ఇవన్నీ ఎవరి సృష్టి అని ప్రశ్నించుకుంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. సృష్టికర్త ఆజ్ఞ వలన ఈ సృష్టి ఏర్పడింది. సృష్టిని నిర్మించింది ఆ పరమాత్మనే అనే మాట వినిపిస్తుంది. పరమాత్మ ప్రకృతికి ప్రాణం పోస్తే, పరమాత్మ ద్వారా సృష్టించబడిన మానవుడు నేడు ప్రకృతి వినాశనానికి కారకుడు అవుతున్నాడు. స్వేచ్ఛగా చెట్లు నరకడం, అనువుగాని చోట్ల నిర్మాణాలు చేయడం, పర్యావరణానికి విఘాతం కలిగించే కలుషిత కర్మాగారాలు స్థాపించడం వంటి వాటి వలన ప్రకృతి పాడవుతున్నది. మానవుడు తన స్వలాభాలను చూసుకుంటున్నాడే గాని పదిమందికి ఉపయోగపడే ప్రకృతికి ప్రాణం పోయాలి అనే విషయం మరచి నట్లు ఉన్నాడు. విచ్చలవిడిగా వ్యర్థ పదార్థాలను ధరణిపై వేసి ప్రకృతి నిరోధానికి పరోక్షంగా కారకుడు అవుతున్నాడు. ప్రకృతి అనేది ఓ దైవం అనే మాటను విస్మరిస్తున్నాడు. పచ్చని ప్రకృతిని ఓ క్షణం పరిశీలిస్తే మనసు ఆనందంతో నిండిపోతుంది. ప్రకృతిలోని పక్షుల కిల.. కిల రావాలు, పారే సెలయేర్లు, శబ్దం చేసే పాల పొంగులాంటి జలపాతాలు, అందంగా పేర్చినట్లు ఉండే పర్వత శ్రేణులు చూస్తుంటేనే ఓ మధురానుభూతికి లోనవుతాం. రోజు కొంత సేపు ప్రకృతిలో విహరిస్తే మనం పొందే అనుభూతే వేరు. అయితే నేడు చాలామంది వాకింగ్ వంకతో ప్రకృతిని ఆస్వాదిస్తామంటారే కానీ వాళ్ళు ఆస్వాదించేది అంతా వాళ్ళ చెవులలో పెట్టుకుని వినే పాటలే. ఈరోజుల్లో ఎక్కడ చూసినా ఇయర్ ఫోన్లు పెట్టుకునే వారే కనిపిస్తారు. వాళ్ళు ఏమి ఆస్వాదిస్తున్నారో, ఏమి వింటున్నారో అర్థం కాదు. మనం ప్రయాణిస్తున్నప్పుడు కనపడే చెట్టు, చేమ చూడటం వలన ఓ ఆనందం కలుగుతుంది. ఈ విశ్వంలో జరిగే కార్యాలు అన్నీ ప్రకృతి వల్లనే జరుగుతూ ఉంటాయి. కానీ అహంకారం, గర్వం కారణం మూలంగా మనిషి మాత్రం తానే అన్నిటికీ కర్తనని, మూలం తానేననీ, తన ప్రయోజకత్వం వల్లనే అన్ని కార్యాలు జరుగుతున్నాయని భావిస్తూ ఉంటాడు. ఏ వ్యక్తి అయినా 'నేను చేస్తున్నాను' అనుకోకపోతే ఏ పనినీ చేయలేడు. చిక్కు అంతా ఎక్కడ వస్తుందీ... అంటే సమస్తం నేను చేస్తున్నాను. నా వల్లే అన్నీ జరుగుతున్నాయి అని అహంకార పూరితుడిగా మారినప్పుడే. అప్పుడే వ్యక్తి పతనపు అంచులకు ప్రయాణం సాగిస్తున్నాడని తెలుసుకోవాలి. ఇటువంటి అహంకారం మానవుణ్ణి కిందకు లాగుతుంది. సత్వ రజస్తమోగుణాలతో కూడిన ఈ ప్రకృతిని అధిగమించడం కష్టం. ఈ సువిశాల విశ్వమంతా చాలా వరకు అన్ని కార్యాలు ప్రకృతి పర్యవేక్షణలోనే జరిగిపోతూ ఉంటాయి. భూమిలో విత్తనం వేసి నీళ్ళు పోయాడమే మనం చేయగలిగేది. కాని ఆ విత్తనం నుండి మొలక రావడం, మొక్క పెరగడం, అది కిరణ జన్య సంయోగ క్రియ ద్వారా సూర్యుని నుండి ఆహారం స్వీకరించడం మొదలగు అన్ని క్రియలలో వ్యక్తి ఏమి చేయగలుగుతున్నాడో అని బేరీజు వేసుకుంటే విశ్వంలో జరిగే ప్రతి క్రియలో ప్రకృతి పాత్ర మిక్కుటం. తల్లి గర్భంలో ఫలదీకరణ చెందిన జీవి ఎన్ని మార్పులకు గురవుతుందో సరిగ్గా ఆచి తూచగలిగే జ్ఞానం, విజ్ఞానం మనకు ఇప్పటికీ అందుబాటులో లేదు. ఇది కేవలం ప్రకృతి ద్వారానే సాధ్యం. ఇంతటి మహత్తర కార్యం ప్రకృతి వలననే జరుగుతుండగా మనిషి 'నేనే కర్తను' అని అహంకరించడం ఏ మాత్రం సబబు? ఎప్పుడైతే నేనే అని అనుకుంటున్నాడో అప్పుడే నాది... నాదే అనే మమకారం మొదలవుతుంది. ఈ 'అహం', 'మమ' అనే రెండు భావాలే ఇరువైపులా నుండి వ్యక్తిని పతనం వైపుకు నెడతాయి. అహంతో నేనే కర్తను అని భావించుకుంటూ తమ పతనానికి తానే గోతిని తవ్వుకుంటూ ఉంటారు కనుక ఈ సృష్టిలో ఏది జరిగినా అంతా ప్రకృతి మయమనే, ప్రకృతే సర్వం, సర్వం ప్రకృతే అని భావించవలసి వస్తుంది. అందమైన ప్రకృతిని వీక్షించడం అంటే ఆ భగవంతుని చూడటమే. ప్రకృతికి మనం ఎంత దగ్గర అవుతామో అంత భగవంతునికి దగ్గర అయినట్లు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క ను నాటి దాని ఆవశ్యకతను తెలియజేస్తే మొక్కలు పట్ల అభిరుచి పెరుగుతుంది. విద్యార్థులలో కూడా ప్రకృతి అంటే జిజ్ఞాస కలుగుతుంది.

కనుమ ఎల్లారెడ్డి, పౌరశాస్త్ర ఉపన్యాసకులు.

## 137 టన్నుల బండ రాయి..

### పిల్లలు కూడా సింపుల్‌గా జరపగలరు.. కారణం తెలుసా?

తన చిటికెన వేలితో కృష్ణుడు గోవర్ధన గిరిని ఎత్తినట్లు.. మీరు కూడా వంద టన్నుల బరువైన ఓ బండరాయిని కదిలించగలరు. ఆశ్చర్యపోనక్కర్లేదు.. ఫ్యాక్టే ఇది. ఫ్రాన్స్‌లోని హుయెల్‌గోట్ అడవిలో 'షేకింగ్ రాక్' పేరుతో ఓ బండరాయి ఉంది. ఏడు మీటర్ల పొడవు, 137 టన్నుల బరువైన ఈ రాయిని ఈ మధ్యనే శాస్త్రవేత్తలు గుర్తించి, ఓ ఆశ్చర్యకరమైన విషయాన్ని కనుగొన్నారు.. ఈ రాయిని కదిలించడానికి కండలు తిరిగిన శరీరం ఉండాల్సిన పనిలేదు.. పిల్లలు కూడా కదలించవచ్చు అని. కేవలం రాయి ఉండే కోణం, ప్రదేశం కారణంగానే ఇది సాధ్యమవుతోందని, అడవి నుంచి బయటకు తీసుకొస్తే ఆ ప్రత్యేకత పోతుందని బండరాయిని అక్కడే ఉంచారు. అప్పటి నుంచి రోజూ ఈ రాయిని చూడ్డానికి ఎంతోమంది వస్తున్నారు. మ్యాజిక్ చేసేవారు చిన్న చిన్న లాజిక్స్ ఉపయోగించి అసాధ్యాన్ని సుసాధ్యంగా భ్రమింప చేస్తున్నట్లు... మీరెప్పుడైనా ఫ్రాన్స్‌కు ప్రయాణమైతే అ అడవికి వెళ్లి చిన్న లాజిక్‌ను వాడి ఆ బండరాయిని కదిలించి ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపచేసుకోండి.





## మగువల మనసు దోచుకుంటున్న 'తంగ్కా' డిజైన్


జానపదుల కళారూపాల్లో ఆత్మ ఉంటుంది. బౌద్ధ కళలో ఆధ్యాత్మికత కూడా తోడవుతుంది. వేడుకలకు కాంతిమంతమైన రంగుల రంగేళీ జతగా చేరుతుంది. వీటి మేళవింపుతో చేసే పెయింటింగ్.. దారపు పోగులతో అల్లే అల్లికలు.. అద్దకం పనితనం.. ముత్యాల అలంకరణ.. గోటా ఆప్లిక్ వర్క్‌ల మెరుపుదనం అన్నీ ఈ డిజైన్లలో చూపితే అవి శీతాకాలపు ఫ్యాషన్‌గా ఇలా మన కళ్లముందు నిలుస్తాయి.

జానపద కళల వేడుకకు వేదికైన ఫ్యాషన్ హౌజ్ 'సౌంద్' విడుదల చేసిన కలెక్షన్ ఇది. సంప్రదాయ ఎంబ్రాయిడరీలు, మోటిఫ్‌లు, చేతితో చేసిన ఇతర అలంకరణలు, డిజిటల్ ప్రింట్లు ఈ డిజైన్లకు పండగల కళను తీసుకు వచ్చాయి. దుపట్టా, అనార్కలీ, లాంగ్ కుర్తా, చీర కొంగు.. బౌద్ధ కళకు కాన్వాస్‌లు అవుతున్నాయి. వీటికి దేశమంతటా గల జానపద సంస్కృతిని ప్రతిఫలింపజేసే ఎంబ్రాయిడరీ, కచ్ వర్క్, గోటా పట్టీ, టాజిల్స్.. వంటి హంగులు అమరితే ఈ సీజన్‌ని మరింత కాంతిమంతంగా మార్చేస్తాయి. 'తంగ్కా' అనేది టిబెటన్ బౌద్ధ కళ. ఈ నమూనాలతో కనువిందు చేసే డిజైన్లు ఇప్పుడు అంతటా మగువలను ఆకట్టుకుంటున్నాయి.



# ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేసేవారి కోసం కొత్త ఫీచర్.. మీ క్రియేటివిటీ అంతా చూపించొచ్చు

ప్రముఖ ఫోటో-వీడియో షేరింగ్ ప్లాట్‌ఫామ్ ఇన్‌స్టాగ్రామ్ ఇటీవల కస్టమర్ల కోసం ఫీచర్‌ను అప్‌డేట్ చేసింది. దీనికి ట్రయల్ రీల్స్ అని పేరు పెట్టారు. క్రియేటర్లు తమ వీడియో ఆలోచనలను గతంలో కంటే సులభంగా క్రియేటివిటీగా చేసేందుకు, కొత్త కంటెంట్‌ను సృష్టించడానికి ఈ ఫీచర్ అవకాశం ఇస్తుంది. ఈ ఫీచర్ గురించి వివరంగా తెలుసుకుందాం.ట్రయల్ రీల్స్ అనేది రీల్స్ సృష్టించడానికి మీకు ప్రైవేట్ స్పేస్ ఇచ్చే ఫీచర్. ఇక్కడ మీరు కొత్త ఫిల్టర్లు, ఎఫెక్ట్స్, మ్యూజిక్ ఉపయోగించి వివిధ రకాల వీడియోలను క్రియేట్ చేయవచ్చు. ఈ వీడియోలను మీరు మాత్రమే చూడగలరు. ఒకవేళ కావాలనుకుంటే వాటిని మీ సన్నిహిత స్నేహితులతో పంచుకోవచ్చు.మీ క్రియేటివిటీని ప్రయత్నించే అవకాశాన్ని ట్రయల్ రీల్స్ అందిస్తుంది. వివిధ రకాల కంటెంట్‌ను సృష్టించవచ్చు. మీ ఫాలోవర్లు ఏ కంటెంట్‌ను ఎక్కువగా ఇష్టపడతారో చూడవచ్చు. అదేవిధంగా




వీడియో ఎడిటింగ్, క్రియేటివిటీకీ కొత్త మార్గాలను నేర్చుకోవడానికి ట్రయల్ రీల్స్ సహాయపడుతుంది. వివిధ రకాల ఎఫెక్ట్స్ ఉపయోగించడం ద్వారా వీడియోలను మరింత అట్రాక్ట్ చేసేలా చేయవచ్చు.ట్రయల్ రీల్స్‌ను సన్నిహితులతో షేర్ చేయవచ్చు. వారి ఫీడ్ బ్యాక్ కూడా పొందవచ్చు. ఏ రకమైన కంటెంట్ క్రియేట్ చేస్తున్నారో దానిని ఎలా మెరుగుపరచవచ్చో అర్థం చేసుకోవడానికి ఇది ఉపయోగపడుతుంది. ట్రయల్ రీల్స్‌లో వివిధ రకాల వీడియోలను క్రియేట్ చేస్తే మీ కాన్ఫిడెన్స్ పెరుగుతుంది. ఇది ఇన్‌స్టాగ్రామ్ మరింత కొత్త కంటెంట్‌ను సృష్టించడానికి అనుమతిస్తుంది.ట్రయల్ రీల్స్ ఫీచర్ ఉపయోగించడం చాలా సులభం. ఇన్‌స్టాగ్రామ్ యాప్ ఓపెన్ చేసి రీల్స్ క్రియేట్ చేసే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి. ట్రయల్ రీల్స్ సృష్టించగల కొత్త ఆప్షన్ కనిపిస్తుంది. ఇన్‌స్టాగ్రామ్ కొత్త ఫిల్టర్లు, ఎఫెక్ట్స్ ఇక్కడ ఉపయోగించుకోవచ్చు. మీరు మీ వీడియోలో వివిధ రకాల మ్యూజిక్ వాడుకోవచ్చు. ఒకవేళ ఈ ఫీచర్ రాకపోతే యాప్‌ను లేటెస్ట్ వెర్షన్‌కు అప్‌డేట్ చేయాల్సి ఉంటుంది. లేదంటే మరికొంత కాలం వెయిట్ చేయాలి.

# మీ భార్యతో కలిసి ఈ అకౌంట్ ఓపెన్ చేయండి.. రూ.5 లక్షలపైన సంపాదించండి!

డబ్బును సురక్షితంగా పెట్టుబడి పెట్టాలంటే పోస్ట్ ఆఫీస్ ఎంఐఎస్ స్కీమ్ బెటర్ ఆప్షన్. పోస్టాఫీసులో సూపర్‌హిట్ పథకం ఇది. ఇంట్లో కూర్చొని రూ. 5,55,000 వరకు సంపాదించవచ్చు. పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్‌లో డబ్బు పూర్తిగా సురక్షితం, నెలవారీ వడ్డీ ఆదాయాన్ని కూడా పొందుతారు. సమీపంలోని పోస్టాఫీసులో ఎంఐఎస్ ఖాతాను ఓపెన్ చేయవచ్చు. ఖాతాను ఒంటరిగా, ఉమ్మడిగా తెరవవచ్చు. మీరు మీ భార్య పేరు మీద ఈ ఖాతాను ఓపెన్ చేయండి. లేదంటో ఆమెతో కలిసి మీరు కూడా జాయింట్ ఖాతను తెరిస్తే.. డిపాజిట్ పరిమితి పెంచుకోవచ్చు. దీంతో మరికొన్ని ప్రయోజనాలు దక్కుతాయి.పోస్ట్ ఆఫీస్ మంత్లీ సేవింగ్స్ స్కీమ్ అనేది డిపాజిట్ స్కీమ్. ఇందులో డిపాజిట్ చేసిన మొత్తంపై ప్రతి నెలా ఆదాయం అందుతుంది. పోస్టాఫీసు సేవింగ్స్ ఖాతాలో ప్రతి నెలా ఖాతాపై వడ్డీ వస్తుంది. 5 సంవత్సరాల తర్వాత మీ డిపాజిట్ మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చు.ఈ పథకంలో సింగిల్,



జాయింట్ ఖాతాను తెరవవచ్చు. ఇద్దరు లేదా ముగ్గురు కలిసి ఉమ్మడి ఖాతాను ఓపెన్ చేసుకోవచ్చు. ఒకే ఖాతాలో 9 లక్షల రూపాయల వరకు, జాయింట్ ఖాతాలో 15 లక్షల రూపాయల వరకు జమ చేయవచ్చు. ఎక్కువ జమచేస్తే ఆదాయం ఎక్కువగా ఉంటుంది. మీరు, మీ భార్య కలిసి ఈ ఖాతాను తెరిస్తే కేవలం వడ్డీతో 5 లక్షల కంటే ఎక్కువ సంపాదించవచ్చు.పోస్ట్ ఆఫీస్ మంత్లీ సేవింగ్స్ స్కీమ్ 7.4 శాతం వడ్డీని అందిస్తోంది. అందులో రూ.15 లక్షలు జాయింట్ ఖాతాలో డిపాజిట్ చేస్తే 7.4 శాతం వడ్డీతో ప్రతి నెలా రూ.9,250 వస్తుంది. ఈ విధంగా ఏడాదికి రూ.1,11,000 ఆదాయం గ్యారెంటీగా ఉంటుంది. 1,11,000 5,55,000 ఈ విధంగా మీరిద్దరూ 5 సంవత్సరాలలో రూ.5,55,000 వడ్డీని తీసుకోవచ్చు.ఒకే ఖాతాను తెరిస్తే గరిష్టంగా రూ.9 లక్షలు డిపాజిట్ చేయవచ్చు. ప్రతి నెలా రూ. 5,550 వడ్డీని పొందుతారు. అంటే ఒక సంవత్సరంలో రూ. 66,600 వడ్డీని తీసుకోవచ్చు. 5 సంవత్సరాలలో రూ. 3,33, 000 సంపాదించవచ్చు. దేశంలో ఎవరైనా పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకంలో అకౌంట్ ఓపెన్ చేయవచ్చు. పిల్లల వయస్సు పదేళ్ల కంటే తక్కువ ఉంటే తల్లిదండ్రులు లేదా చట్టపరమైన సంరక్షకులు అతని పేరు మీద ఖాతాను తెరవవచ్చు. వారి వయసు 10 ఏళ్లకు చేరుకున్నప్పుడు చేయవచ్చు.

# ఈ కార్లు చిన్న ఫ్యామిలీకి భలే ఉంటాయి.. బడ్జెట్ ధరలోనే అనేక సేఫ్టీ ఫీచర్లు!




కాంపాక్ట్ సైజ్, స్టైలిష్ లుక్, మంచి మైలేజీ, బడ్జెట్ ధరలో కారు కొనాలని చూస్తుంటే మీ కోసం మంచి మంచి ఆప్షన్స్ ఉన్నాయి. అద్భుతమైన డ్రైవింగ్ అనుభవం, అనేక సేఫ్టీ ఫీచర్లతో వచ్చే కార్లు వచ్చే అవకాశం ఉంది. మంచి పనితీరుతో ఉండే హ్యాచ్‌బ్యాక్‌లు ఉన్నాయి. ఇవి చాలామందికి ఇష్టమైన కార్లు. ఆ లిస్టులోని కార్లు ఏవో ఓసారి చూసేయండి..మారుతి సుజుకి ఆల్టో 800కొత్త మారుతి సుజుకి ఆల్టోలో స్ట్రీమ్‌లైన్డ్ బానెట్, షార్ప్ హెడ్ ల్యాంప్‌లు ఉన్నాయి. విశాలమైన ఇంటీరియర్‌తో ఉంటుంది. ఏబీఎస్, ఈబీడీ కలయిక సేఫ్టీని పెంచుతుంది. 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్ కొత్త స్మార్ట్ డిస్‌ప్లే, ఫోన్ కనెక్టివిటీని అందిస్తుంది. డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు అన్ని వేరియంట్లలో అందుబాటులో ఉంటాయి.టాటా టియాగోటాటా టియాగో 1.05 డీజిల్ లేదా 1.2 పెట్రోల్ ఇంజన్‌తో అందుబాటులో ఉంది. 242 లీటర్ బూట్ స్పేస్‌తో లగేజీ స్టోరేజీకి సహాయపడే అడ్జస్టబుల్ రియర్ సీట్లు కూడా ఉన్నాయి. సిటీ డ్రైవింగ్, దూర ప్రయాణాలకు ఇది మంచి కారు. టియాగో 35 లీటర్ ఇంధన సామర్థ్యాన్ని, మంచి మైలేజీని అందిస్తుంది. ఎత్తు సర్దుబాటు చేయగల సీటు, బ్యాక్ కెమెరా, టచ్ స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, 8-స్పీకర్ ఆడియో సిస్టమ్, టాటా టియాగో ఇతర ఫీచర్లతో వస్తుంది.మారుతి సుజుకి వ్యాగన్ ఆర్‌మారుతి సుజుకి వ్యాగన్ ఆర్ దాని పెద్ద 2400 ఎంఎం వీల్‌బేస్, ఐదుగురు వ్యక్తులకు సౌకర్యవంతమైన సీటింగ్ కారణంగా లోపల విశాలమైన క్యాబిన్‌ను కలిగి ఉంది. ముందు క్యాబిన్‌లోని డ్యుయల్ టోన్ బ్రౌన్, బ్లాక్ డ్యాష్‌బోర్డ్ హై క్వాలిటీ ప్లాస్టిక్‌తో తయారు అయి ఉంది.మారుతి సుజుకి స్విఫ్ట్‌కొత్త స్విఫ్ట్ డ్యూయల్ టోన్ స్పోర్టీ స్టైలింగ్, క్రాస్డ్ మెష్ గ్రిల్, ఎల్ఈడీ ప్రొజెక్టర్ హెడ్ లైట్లు, డ్యూయల్ టోన్ వీల్ బేరింగ్‌లతో స్టైలిష్‌గా కనిపిస్తుంది. ఇందులో ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, నావిగేషన్ సిస్టమ్, ఆటో గేర్ స్విచ్, ఈబీడీతో కూడిన సురక్షితమైన ఏబీఎస్ సిస్టమ్, హార్డ్ ప్లాట్‌ఫారమ్, కెమెరాలతో కూడిన రివర్స్ పార్కింగ్ సెన్సార్, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు ఉన్నాయి.హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్‌హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ డీజిల్, పెట్రోల్ ఇంజన్ ఆప్షన్స్‌లో వస్తుంది. అప్డేట్ చేసిన హ్యుందాయ్ గ్రాండ్ %ఐ%10 మునుపటి మోడళ్ల కంటే విశాలమైన, వేగవంతమైన, స్పోర్టివ్‌గా ఉంటుంది. హ్యుందాయ్ గ్రాండ్ ఐ10 నియోస్ కూడా రీడిజైన్ చేసిన ఫ్రంట్ గ్రిల్‌ని పొందుతుంది. బంపర్, వెనుక టెయిల్ లైట్లతో వస్తుంది. కొత్త శ్రేణి అల్లాయ్ వీల్స్ మినహా సైడ్‌లు పాత మోడల్‌లోనే ఉంటాయి.

# ఐదేళ్లలో ఆటోమొబైల్ ఇండస్ట్రీలో ప్రపంచానికి భారత్ బిగ్‌బాస్ : నితిన్ గడ్కరీ

భారతీయ ఆటో పరిశ్రమ గత పది పదిహేనేళ్లలో అద్భుతమైన వృద్ధితో దూసుకెళ్తోంది. ప్రపంచంలోని ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారులు భారతదేశంలో తమ తయారీ ప్లాంట్‌లను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నారు. అలాగే భారత్ నుంచి ప్రపంచంలోని పలు దేశాలకు కార్లు కూడా ఎగుమతి అవుతున్నాయి. ప్రపంచ ఆటో పరిశ్రమలో ప్రస్తుతం టాప్ 3 స్థానంలో భారత్ ఉంది. రానున్న సంవత్సరాల్లో నెంబర్ వన్ స్థానానికి ఎదగడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని రోడ్డు రవాణా మరియు రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్వయంగా చెప్పారు.ప్రస్తుతం అమెరికా, చైనా ప్రపంచ ఆటో పరిశ్రమలో మొదటి రెండు స్థానాలను ఆక్రమించాయి. ఆ తర్వాత మూడో స్థానంలో భారత్ ఉందని, వచ్చే ఐదేళ్లలో భారత్ ప్రపంచంలోనే నంబర్ వన్ ఆటోమొబైల్ పరిశ్రమగా అవతరిస్తుందన్న నమ్మకం ఉందని నితిన్ గడ్కరీ అన్నారు.ఢిల్లీలో జరిగిన అమెజాన్



2024 ఈవెంట్‌లో ఆయన మాట్లాడారు. ఆటోమొబైల్ పరిశ్రమ, ఈవీ రంగం ప్రస్తుతం ఇతర దేశాల కంటే వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. భారతదేశం అత్యధిక యువత, ఇంజనీరింగ్ ప్రతిభను కలిగి ఉందని మంత్రి పేర్కొన్నారు.'ప్రపంచంలోని అన్ని పెద్ద ఆటోమొబైల్ బ్రాండ్‌లు ఇప్పుడు భారతదేశంలో ఉన్నాయి. మేం భారతీయ పరిశ్రమను శక్తివంతం చేయడానికి వివిధ సాంకేతికతపై పనిచేస్తున్నాం. ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, సైన్స్, టెక్నాలజీ, రీసెర్చ్ ప్రాజెక్ట్‌లు, విజయవంతమైన అభ్యాసాలను అందిస్తున్నాం. భవిష్యత్తులో జ్ఞానాన్ని సంపదగా మార్చడమే అత్యంత ముఖ్యమైన విషయం అని నా అభిప్రాయం. ' అని ఆయన చెప్పారు.అదే సమయంలో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్‌పై మాట్లాడుతూ జీవ ఇంధనాలను వినియోగించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అన్నారు. పెట్రోప్లాస్టిక్‌లు, లోహాలు, గాజులను మనకు సాధ్యమైనంత ఉత్తమంగా వేరు చేయడం ద్వారా సేంద్రీయ వ్యర్థాల నుండి హైడ్రోజన్‌ను తయారు చేయాలనేది మా ఆలోచన అని ఆయన చెప్పారు.అందుబాటులో ఉన్న ఈ పదార్థాలన్నింటినీ రీసైక్లింగ్ చేయడం కేంద్రమంత్రి అన్నారు.

## భారత స్టార్ క్రికెటర్‌కి గాయం.. ఆస్ట్రేలియాతో మూడో టెస్టు ముంగిట టీమిండియాలో కొత్త టెన్షన్

ఆస్ట్రేలియాతో మూడో టెస్టు ముంగిట భారత్ జట్టులో కొత్త టెన్షన్ మొదలైంది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఇప్పటికే రెండు టెస్టులు జరగగా.. ఇందులో ఫస్ట్ టెస్టులో భారత్, రెండో టెస్టులో ఆస్ట్రేలియా విజయం సాధించాయి. దాంతో ఐదు టెస్టుల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమమైంది. ఇక మూడో టెస్టు మ్యాచ్ డిసెంబర్ 14 నుంచి బ్రిస్బేన్‌లోని గబ్బా మైదానంలో జరగనుంది. గాయం నుంచి కోలుకోని బుమ్రాభారత్ జట్టు ఐసీసీ వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి చేరాలంటే ఈ సిరీస్‌లో తప్పక గెలవాల్సి ఉండగా.. కీలకమైన మూడో టెస్టులో అగ్రశ్రేణి ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఆడటంపై సందిగ్ధత నెలకొంది. గత ఆదివారం ముగిసిన అడిలైడ్ టెస్టులో బౌలింగ్ చేస్తుండగా.. బుమ్రా తొడ కండరాలకి గాయమైంది. అయితే.. ఈ పేసర్ ఇంకా గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదని.. మూడో టెస్టులో ఆడటం సందేహమేనని వార్తలు వస్తున్నాయి. అయితే.. నెట్స్‌లో మాత్రం బుమ్రా సౌకర్యంగానే బౌలింగ్ చేస్తున్నట్లు టీమిండియా మేనేజ్‌మెంట్ చెప్పుకొస్తోంది. అయితే.. నెట్స్‌లో బుమ్రా స్పిన్ బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తుండటంతో.. అతను గాయం



నుంచి ఇంకా పూర్తిగా కోలుకోలేదని స్పష్టమైంది. 12 వికెట్లతో టాప్‌లో బుమ్రాపెర్త్‌లో జరిగిన తొలి టెస్టుకి రోహిత్ శర్మ అందుబాటులో లేకపోవడంతో.. జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్‌గా టీమ్‌ని నడిపించడమే కాదు గెలిపించాడు కూడా. ఆ తర్వాత అడిలైడ్ టెస్టులో రోహిత్ శర్మ రీఎంట్రీ ఇవ్వగా.. ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు 10 వికెట్ల తేడాతో ఓడిపోయింది. అయితే.. ఈ రెండు టెస్టుల్లోనూ 12 వికెట్లతో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా బుమ్రా నిలిచాడు.మూడో టెస్టు జరిగే బ్రిస్బేన్ పిచ్ ఫాస్ట్ బౌలర్లకు చాలా అనుకూలిస్తుంది. మరీ ముఖ్యంగా.. జస్‌ప్రీత్ బుమ్రా వేగం, బౌన్స్ రాబట్టే తీరుకి ఈ పిచ్ బాగా నప్పుతుంది. దాంతో ఈ మ్యాచ్‌లో బుమ్రా ఆడటం భారత్ జట్టుకి చాలా కీలకం.గాయంతో ప్రయోగం చేస్తారా?కానీ.. బుమ్రా గాయంతో ప్రయోగాలు చేస్తే.. భవిష్యత్తులో అది తీవ్రతరం అయ్యి ఇబ్బందులు ఎదురవుతాయనే కామెంట్స్ కూడా వినిపిస్తున్నాయి. ఫాస్ట్ బౌలర్లు మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా ఘోరంగా విఫలమవుతున్న నేపథ్యంలో.. బుమ్రాని ఆడించడం మినహా భారత్ జట్టు ముందు మరో ప్రత్యామ్నాయ మార్గం లేకపోయింది. ఇద్దరు ఆప్షన్స్.. కానీ?భారత్ జట్టు రిజర్వ్ బెంచ్‌లో ఆకాశ్ దీప్, ప్రసీద్ కృష్ణ ఉన్నారు. ఈ ఇద్దరిలో ఒకరిని బుమ్రా ప్లేస్‌లో ఆడించినా.. అనుభవం లేకపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు ఓ ఆట ఆడేసుకుంటారు. బుమ్రా లేకపోతే.. భారత్ బౌలింగ్ విభాగాన్ని ఎదుర్కోవడం ఆస్ట్రేలియా చాలా సులువు అయిపోతుంది. దాంతో బుమ్రాపై పనిభారం తగ్గించేందుకు అతనితో తక్కువ ఓవర్లు వేయించాలని టీమిండియా మేనేజ్‌మెంట్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## గబ్బా కోటను టీమిండియా మళ్లీ జయిస్తుందా? మూడేళ్ల కిందట పంత్ చేసిన మాయ గుర్తుందా?

ఆస్ట్రేలియాతో మూడో టెస్టు కోసం టీమిండియా బ్రిస్బేన్ చేరుకుంది. ఇక్కడి గబ్బా స్టేడియంలో మూడేళ్ల కిందట పంత్, శుభ్‌మన్ గిల్ చేసిన మాయతో చారిత్రక విజయం సాధించిన మధుర జ్ఞాపకాలను నెమరేసుకుంటూ.. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో పైచేయి కోసం ఉవ్విళ్లూరుతోంది. 32 ఏళ్లుగా ఆస్ట్రేలియాకు పెట్టని కోటగా ఉన్న గబ్బా స్టేడియంలో 2020-21 పర్యటనలో టీమిండియా ఊహకందని విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే.మూడేళ్ల కిందట ఏం జరిగిందంటే?నిజానికి మూడేళ్ల కిందట కూడా ఇంచుమించు ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. కాకపోతే అప్పుడు బ్రిస్బేన్ లోని గబ్బాలో నాలుగో టెస్టు జరగగా.. ఇప్పుడు మూడో టెస్టు జరుగుతోంది. 2020-21లో జరిగిన టెస్ట్ సిరీస్ లో నాలుగో టెస్ట్ సమయానికి రెండు టీమ్స్ 1-1తో సమంగా ఉన్నాయి. చివరి టెస్ట్ 32 ఏళ్లుగా ఆస్ట్రేలియాకు ఓటమంటే తెలియని బ్రిస్బేన్ లోని గబ్బా స్టేడియంలో ఉండటంతో ఇండియా గెలవడం అసాధ్యమనుకున్నారు. కానీ



ఆ మ్యాచ్ లో 329 పరుగుల లక్ష్యాన్ని ఇండియా 7 వికెట్లు కోల్పోయి చేజ్ చేసింది.శుభ్‌మన్ గిల్ 91 రన్స్ చేయగా.. చివరి వరకూ క్రీజులో నిలిచి 89 పరుగులతో టీమ్ కు విజయాన్ని ఖాయం చేశాడు రిషబ్ పంత్. ఇక ఈ మ్యాచ్ రెండో ఇన్నింగ్స్ లో సిరాజ్ 5 వికెట్లు తీసుకున్నాడు. శార్దూల్ ఠాకూర్ తొలి ఇన్నింగ్స్ లో 3, రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్లతో విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. ఈ విజయంతో ఇండియా 2-1 తేడాతో టెస్ట్ సిరీస్ ను గెలుచుకుంది.ఆస్ట్రేలియా గడ్డపై టీమిండియా వరుసగా రెండోసారి సిరీస్ గెలిచింది. మరే ఇతర జట్టుకూ సాధ్యం కాని రికార్డు ఇది. ఈ సిరీస్ విజయం తర్వాత పంత్, గిల్, విహారి, సిరాజ్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్ లాంటి యువ ఆటగాళ్ల పేర్లు మార్మోగిపోయాయి. కోహ్లి లేకపోవడంతో రహానే సారథ్యంలో

ఆ సిరీస్ లో చివరి మూడు టెస్టులు ఆడింది టీమిండియా.గబ్బాను మళ్లీ జయిస్తారా?ఇప్పుడు కూడా ఐదు టెస్టుల సిరీస్ లో రెండు టెస్టుల తర్వాత ఇండియా, ఆస్ట్రేలియా 1-1తో సమంగా ఉన్నాయి. మూడో టెస్టు కోసం గురువారం (డిసెంబర్ 12) బ్రిస్బేన్ లో అడుగుపెట్టింది టీమిండియా. అడిలైడ్ డేనైట్ టెస్టులో దారుణంగా 10 వికెట్లతో ఓడిపోయిన ఒత్తిడి ఉండటంతో గబ్బాలో టీమ్ కు అసలు సిసలు సవాలు ఎదురు కానుంది.మూడేళ్ల కిందట ఆ చారిత్రక విజయం సాధించిన జట్టులో ఉన్న రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్, రిషబ్ పంత్, సిరాజ్ లాంటి వాళ్లు ప్రస్తుతం జట్టులో ఉన్నారు. కోహ్లితోపాటు బుమ్రా, అశ్విన్, జడేజా ఆ మ్యాచ్ ఆడలేదు. మరి అప్పుడు సాధించిన ఆ విజయం స్ఫూర్తితో ఇప్పుడూ చెలరేగుతారా? ముఖ్యంగా డబ్ల్యూటీసీ ఫైనల్ చేరాలంటే మిగిలిన మూడు టెస్టులూ గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్న రోహిత్ సేనకు అది అంత సులువైన పనిలా కనిపించడం లేదు.

## ఒలింపిక్స్‌లో క్రికెట్.. బ్రిస్బేన్ కమిటీతో ఐసీసీ చైర్మెన్ జే షా భేటీ



**బ్రిస్బేన్:** ఒలింపిక్స్ క్రీడల్లో మళ్లీ క్రికెట్‌కు చోటు ఇవ్వనున్నారు. 128 ఏళ్ల తర్వాత జెంటిల్మెన్ ఆట మళ్లీ ఒలింపిక్స్‌లో కనిపించనున్నది. 2028లో జరిగే లాస్ ఏంజిల్స్ క్రీడల్లో క్రికెట్ ఆడనున్నారు. అయితే 2032లో బ్రిస్బేన్‌లో జరిగే ఒలింపిక్స్‌లో.. క్రికెట్‌కు అవకాశం కల్పించే అంశంపై ఇవాళ చర్చ జరిగింది. కొత్తగా నియమితుడైన ఐసీసీ చైర్మెన్ జే షా ఆ మీటింగ్‌లో పాల్గొన్నారు. బ్రిస్బేన్ ఒలింపిక్స్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు.సమ్మర్ క్రీడల్లో ఒలింపిక్స్‌ను జోడించాలా వద్దా అన్న అంశంపై చర్చించారు. లాస్ ఏంజిల్స్ క్రీడలకు ఓకే చెప్పినా.. బ్రిస్బేన్ క్రీడలకు ఇంకా కన్ఫర్మేషన్ దక్కలేదు. అయితే ఇవాళ బ్రిస్బేన్ అధికారులతో జరిగిన చర్చకు సంబంధించిన వీడియోను జే షా తన ట్విట్టర్‌లో అప్‌లోడ్ చేశారు. బ్రిస్బేన్ ఆర్గనైనింగ్ కమిటీ చీఫ్ సిండీ హుక్, క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో నిక్ హక్లే ఆ మీటింగ్‌కు హాజరయ్యారు.శనివారం నుంచి ఆస్ట్రేలియాతో గబ్బా స్టేడియంలో జరిగే మ్యాచ్‌ను జే షా వీక్షించనున్నారు. ఇక ఫిబ్రవరిలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ గురించి చేయాల్సి ఉన్నది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నేనెందుకు భయపడాలి..?.. ధనుష్‌తో వివాదంపై నయనతార కామెంట్స్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్‌కు లీగల్ నోటీసులు జారీ చేశారు. ఇక ధనుష్ తీరును తప్పుబడుతూ నయన్ ఓ బహిరంగ లేఖను కూడా విడుదల చేశారు. ఆ లేఖపై తాజాగా లేడీ సూపర్ స్టార్ స్పందించారు. అలా చేయడానికి గల కారణాన్ని వెల్లడించారు.
ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నయన్‌కు ధనుష్‌తో వివాదం గురించి ప్రశ్న ఎదురైంది. 'ధనుష్ గురించి లెటర్ రిలీజ్ చేసేంత ధైర్యం ఎలా వచ్చింది..? ఎక్కడి నుంచి



వచ్చింది..?' అంటూ విలేకరు ప్రశ్నించారు. దీనికి నయన్ స్పందిస్తూ.. 'తప్పుచేస్తే భయపడాలి కానీ.. న్యాయమని నమ్మిన దాన్ని బయటపెట్టడానికి భయమెందుకు..? పబ్లిసిటీ కోసం అవతలి వ్యక్తుల పేరు ప్రతిష్ఠలను దెబ్బతీసే వ్యక్తిత్వం నాది కాదు. నా డాక్యుమెంటరీ ఫిల్మ్ పబ్లిసిటీ కోసమే ఇలా చేశానని అంతా మాట్లాడుకుంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. వీడియో క్లిప్స్‌కు సంబంధించి ఎన్‌వోసీ కోసం నేను, విఘ్నేశ్.. ధనుష్‌ను సంప్రదించేందుకు చాలా ట్రై చేశాం. ఎన్నోసార్లు కాల్స్ చేశాం.
మా కామన్ ఫ్రెండ్స్ కూడా ఫోన్స్ చేశారు. ఎంత ప్రయత్నించినా మాకు ఎన్‌వోసీ రాలేదు. సినిమాలో ఉన్న నాలుగు లైన్ల డైలాగ్‌ను మా డాక్యుమెంటరీలో ఉపయోగించాలనుకున్నాం. ఎందుకంటే ఆ సంభాషణలు మా లైఫ్‌లో ఎంతో ముఖ్యమైనవి అని అనుకున్నాం. ఈ విషయంపై ఆయన మేనేజర్‌ను కూడా సంప్రదించాం.

## అమ్మతో బ్యూటిఫుల్ మార్నింగ్.. ట్రెండింగ్‌లో అల్లు అర్జున్ స్పెషల్ ఫొటో



టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటించిన మోస్ట్ ఎవెయిటెడ్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన ఈ మూవీ డిసెంబర్ 5న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. ఓపెనింగ్ డే నుంచి నేటి వరకు వసూళ్ల వర్షంతో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది.ఈ చిత్రం కేవలం 7 రోజుల్లోనే రూ.1000 కోట్ల క్లబ్‌లోకి ఎంటరై రికార్డ్ వసూళ్లతో బాక్సాఫీస్‌పై దండయాత్ర చేస్తోంది. ఈ నేపథ్యంలో విజయోత్సవాల్లో పాల్గొనేందుకు అల్లు అర్జున్ టీం ఢిల్లీకి పయనమైంది. ఈ సందర్భంగా ఇవాళ ఉదయాన్నే తన తల్లి నిర్మలతో కలిసి ఉన్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు బన్నీ. ఎంత అందమైన ఉదయం.. బిగ్ డే.. అందమైన ప్రారంభం.. అంటూ క్యాప్షన్ ఇచ్చాడు.అద్భుతమైన విజయాన్ని అందుకున్న కొడుకును చూసి నిర్మల గర్వంగా ఫీలవుతూ సంతోషంలో కనిపించగా.. మరోవైపు తన తల్లిని చూసి ఆనందంలో మునిగిపోయాడు బన్నీ. ఇప్పుడీ ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో వచ్చిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.

## యూఐ ట్రైలర్ మైండ్ బ్లోయింగ్.. ఉపేంద్రతో అమీర్‌ఖాన్ ప్రమోషన్స్

కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కాంపౌండ్ నుంచి వస్తోన్న పాన్ ఇండియా సినిమా 'యూఐ' ఉపేంద్ర కథనందిస్తూ.. దర్శకత్వం వహిస్తున్నాడు. రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగాకన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ




నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు ఉపేంద్ర.ఉపేంద్ర తలైవా టైటిల్ రోల్‌లో నటిస్తున్న కూలీ చిత్రంలో కీ రోల్ చేస్తున్నాడని తెలిసిందే. ఉపేంద్ర జైపూర్ తాజా షెడ్యూల్‌లో అమీర్‌ఖాన్, తలైవా అండ్ టీంతో షూటింగ్‌లో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా అమీర్‌ఖాన్ యూఐ మూవీ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు. నేను అతడికి పెద్ద అభిమానిని. ఆయన సినిమా యూఐ డిసెంబర్ 20న విడుదలవుతుంది. ట్రైలర్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. నా స్నేహితుడు ఉపేంద్రను మీకు పరిచయం చేస్తున్నా. అద్భుతమైన ట్రైలర్ రెడీ చేశావ్.. నమ్మశక్యంగా అనిపించనివిధంగా ఉందన్నాడు అమీర్ ఖాన్.హిందీ ప్రేక్షకులు కూడా నిన్ను చాలా ఇష్టపడతారు. ట్రైలర్ చూసి షాకయ్యా. సినిమా ఘనవిజయం సాధించాలని కోరుకుంటున్నా. బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది.. అంటూ ఉపేంద్రను అమీర్ ఖాన్ విష్ చేయగా.. ధన్యవాదాలు తెలియజేశాడు కన్నడ స్టార్ యాక్టర్. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.మనోహరన్-శ్రీకాంత్ కేపి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీకి కాంతార ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని లహరి ఫిలిమ్స్, వీనస్ ఎంటర్‌టైనర్స్ సంయుక్త నిర్మాణంలో తెరకెక్కిస్తున్నారు.

## నేను ఎక్కడికెళ్లినా శాఖాహారినే.. జపాన్‌లో షూట్ టైంలో ఏం జరిగిందో చెప్పిన సాయిపల్లవి

ప్రేమమ్, ఫిదా సినిమాలతో సిల్వర్ స్క్రీన్‌పై మ్యాజిక్ చేసింది కోలీవుడ్ భామ సాయిపల్లవి తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సొంతం చేసుకున్న ఈ భామ శ్యామ్ సింగరాయ్ సినిమాతో హిందీలో కూడా ఎంట్రీ ఇచ్చింది.



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న సాయిపల్లవి ఓ సినిమా షూటింగ్ సందర్భంగా జపాన్‌లో తనకెదురైన ఓ సంఘటనను అందరితో షేర్ చేసుకుంది. చిట్‌చాట్‌లో సాయిపల్లవి మాట్లాడుతూ.. జపాన్‌లో ఒక నెలపాటు షూటింగ్ చేశా. అక్కడ శాఖాహారం దొరకలేదు. శాఖాహారంలో కూడా చికెన్ బ్రాత్ వాటర్‌తో వండారా..? అయితే నేను తినను ఫర్వాలేదన్నా.. ఎందుకంటే ఒక జంతువు చంపి తినడంలో వచ్చే ఆరోగ్యం నాకొద్దనిపిస్తుంది. అందుకే నేనెప్పటికీ శాఖాహారినే. నేనెక్కడికెళ్లినా శాఖాహారినే. ఓ జీవి చనిపోతే నేను తట్టుకోలేనంది.ఇంకో వ్యక్తిని హర్ట్ చేయడం.. పబ్లిక్‌గా ఇబ్బంది పెట్టానంటే నాకు నేను వెళ్లి ఏం అనుకోకండి అని చెప్తా. నాకు ఎక్కడినుంచి వచ్చిందో తెలియదు. నా ఎమోషన్స్ విషయంలో ఎప్పుడూ కాంప్రమైజ్ అవ్వను. రోజూ మెడిటేషన్ చేయకపోతే కొంచెం అన్‌బ్యాలెన్స్ (అసమతుల్యం)గా ఉన్నట్టు అనిపిస్తుందంటూ చెప్పుకొచ్చింది.ఇటీవలే అమరన్‌తో గ్రాండ్ సక్సెస్ అందుకున్న సాయిపల్లవి ప్రస్తుతం నాగచైతన్యతో తండేల్ సినిమాలో నటిస్తోంది.

## బ్రతికిపోయాం.. ముఫాసా ది లయన్ కింగ్‌లో టాకాకు సత్యదేవ్ వాయిస్



హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్ ది లయన్ కింగ్‌కు ప్రీక్వెల్‌గా వస్తోంది ముఫాసా: ది లయన్ కింగ్ అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకత్వం వహించిన ఈ మూవీ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా సందడి చేయనుంది. ఈ సినిమాలో వన్ ఆఫ్ కీ రోల్ టాకా (సింహం) పాత్రకు సత్యదేవ్ వాయిస్ ఓవర్ అందించాడు.బ్రతికిపోయాం.. మనల్ని కాపాడింది నేనే.. టాకా పాత్రకు వాయిస్ ఓవర్ అందించిన వీడియోను సత్యదేవ్ షేర్ చేశాడు. అంతేకాదు ముఫాసా ది లయన్ కింగ్ సినిమాకు పనిచేయడం పట్ల తన ఎక్జయిట్‌మెంట్‌ను అందరితో షేర్ చేసుకున్నాడు. నాకు లయన్ కింగ్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ ఆ సినిమా చూసినప్పుడల్లా.. అందులో ఏదో ఒక పాత్రకు నేను వాయిస్ ఇవ్వాలని అనుకునే వాడిని .యానిమేషన్ సినిమాకు ఎప్పుడూ వాయిస్ ఇవ్వలేదు. కానీ తొలిసారి ఇచ్చాను. చాలా సంతోషంగా ఉంది.. అంటూ షేర్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీ తెలుగు వెర్ష న్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు వాయిస్ అందించాడని తెలిసిందే. హిందీ వెర్షన్‌లో ముఫాసా పాత్రకు బాలీవుడ్ యాక్టర్ షారుఖ్ ఖాన్ అందించాడు.

## ధనుష్‌తో వివాదం.. నయనతారకు మద్రాసు హైకోర్టు నోటీసులు

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్ ఇటీవలే మద్రాసు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నయన్ దంపతులతోపాటు వారికి చెందిన రౌడీ పిక్చర్స్‌పై దావా వేశారు. దీనిపై తాజాగా మద్రాసు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై జనవరి 8వ తేదీలోపు సమాధానం ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు నయన్ దంపతులతోపాటు నెట్‌ఫ్లిక్స్‌కు నోటీసులు జారీ చేసింది.



ఇంతకీ ఏం జరిగిందంటే..విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది. ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. దీంతో ఆగ్రహించిన ధనుష్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు నయన్ దంపతులపై దావా వేశారు.

## మహారాణిలా కనిపించాలి.. ఆ పాత్రల కోసం ఎదురుచూస్తున్నా: అమృత అయ్యర్



'హను-మాన్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మలయాళీ భామ అమృత అయ్యర్. ఆమె కథానాయికగా నటిస్తున్న తాజా చిత్రం 'బచ్చలమల్లి'. అల్లరి నరేష్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి సుబ్బు మంగాదేవి దర్శకుడు. ఈ నెల 20న విడుదలకానుంది. ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో అమృత అయ్యర్ మాట్లాడుతూ "హను-మాన్' షూటింగ్ టైంలోనే ఈ కథ విన్నా. బాగా నచ్చింది. 80 దశకం నేపథ్యంలో జరిగే ఈ కథలో నేను సిటీ అమ్మాయిగా కనిపిస్తా.తనది చాలా సున్నితమై స్వభావం. కుటుంబం అంటే ప్రాణం. అలాంటి అమ్మాయి ప్రేమలో పడితే ఏం జరిగిందన్నది ఆసక్తికరంగా అనిపిస్తుంది. నరేష్, నాకు మధ్య వచ్చే సన్నివేశాలు భావోద్వేగభరితంగా సాగుతాయి' అని చెప్పింది. కెరీర్ ఆరంభం నుంచి అభినయ ప్రధాన పాత్రలను ఎంచుకుంటున్నానని, ఈ సినిమాలో తన నటనకు మంచి మార్కులు పడతాయని అమృత అయ్యర్ ఆశాభావం వ్యక్తం చేసింది. తెరపై మహారాణి పాత్రల్లో కనిపించాలన్నది తన కల అని, అలాగే యాక్షన్ ప్రాధాన్యం ఉన్న పాత్రల కోసం కూడా ఎదురుచూస్తున్నానని, ప్రస్తుతం తమిళం, కన్నడ భాషల్లో సినిమాలు చేస్తున్నానని అమృత అయ్యర్ తెలిపింది.

## ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు.. కుటుంబ వివాదాల వేళ మంచు లక్ష్మి లేటెస్ట్


మంచు లక్ష్మి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ.. సందేశాత్మక పోస్ట్‌లు పెడుతుంటారు. వృత్తి, వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విశేషాలను ఎప్పటికప్పుడు నెటిజన్లతో పంచుకుంటూ ఉంటారు. అయితే, ప్రస్తు తం మంచు కుటుంబంలో తీవ్ర గొడవలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ పరిణామాల వేళ మంచు లక్ష్మి పెడుతున్న పోస్ట్‌లు నెట్టింట వైరల్ అవుతున్నాయి.నిన్న తన కుమార్తె నిర్వాణ నవ్వులు చిందిస్తున్న వీడియో షేర్ చేస్తూ.. పీస్ అని క్యాప్షన్ ఇచ్చిన మంచు లక్ష్మి.. ఇవాళ ఓ మోటివేషన్ కొటేషన్ పంచు కున్నారు. 'ఈ ప్రపంచంలో ఏదీ మనది కానప్పుడు.. ఏదో కోల్పోతావనే భయం నీకెందుకు' అంటూ ఓ రచయిత రాసిన సం దేశం షేర్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.మోహన్‌బాబుపై హత్యా



యత్నం కేసుమంచు కుటుంబంలో విభేదాలు సినీ ఇండస్ట్రీతోపాటు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇన్ని రోజులూ గుట్టుగా సాగిన ఇంటి గొడవలు కాస్తా రచ్చకెక్కాయి. పోలీసు కేసులు, ఘర్షణలకు దారితీశాయి. మంగళవారం జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద హైడ్రామా కొనసాగింది. ఈ క్రమంలో రాత్రి అక్కడికి వెళ్లిన జర్నలిస్టులపై మోహన్ బాబు దాడి చేయడం ఉద్రిక్తతకు దారి తీసింది. దాడి అనంతరం మోహన్ బాబు సైతం ఆసుపత్రిలో చేరారు. ప్రస్తుతం ఆయన చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో మీడియాపై దాడి కేసులో మోహన్‌బాబుకు పోలీసులు షాక్ ఇచ్చారు. ల్‌పల్లిలోని నివాసం వద్ద ఓ మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు దాడి చేయడంపై పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.


## వెయ్యికోట్ల క్లబ్‌లో.. బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ సునామీ

భారతీయ బాక్సాఫీస్ వద్ద పుష్పరాజ్ సునామీ సృష్టిస్తున్నాడు. విడుదల రోజు నుంచే రికార్డులను తిరగరాస్తూ దూసుకుపోతున్నాడు. తాజాగా 'పుష్ప-2' చిత్రం వెయ్యికోట్ల వసూళ్ల మైలురాయిని చేరుకుంది. కేవలం ఆరురోజుల్లో ఈ ఘనతను సాధించిన తొలి భారతీయ సినిమాగా నిలిచింది. అల్లు అర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో మైత్రీమూవీ మేకర్స్ నిర్మించిన 'పుష్ప-2' తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద జైత్రయాత్ర సాగిస్తున్నది.ఈ సినిమా ఆరు రోజుల్లో 1002కోట్ల కలెక్షన్స్



సాధించిందని బుధవారం మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. హిందీలో ఆరు రోజుల్లోనే 375 కోట్లు వసూలు చేసిందని, బాలీవుడ్‌లోనే ఇదొక రికార్డని నిర్మాణ సంస్థ పేర్కొంది. రాబోవు రోజుల్లో ఈ సినిమా మరికొన్ని రికార్డులను బద్దలు కొట్టడం ఖాయమని అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇండియాతో పాటు విదేశాల్లో కూడా ఈ సినిమాకు అద్భుతమైన ఆదరణ లభిస్తున్నదని చిత్ర బృందం పేర్కొంది.

## మీడియాపై దాడి.. మోహన్‌బాబుపై హత్యాయత్నం కేసు



**హైదరాబాద్:** మీడియాపై సినీనటుడు మోహన్‌బాబు దాడి కేసులో పోలీసులు ట్విస్ట్ ఇచ్చారు. జల్‌పల్లిలోని నివాసం వద్ద ఓ మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు దాడి చేయడంపై పహాడీషరీఫ్ పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. తొలుత ఆయనపై బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదుచేశారు. అయితే లీగల్ ఒపీనియన్ తీసుకున్న పోలీసులు.. దానిని హత్యాయత్నం కేసుగా మార్చారు. 109 సెక్షన్ కింద కేసు రిజిస్టర్ చేశారు. కుటుంబ వివాదం నేపథ్యంలో జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసానికి మీడియా ప్రతినిధులు మంగళవారం వెళ్లారు. ఈ క్రమంలో మోహన్‌బాబుతోపాటు బౌన్సర్ల, సహాయకులు.. గేటు లోపల ఉన్న మీడియా ప్రతినిధులను బయటకు తోసేయడంతోపాటు కర్రలతో కొట్టారు. ఓ చానల్ ప్రతినిధి చేతిలో ఉన్న మైక్‌ను లాక్కున్న మోహన్‌బాబు.. ఆయన ముఖంపై కొట్టారు. బౌన్సర్లు నెట్టేయడంతో ఓ చానల్ కెమెరామెన్ కింద పడ్డారు. ఈ నేపథ్యంలో బాబుపై పోలీసులు కేసు నమోదుచేశారు.అయితే ఈ ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా సంఘాలు ఆందోళనకు దిగాయి.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861